website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com




# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ వెల : రూ. 15/-

పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-






విజయవాడలో జరిగిన విప్రోత్సవము, సభా విశేషాలు లోపల్లి పేజీల్లో...




మయూర్

లిక్విడ్ బ్లూ వారి

విశిష్ట ఉత్పత్తులు



# శ్రీ పరుగంటి మల్లిక్ గారికి మద్రాసు తెలుగు మహాసభ ఇచ్చిన " సమాజ సేవారత్న " బిరుదుపై అభినందనల సన్మాన సభల దృశ్య మాలిక



నెలనెలా వెన్నెల వారి ఆధ్వర్యంలో

నెలనెలా వెన్నెల కో-ఆర్డినేటర్ & సాధన
డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ కప్పగంతుల
మధుసూదనశాస్త్రిగారు, మార్కాపురం
శాసనసభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డిగారు,
వెలుగొండ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్
పాణాల కొండయ్యగారు,
నెలనెలా వెన్నెల కార్యదర్శి
సి.వి. రమణారెడ్డి గారు
శ్రీ పరుగంటి మల్లిక్ గారిని
సన్మానిస్తున్న దృశ్యం.

మార్కాపురం బ్రాహ్మణ సంఘం మరియు
బ్రాహ్మణేతరుల ఆధ్వర్యంలో

బ్రాహ్మణ సంఘం కార్యదర్శి శ్రీ ఉంగోలం
నాగ జగన్నాథ్‌గారు, ఉపాధ్యక్షులు
శ్రీ తిరువెంగళం సుబ్రహ్మణ్యం దంపతులు,
బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్
శ్రీమతి మధుమతిగారు.
జిల్లా బాలికల ఉన్నత పాఠశాల
ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కార్యాడీగారు.
శ్రీ పులాలం సుబ్రహ్మణ్యంగారు,
దుర్గాప్రసాద్, రామలక్ష్మి దంపతులు.
సి.వి.యస్.యస్.వి. నాగరాజుగారు,
రాకంగి శ్యామ సుందరం తదితరులు
శ్రీ పరుగంటి మల్లిక్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం.





మార్కాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు
శ్రీ యస్. వెంకటరమణగారు,
గౌరవ అధ్యక్షులు మూల అల్లూరిరెడ్డి గారు
తదితరులు
శ్రీ పరుగంటి మల్లిక్ గారిని
సన్మానిస్తున్న దృశ్యం.

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే** బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING**
**I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్సఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**
**డి.డి.లు యజ్ఞోపవీతం,**మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.


మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.

**గాయత్రి మంత్రం**
ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


**సంపుటి : 14 (9) జూన్ 2016 సంచిక : 3**


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మావాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు. *పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | :5 |
| బ్రాహ్మణ కార్పొరేషన్‌పై ఆరోపణలా? | :6 |
| బ్రాహ్మణులను ప్రభుత్వం మోసం చేస్తుంది | :7 |
| బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పి ఐలయ్య | :8 |
| **ధారావాహికం:** బ్రాహ్మణులలో వున్న రుగ్మతలు- భేషజం | :9 |
| ఆత్మజ్ఞానాన్ని పొందితే తానే అన్ని | :10 |
| ఆర్కే కొత్తపలుకు సమాధానం | :11 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | :12 |
| రాజకీయమే అజెండా-ఐ.వై.ఆర్ | :13 |
| దేవాలయాలలో చేయకూడని పనులు | :14 |
| వ్యక్తిత్వ వికాసం- ఆత్మవిశ్వాసం. | :15 |
| వార్తలు | :16 |
| విప్రోత్సవంలో విప్రులేరి? | :17 |
| **ధారావాహికం:** రామాయణంలో రకాలు -శ్రీలక్కరాజు | :18 |
| వార్తలు | :19 |
| వేదపరిరక్షణ-మన కర్తవ్యం | :20 |
| బ్రహ్మశ్రీ తెలకపల్లివారు ఇకలేరు | :21 |
| **ధారావాహికం:** పురాణమీమాంస -శ్రీ కప్పగంతుల సోమయాజులు | :22 |
| భీష్ముడు చెప్పిన బ్రాహ్మణ మహిమ | :22,24 |
| వార్తలు | :25 |
| టి.వి.యష& కళ్యాణ సదన్ ప్రాభవం | :26 |
| స్ఫూర్తి-చదివింది పదోతరగతి సంపాదించేది నెలకు రూ.2లక్షలు | :27 |
| సంధ్యావందనం ఎందుకు చేయాలి? | :28 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | :29 |
| మహిళాపేజి -ప్రసుపును ప్రసాదంగా ఇంటికి తెస్తే ఏమిచేయాలి? | :30 |
| వార్తలు | :31 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-శ్రీకృష్ణుడు.ప్రలంబాసుర వధ | :32 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం- అక్షరౌషధం | :33 |
| జూన్ నెల రాశిఫలాలు | :34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | :36 |
| హైదరాబాద్ వివాహ సమాచారం | :37 |
| బ్రాహ్మణ పరిచయ వదేఇకల సమాచారం | :38 |



**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: **8985498326.**

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: **9441674418.**

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:**9292659347,8816276614.**

శ్రీచీమలమట్టి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: **08592-237035.**

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:**9247332807,08647-231580.**

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:**7702632655.**

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: **8019979039.**

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: **9959147854.**

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:**9949958977.**(తొలగించాం)

శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:**9440273027.**(తొలగించాం)

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: **9849434509/7396560574.**

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:**9246865655.**

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:**8978328266.**

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు,ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.** మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.** మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.** నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.50/-అదనంగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే మాకు మీరు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.** పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.** సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.- సంపాదకులు.

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం. 3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.** మీరు ఈ.యం.ఓకు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ ఖర్చు కూడా లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంతమొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మా సెల్:9966250595/9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50**పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందుకోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలాచేయక పోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలుపడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి,**
**మార్కాపురం-523316,**
**పక్రాశంజిల్లా,ఆంధప్రద్రేశ్**


## సంపద కోసం

*ధనదాయ నమస్తుభ్యం*
*నిధిపద్మాధిపాయ చ!*
*భవంతు త్వత్ప్రసాదానస్ మే*
*ధన ధాన్యాది సంపద:!!*

ప్రతిరోజూ సూర్యోదయం, అస్తమయం సమయాలలో ఉత్తర దిక్కుకు తిరిగి ఇది చదివిన యెడల సంపదలు కలుగుతాయి.

**ఏ ప్రాణిని చంపకూడదు.ఆ ప్రాణిలోని దుర్మార్గాన్ని మాత్రమే చంపాలి.అలాగే దుర్మార్గాన్ని నిర్మూలిస్తే ప్రతి మనిషి మంచివారే.-యోగివేమన.**

గాయత్రి యంత్రం





## సంపాదకీయం

# ఇక బ్రాహ్మణుడ్ని ధూషిస్తే
## ఇక తీవ్ర పరిణామాలే ఎదుర్కోవాల్సిందే!

**ఇ**పుడిపుడే మనం చైతన్యవంతులవుతున్నాం అనడానికి ప్రొఫెసర్ కంచె ఐలయ్య వాఖ్యలకు తీవ్రంగా స్పంధించిన బ్రాహ్మణ బృదం ఐలయ్య ఇంటికి వెళ్లి మరీ ఆయనతో తమ వాదన వినిపించగా,తాను బ్రాహ్మణులను కించపరిచేలామాట్లాడ లేదని, ఆయా పత్రికవారే వక్రీకరించి వార్తను ప్రచురించారని ఆయన మీడియా ముందు వెల్లడించడం విశేషం. గతంలో మనవారు పేపర్ టైగర్లగా పేపర్లో ఖండన ఇచ్చి వదిలివేయడం జరిగేది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనల లేకుండేది. అయితే ఈసారి **దర్శనం పత్రిక సంపాదకులు శ్రీవేంకటేశ్వరశర్మ** నేతృత్వంలో ఒక బృందంగా ఏర్పడి ఐలయ్య ఇంటికి వెళ్ళి తమ మనోభావాలను తమరు కించపరుస్తున్నారని ఆయన్ను నిలదీయడం జరిగింది. దానికి ఆయన ఎవరి మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యం లేదని,వృత్తులు గురించి వివరిస్తూ,బ్రాహ్మణులు శారీరక కష్టం ఎరుగరని మాత్రమే అన్నానని చెప్పారు. బ్రాహ్మణకులస్తులపట్ల తనకు గౌరవం వున్నదని ఆయన స్పష్టంచేశారు. ఇది 69ఏళ్ళ భారతావనిలో బ్రాహ్మణులు సాధించిన గొప్ప విజయంగా భావించాలి.

సోకాల్డ్ జాతీయ,రాష్ట్రస్థాయి నాయకులు చేయలేనిది, శ్రీశర్మ బ్రాహ్మణ కుల ప్రతినిధిగా ఒక బృదంతో వెళ్లి మన ప్రతిష్టను పెంచారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

భవిష్యత్తులో ఎవరు బ్రాహ్మణులను విమర్శించినా ఎవరికివారు (నాయకులే కానక్కరలేదు) శర్మగారిలా ఒక బృదంతో వెళ్ళి వారిచే క్షమాపణలు చెప్పించాలి.బ్రాహ్మణుల్లో చైతన్యం వచ్చిందంటే అన్యులు బ్రాహ్మణులను విమర్శించడానికి సాహసించరు. ఇది బ్రాహ్మణులను విమర్శించే ప్రతివారికి కనువిప్పు కావాలి.అలా మనం ఐక్యంగా మెలగాలి.వ్యక్తిగత భేషజాలకు పోకుండా మనం మెలిగితే గానీ మనకు మనుగడ వుండదన్నది గ్రహించాలి.

భూమిపై పురిటి బిడ్డగా పుట్టినప్పటి నుండి మృతిచెంది దహనం చేసిన 13రోజుల వరకూ కూడా బ్రాహ్మణుని సేవలు హిందువులందరూ పొందుతూనే వున్నారు.తమ బాగోగుల కంటే **"సర్వేజనా సుఖినోభవంతు"** అని సమాజశ్రేయస్సును కోరుకుంటున్న బ్రాహ్మణుల పట్ల ధూషణ,విమర్శ చేసేవారికి ఇకనుండైన ప్రతి ఒక్కరూ పరుశురామునిలా ఎదురీడాలి.ప్రతి బ్రాహ్మణుడు తోటి బ్రాహ్మణుడికి భరోసాగా నిలబడితే ఈ ప్రపంచంలో ఎవరినైనా మనం ఎదురీడి పోరాడవచ్చు.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com

# బ్రాహ్మణ కార్పోరేషన్‌పై ఆరోపణలా?

**మే**నెల 22వతేదీన విజయవాడలో అఖిల భారత బ్రాహ్మణ్ ఫెడరేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య సంయుక్తంగా **"విప్రోత్సవం"**ను శ్రీఘంటసాల వెంకటేశ్వర సంగీత కళాశాల ఆవరణలో నిర్వహించారు. విశాఖ స్వరూపానందేంద్రస్వామి బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్‌పై ఆగ్రహావేశాలతో చేసిన ప్రసంగం ఆంధ్రరాష్ట్రంలోని బ్రాహ్మణులనే కాదు, బ్రాహ్మణేతరులను కూడా ఒక్కసారి ఉలిక్కిపడేలా చేసింది. స్వామీజీ అలా మాట్లాడడానికి ఆయనకు ఈరీతిన సమాచారం ఇచ్చిన నిర్వాహకులదే తప్పు ఆయనది కాదని చెప్పవచ్చు. బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పడినప్పటినుండి ఇప్పటి వరకూ కూడా ఆన్‌లోనే దరకాస్తు పూర్తి నుండి దరఖాస్తుదారుని బ్యాంకు ఖాతాకు జమ చేయడం వరకు అంతా టాన్స్‌ఫరెంట్‌గా జరుగుతున్నది. దీన్ని ఎవరూ కాదనే అహస్కారం లేదు. రాజకీయ జోక్యం అంటే ఇపుడు జిల్లావారిగా కోఆర్డినేటర్లను నియమించినప్పటి నుండి కూడా వారికి కార్పోరేషన్ కార్యకలాపాలలో ఎలాంటి జోక్యం లేదు. భవిష్యత్తులో కూడా అలా జరిగే అవకాశం వుండదనే భావిస్తున్నాము. ఎవరి శిపారసులూ లేవు ఆన్‌లో అన్నీ సక్రమంగా వుంటేనే తగు మొత్తం ఆయా వ్యక్తి ఖాతాలో జమపడుతున్నాయి. ఇక్కడ ఒక విచిత్రమైన విషయం చెంగవెల్లి వెంకట్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వున్నప్పుడు పెద్దగా దరికి రాని ఈ విప్రోత్సవం నిర్వహకులు ఐ.వై.ఆర్.కృష్ణారావు కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమితులయినప్పటి నుండి కూడాఆయనతో మమేకమై పలు సభల్లో పాల్గొన్నారున.. అలా వారి వెంట తిరిగిన కృష్ణారావు ప్రధాన బాధ్యుడైన కార్పోరేషన్‌పై స్వరూపానందసరస్వతికి కార్పోరేషన్‌పై ఫీడ్‌బ్యాక్ ఇలా ఇచ్చి ఆయనతో చెప్పించడం వింతగా వుంది. ఈ విషయంపై కృష్ణారావు ఆలోచించాలి.

స్వరూపానందేంద్రసరస్వతి వార్తల్లో వ్యక్తి. బ్రాహ్మణుల విషయంలో,హిందూమతపరమైన విషయాల్లో ఆయన వెంటనే స్పంధిస్తారు. మంచిదే. కానీ ఆయనలో అసహనం పెరిగిపోతున్నదే చెప్పాలి. మనకు మంచిచేసినవారిని మంచి వాడనే అనాలి. అపుడే మంచికి విలువ వుంటుంది. నారాచంద్రబాబునాయుడు బ్రాహ్మణులకు రూ.500కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేస్తానని ఎన్నికల వాగ్దానం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏడాది తర్వాత కార్పోరేషన్ ఏర్పాటు చేసి,రూ.25కోట్లు మొదటి బడ్జెట్‌లో కేటాయించారు. అనంతరం రెండవ ఏడాదికి రూ.35కోట్లు వెరశి రూ.60కోట్లను గత 2015-16లో ఖర్చుచేసే వెసులు బాటు ఇచ్చారు. భారతదేశ చరిత్రలో బ్రాహ్మణులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. అయితే మన కార్పోరేషన్ ఆనిధులను కూడా ఖర్చు చేయలేకపోయింది. అది వేరే విషయం. కానీ స్వరూపానందేంద్ర స్వామి కార్పోరేషన్‌పై అపవాదవేయడం సరైనది కాదనే చెప్పాలి. కాకపోతే తనకు తోచిన సలహాలను బాహాటంగానో,లేదా లేఖల ద్వారానో లేదా మీడియా ద్వారానో వెల్లడించాలి. విప్రోత్సవం నిర్వహించిన రాష్ట్రబ్రాహ్మణసంఘ అధ్యక్షులు జ్వాలాపురి శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి. ప్రధాన కార్యదర్శి కోనూరి సతీష్‌శర్మ,అలాగే ఏ.ఐ.బి.యఫ్ ముఖ్యసలహాదారు కోటశంకరశర్మలు మాత్రం వై.యస్.ఆర్.పార్టీల వారు. అయినా వారివల్ల ఆపార్టీకి జరిగన లాభం లేదు,నష్టమూలేదు. అలాంటిది కార్పోరేషన్ నిధులు దుర్వినియోగం జరిగాయని స్వామీజీ వెల్లడించడం వల్ల సామాన్యుడు కూడా సందేహించవలసి వచ్చింది. ఆతర్వాత లాజిక్‌గా కార్పోరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు విజయవాడ సభ అనంతరం విశాఖకు వెళ్ళి స్వరూపానందేంద్రను దర్శించుకోవడంతో స్వామీజీ శాంతించారు.


***కార్పోరేషన్ పథకాలు పెరుగుతున్నాయ్! మరి నిధుల మాటేంటి?***

కార్పోరేషన్‌వారు ఎడా పెడా పథకాలను అనౌన్స్ చేస్తున్నారు. మరి నిధులను రూ.65కోట్లే మరి. భారతీస్కీంలోనే లోపాలను సరిచేయాల్సివుంది. అర్హులైన కొందరు పలు సాంకేతిక కారణాలవల్ల స్కాలర్‌షిప్ పొందలేక పోయారు. అలాగే ద్రోణాచార్య పథకం ద్వారా శిక్షణ కార్యక్రమం సమర్ధవంతంగా (ఆశించిన రీతిలో) వినియోగపడుటలేదు. చాణిక్యపథకం చిన్న,పెద్ద రుణాల ఇచ్చేసదుపాయం నిబంధనలు సరిలేవు. గతంలో కార్పోరేషన్ పెట్టిన పథకాలు గ్రామస్థాయికి చేరుకోలేదు. ఇపుడు కార్పోరేషన్ నుంచి చిన్న సమాచారం అందినా గ్రామీణస్థాయిలో వున్న బ్రాహ్మణ సంఘాలు,బ్రాహ్మణేతరులు కూడా ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల ఈ ఏడాది ఊహించని రీతిలో దరకాస్తులు అందుతాయి. మరి నిధులు మాటేమిటి. అభాసుపాలు కాకుండా జాగ్రత్తగా కార్పోరేషన్ బాధ్యులు వ్యవహరించాలి

**ఎదుటివారిని చూసి ప్రేమపూర్వకంగా నవకవగలిగితే అదే వారికి నువ్విచ్చే అందమైన బహుమతి.-మథర్‌థెరిసా**

# బ్రాహ్మణులను ప్రభుత్వం మోసం చేస్తుంది-

–విశాఖ శారదాపీఠం
శ్రీశ్రీశ్రీస్వరూపా
నందేంద్ర సరస్వతి విమర్శ.






విజయవాడ:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్రాహ్మణులను మోసం చేస్తుందని , బ్రాహ్మణ కార్పోరేషన్ పెట్టి రూ.500కోట్లు ఇస్తామని కేవలం వంద కోట్లు మాత్రమే ఇచ్చిందని విశాఖ శారదాపీఠాధిపతి శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి స్వామిజీ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆ నిధులు కూడా పేదలు,గ్రామాల్లో నివసించేవారికి అందడం లేదని అధికారపార్టీకి చెందిన కార్యకర్తలకే అందిస్తున్నారని విమర్శించారు. **ఏ.పిలో బ్రాహ్మణ జాతికై దాడి జరుగుతుందని దీనిపై ప్రశ్నిస్తే ప్రభుత్వానికి ఈ స్వామి వ్యతిరేకమని ప్రచారం చేస్తున్నారని ఆవేద వ్యక్తంచేశారు.** మేనెల 22వతేదీన శ్రీఘంటసాల వెంకటేశ్వర సంగీత కళాశాల ఆవరణలో **"విప్రోత్సవం"** జరిగింది. స్వరూపానందేంద్ర సరస్వతీ మాట్లాడుతూ**అర్చకులకు రూ.10వేలు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు జిల్లా స్ధాయిల్లో అమలు కావడం లేదన్నారు.** దీనిపై త్వరలో ఒక సభను నిర్వహిస్తామని చెప్పారు. బ్రాహ్మణులు,సోమరులు బద్ధకస్తులని కొంతమంది దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .పి.వి.నరసింహారావు చేసిన సంస్కరణలవల్లే నేడు అన్ని రంగాలకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు.**విశాఖ శారదాపీఠం ఆద్వర్యాన డిశెంబరు లేదా జనవరిలో అమరావతిలో 5లక్షలమంది బ్రాహ్మణులతో కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు.**అఖిలభారత బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు రాజస్తాన్ యం.యల్.ఏ. పండిట్ భవర్‌లాల్‌శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణులను విస్మరిస్తే ఏమిజదుగుతుందో ఢిల్లీలోచూశారని గుర్తుచేశారు. సమాఖ్య ముఖ్య సలహాదారు కోటశంకరశర్మ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 25మంది బ్రాహ్మణ యం.యల్.ఏలు వుంటే,ప్రస్తుతం నవ్యాంధ్రలో కేవలం వై.యస్.ఆర్ కాంగ్రెస్ నుండి బాపట్లకు చెందిన కోన రఘుపతి ఒక్కరే ఉన్నారని,తెలంగాణాలో ఇద్దరు ఉన్నారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం సమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్‌శర్మ స్వాగతోపన్యాసంచేశారు. **బిరుదుల ప్రధానం :** బ్రాహ్మణ ప్రముఖులకు బిరుదుల ప్రధానం చేశారు. పండిట్ భవర్‌లాల్ శర్మ అఖిల బ్రాహ్మణ సమాఖ్య కార్యదర్శి, డా॥ప్రదీప్‌జోషిలకు **"భారత బ్రాహ్మణ రత్న"**అని,సముద్రాల వేణుగోపాలచారికి **"భారత బ్రాహ్మణ విభూషన్'**'మైలవరపు బాల సుబ్రహ్మణ్యశర్మకు **"భారతబ్రాహ్మణ భూషణ్'**'వేద గంగోత్రి ట్రస్టు వరప్రసాద్,మెట్టపల్లి మాధవీప్రసన్న ,దేవేంద్రశర్మలకు **"భారత బ్రాహ్మణ సేవా రత్న"** బిరుదులను ప్రధానం చేసి అవార్డులను అందజేశారు.అఖిలభారత బ్రాహ్మణ సమాఖ్య కార్యదర్శి డా॥ ప్రదీప్‌జ్యోతి, కర్ణాటక ప్రభుత్వ పౌరసరఫరాశాఖమంత్రి దినేష్ గుండూరావు, అఖిల బ్రాహ్మణ కోశాధికారి చంద్రశేఖరశర్మ, ఐదు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

**అగ్రవర్ణపేదలకు 10వేల కోట్లరూపాయలు బడ్జెట్‌లో కేటాయించాలని శిఫారసు చేస్తూ యస్.ఆర్.సిన్హో కమీషన్ నివేదిక ఇచ్చి ఆరేళ్ళు గడుస్తున్నా,నేటికి అమలుకు నోచుకోలేదని ఏ.ఐ.బి.యఫ్ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌జ్యోతి అన్నారు. అగ్రవర్ణ పేదలకు విద్యా,ఉపాధి రంగాల్లో 19శాతం రిజర్వేషన్ కల్పించాలని,బ్రాహ్మణ అట్రాసిటీ యాక్ట్ ఆర్డినెన్స్ తేవాలని,బ్రాహ్మణులకు అయఅన్ని రాజకీయపార్టీలు పదేశి చొప్పున లోక్‌సభ ,అసెంబ్లీ సీట్లు కేటాయించాలని తీర్మానించారు.**సమావేశంలో ఫెడరేషన్ మహిళా అధ్యక్షురాలు మాలినీశర్మ,తదితరులు పాల్గొన్నారు.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకుగర్వపడు,**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు.**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి.**

ఇవ్వడం నేర్చుకో,తీసుకోవడం కాదు. సేవ అలవర్చుకో,పెత్తనం కాదు.-శ్రీరామకృష్ణ పరమహంస.

# బ్రాహ్మణులపై చేసిన అనుచితవ్యాఖ్యలకు క్షమాపణ చెప్పిన కంచె ఐలయ్య





కంచెఐలయ్య చేసిన బ్రాహ్మణ వ్యతిరేక వ్యాఖ్యల నేపథ్యంలో బ్రాహ్మణ పెద్దల సూచలన మేరకు ఓ బ్రాహ్మణ ప్రతినిధి బృదం కంచెఐలయ్యను కలిసి ఇటువంటి వ్యాఖ్యలపట్ల నిరసన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు ప్రతి చర్యలు తీవ్రంగా వుంటాయని హెచ్చరించింది. **తన వ్యాఖ్యలను పత్రికలు వక్రీకరించిందని,తనకు బ్రాహ్మణులపట్ల,బ్రాహ్మణ జాతిపట్ల పూర్తి గౌరవం ఉన్నదని,బ్రాహ్మణులను సోమరులుగా వ్యాఖ్యానించే కుసంస్కారం తనకు లేదని తాను ఉత్పత్తిలో జాతుల పాత్ర గురించి మాత్రమే మాట్లాడానని ఆ పత్రికలోని కొంతమంది వ్యక్తులు కులాలమధ్య చిచ్చుపెట్టే ఉద్దేశ్యంతోనే ఈ రకమైన వక్రీకరణ చేస్తున్నారని పత్రికా యాజమాన్యాన్ని వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతిని వుంటే వారందరికీ క్షమాణలు కోరుతున్నానని ఆయన అన్నారు.** సమాజంలోని ప్రతి అనర్థానికి బ్రాహ్మణులను బాధ్యులుగా చేసి,బ్రాహ్మణజాతిని నిందించడం మానుకోవాలని ,లేకపోతే పరిణామాలు తీవ్రంగా వుంటాయని బ్రాహ్మణ ప్రతినిధులు ఐలయ్యను హెచ్చరించారు. ఆసమయానికి అందుబాటులో వున్న ప్రతినిధులుగా దర్శనం వెంకటరమణశర్మ,(యం.వి.ఆర్.శర్మ),యాదగిరిరావు, మంగపతిరావు,ఈశ్వరగారి రవణ, శేషశర్మ,సత్యసుధ దంపతులు,మల్లాదిశర్మ,భరత్ తదితరులు ఈ బృందంలో వున్నారు.

ఐలయ్య నోటిదురుసుకు – ఐ.వై.ఆర్ సమాధానం

## బ్రాహ్మణ సోమరిపోతుల అడ్రస్సులివ్వండి- దండిస్తాం!

హైదరాబాద్:మే:12,బ్రాహ్మణుల్లో సోమరిపోతులు ఎవరైనా అంటే వారి అడ్రస్సులు చెప్పాలని ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు అన్నారు. విజయవాడలో ప్రొఫెసర్ కంచె ఐలయ్య చేసి వ్యాఖ్యలపై కృష్ణారావు నెల్లూరులో స్పందించారు. **"తాను 35 ఏళలపాటు ప్రభుత్వంలో పని చేశానని,ఏనాడూ సమరిని అనిపించుకోలేదని,అలాగే రాష్ట్రంలో ఏ బ్రాహ్మణుడు సోమరిగా లేడని,వారి వారి రంగాల్లో నిత్యశ్రామికులే అని,ఎవరైనా సోమరిగా ఉంటే వారి చిరునామాలు ఇస్తే,వారిని తాము దండించగలమని"**ఆయన అన్నారు.

### క్రైస్తవం వీడి తిరిగి హిందుత్వం

ఆలీగడ్:అక్కడి క్రైస్తవులు...తిరిగి హిందువులయ్యారు. చర్చి కూడా శివాలయమైపోయింది. సుమారు 20ఏళ్ళ క్రితం క్రైస్తవం పుచ్చుకున్న వారు తిరిగి హిందువులుగా మారిపోయారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆలీగడ్‌కు 30కిలోమీటర్ల దూరంలో అస్రోయ్ గ్రామంలో ఈ సంఘటన జరిగింది. **1985లో ఈ గ్రామానికి చెందిన 72 మంది దళితులు (వాల్మీకులు) క్రైస్తవ మతం పుచ్చుకున్నారు.** మతం మారిన వారిని తిరిగి హిందూమతంలోకి తీసుకొచ్చేందుకు కంకణం కట్టుకున్న ధర్మ జాగరణ్ వివాద్ సంస్థ వీరందరికీ నచ్చచెప్పింది.తిరిగి హిందూత్వంలోకి తీసుకొచ్చింది వీరంతా హిందూమతం స్వీకరించారు. వీరు మారినట్లే,వారు ఇన్నాళ్లు ప్రార్థనలు చేసిన చర్చీ కూడా మారిపోయి శివాలయమైంది. **"హిందూమతంలోని కుల వివక్ష కారణంగా క్రైస్తవ మతం పుచ్చుకున్నాం కానీ, అక్కడ కూడా ఈ విషయంలో తేడా లేదు. పెళ్లిళ్ళు చేసుకోవడానికి ఒక చిన్న చర్చిని కట్టడం తప్ప మిషనరీలు మాకోసం ఏమీ చేయలేదు. అందుకే,మళ్లీ మాతృమతం లోకి వచ్చాం'**అని తెలిపారు. ఇది **'సొంత ఇంటికి"** చేరుకోవడమేనని,మతం మార్చడం కాదని ధర్మజాగరణ్ వివాద్ ప్రముఖ్ ఖేమ్‌చంద్ర అన్నారు.




# బ్రాహ్మణులలో వున్న రుగ్మతలు

## 1.భేషజం

మనకు ఉన్న ప్రధాన రుగ్మతల్లో భేషజం ఒకటి.. దీనివల్ల మన పూర్వీకులు,మనం కూడా ఎంతో కోల్పోయాం. మనకు ఆత్మాభిమానం ఎక్కువ. అందుకే మన ఆస్తిపాస్తుల్ని మనం కరిగించుకున్నాం.అగ్రహారాలకు అగ్రహారాలను మనం వందా,యాభైకి,అమ్మివేస్తాం. మనల్ని ఆశ్రయించిన వారికి ఉచితంగానే కూడా ఇచ్చాం. ఇపుడు పూర్వ వైభవాన్ని కోల్పో వడానికి కారణం మనకున్న భేషజమే.

మనస్థితి గతుల్లో మార్పులు వచ్చినా మనం ఈ భేషజాన్ని మాత్రం వదలలేకపోతున్నాం.మన జాతి గురించి,మన పూర్వీకుల ఔన్నత్యాన్ని గురించి మనం ఎపుడూ తలుచుకుంటూ వచ్చిన అవకాశాలను కాలదన్నుకున్నారు.

ఒక కరణీకం వ్యవస్థను పట్టుదలగా రాణించాం గానీ,యన్.టి.ఆర్ హయాంలో కరీణాకాలు రద్దుచేయడంతో ఈవ్యవస్థలోవున్న అనేకులు రోడ్డున పడ్డారు.

మనమే పదిమందికి సహాయం చేయగలమన్న ధీమాతో వున్న మనం మన ఆర్థిక స్థితిగతుల్లో మార్పులొచ్చినా మన భేషజాలకు పోయి ప్రభుత్వ పరంగాను,అన్యుల నుండి గానీ ఎలాంటి సహాయం అందుకోలేదు. నోటికి నాలుగు మెతుకులు లేకపోయినా పస్తులతో అలమటించి ఉన్నామే గనీ,ఏనాడూ దేహి అని మనం ఎవర్నీ అడుక్కోలేదు.

69ఏళ్ళ స్వాతంత్ర్యంలో 40ఏళ్ళగా దుర్భర జీవితాన్ని అన్మేంది బ్రాహ్మణులు జీవిస్తూనే వున్నారు. భేషజం కారణంగా తమకు ఉన్నదే తింటూ,అర్చకత్వం,పురోహిత్యం,డాక్యుమెంట్ రైటర్గానో,గుమాస్తాలుగానో పనిచేసిన,ఇప్పటికీ పనిచేస్తూ, ఆత్మాభిమానంతో బ్రతుకుతున్న అనేక బ్రాహ్మణ కుటుంబాల వారు ఉన్నారు.

అనేక ప్రైవేట్ సంస్థల్లో వెన్నములా ఉపయోగ పడుతూ, ఆ స్వామిభక్తి,విశ్వాసానికి,స్వామిభక్తికి అంకితమ యినవారే ఎక్కువ.

మాకిది కావాలని,మాకిది చేయండి అంటూ ఏనాడూ ప్రభుత్వాన్ని గానీ,అన్యులను కానీ మనస్తత్వంతో ఇప్పటికీ మెలుగు తున్న వేలాది కుటుంబాలు వున్నాయి.

మావారు ఎంతో ఉన్నతస్థాయిలో వుండేవారు,మేం దేహి అని మాస్థాయిని దిగజార్చుకోలేం అంటూ ఇప్పటికీ మెలుగుతూనే వున్నవారు ఎక్కువ.

భేషజం లేకుండా అన్యులు తమకు కావాల్సినవి డిమాండ్చేస్తూ పోరాటాలను సాగించారు. తద్వారా అనేక అన్యులు లబ్ధిపొందారు. ఇప్పటికీ పొందుతూనే ఉన్నారు.

బ్రాహ్మణుడు కొన్నికట్టుబాట్లకు బద్ధుడై వున్నాడు. అందుకే వారికి ఇప్పటికీ సంఘంలో గౌరవం పొందుతున్నాడు.

భేషజంతో సర్వ సుఖాలను మనం కోల్పోయినా ఇప్పటికీ పదిమందికి మంచి చేయాలనే తలంపుతోనే అనేక మంది బ్రాహ్మణులు వున్నారు.

ఈ భేషజం మన పాలిట శాపంగా పరిణమించింది. అందుకే మనం ఇప్పటికీ వెనుకబడే వున్నాం.ఆర్థిక,సామాజిక, విద్యా,ఉపాధి రంగాల్లో మనలోని భేషజం కారణంగా కోల్పోయాం. ఈ భేషజాన్ని మనం ప్రక్కన పెట్టగలిగితే మనం ప్రగతిని సాధించ గలుగుతాం. ఈవిషయాన్ని భావితరాలవారు గమనించి కార్యదీక్షతో ముందుకు సాగాలని కోరుతున్నాం.

*వచ్చేనెలలో రుగ్మత గురించి చర్చించుకుందాం.*

## జ్యోతిర్మార్గదర్శిని ద్వారా మీ సమస్యలను పరిష్కరించుకోండి!


***ఈ కూపన్లో కోరిన వివరాలు పూర్తిచేసి మా కార్యాలయానికి పంపించండి. డా॥అమరా సురేష్కుమార్ ద్వారా మీకు సమాధానాలు పత్రికలో ఇవ్వడమేగా క. మీకు రెమిడీస్ కూడా చెప్పబడతాయి. కావున పాఠకులు వినియోగించుకోగలరు-సంపాదకులు***

### జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు..............................................................
పుట్టిన తేది....................................
పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి...............................
ఫోన్/సెల్ నెం.................................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)..........................
..........................................................................
..........................................................................

<u>గమనిక:</u>
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

# ఆత్మజ్ఞానాన్ని పొందితే అన్నీ తానే!



**ప్ర**శ్నోపనిషత్ పిప్పలాద మహర్షి దగ్గరకు బ్రహ్మజ్ఞానం తెలుసుకోవడానికి ఆరుగురు రుషులు ప్రాధమిక దశనుండి ఒక్కోక్క ప్రశ్న అడిగి సమాధానాలు పొందుతున్నారు. ప్రాణం రాకడ,నిలకడ పోకడలను గురించి ఆశ్వలాయనుడు అడిగిన మూడవ ప్రశ్నకు సమాధానంగా మహర్షి **"ఆత్మ నుంచి ప్రాణం పుడుతుంది"**అని వివరించాడు.తర్వాత సూర్యవంశానికి చెందిన గార్గ్యుడు అనే రుషి నాలుగో ప్రశ్న ఇలా అడుగుతున్నాడు – **"భగవాన్ ఆత్మలోనుండి ప్రాణ శక్తితో దేహాన్ని ధరించిన జీవునిలో జాగ్రత్,స్వప్న,సుషుప్తి(మెలుకువ,కలలు, గాఢనిద్ర) అవస్తల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాను.జీవునిలో నిద్రించేవి ఏవి? కలలు కనేవి ఏవి? మేలుకొని ఉండేవి ఏవి? వచ్చిన కలలను అనుభవించేవి,చూసేవి ఏదైవశక్తి? ఆ సుఖం అంతా ఎవరికి చెందుతుంది? ఇవన్నీ ఎవరి యందు ప్రతిష్ఠితమై వుంటున్నాయి?"** అని ప్రశ్నించాడు.

పిప్పలాద మహర్షి అడిగిన ప్రశ్నలన్నీ శ్రద్ధగా విన్నాడు.జ్ఞాన సముపార్జనకు వచ్చిన ఆరుగురు ఒకేవిధమైన పరిశోధనా దృష్టితో వినటం,తెలుసుకోవటం ఆయనకు నచ్చింది. నాల్గవ ప్రశ్నకు ఇలా సమాధానం ఇస్తున్నాడు–

""గార్గ్యా! సూర్యుడు అస్తమించేటప్పుడు అతని కిరణాలు అన్నీ తేజోమండలంలో ఐక్యమైపోతాయి.ఉదయించేటప్పుడు అన్నీ బయటికి వ్యాపిస్తాయి. అలాగే ఒక ప్రాణి నిద్రపోతున్నప్పుడు ఇంద్రియాలన్నీ మనసులో ఐక్యమవుతాయి. అపుడు ఆ మనిషి వినలేడు, చూడలేడు.వాసన చూడలేడే,రుచి చూడలేడు.స్పర్శజ్ఞానముండదు.మాట్లాడలేడు. దేనిని స్వీకరించలేడు, ఆనుదించలేడు. వదలలేడు, పట్టుకోలేడు, కదలలేడు ఈ స్థితిని నిద్రించడం అంటారు.నాయనా! దేహం నిద్రపోతున్నప్పుడు ప్రాణశక్తి అగ్నిహోత్రంలా వెలుగుతూనే వుంటుంది. అపానవాయువు గార్హపత్యాగ్ని(గృహంలో ఎపుడూ వెలిగేది).వ్యానవాయువు అన్వాహార్యపచనాగ్ని(పంటకుఉపయోగించేది) గార్హపత్యాగ్ని నుంచి తయారయ్యేదే ఆహవనీయాగ్ని (యజ్ఞానికి ఉపయోగించేది) ఈ మూడింటిని ప్రేతాజ్ఞులు అంటారు.ప్రాణి నిరంతర ఉశ్చ్వాశ నిశ్వాసలనే ఆహుతులను సమానంగా సమర్పించడంవల్ల వెలిగే ఆహవనీయాగ్నియే సమానవాయువు.ఈయజ్ఞాన్ని చేసే యజమానుడే మనసు.ఈ యజ్ఞంద్వారా ప్రాణికోరే ఇష్టఫలమే ఉదాయన వాయువు.ఈ నిద్రలో తరువాత దశ స్వప్నావస్థ ఈ దశలోనే అనుభూతులన్నీ జీవుడు తానే పొందుతాడు. మెలుకువతో ఉన్నప్పుడు తాను నైతికమైన ఇంద్రియాలతో చూసినవే చూస్తాడు. విన్నవే వింటాడు. వివిధ ప్రదేశాలలో వివవిధ దిశలలో భౌతికంగా తాను అనుభవించిన వాటినే స్వప్నములో అనుభవిస్తాడు. మెలుకువతో చూసినవి.చూడనివి,విన్నవి,విననివి,అనుభవించినవి,అనుభవించనివి, సత్యాసత్యాలన్నిటిని కలలో జీవుడు దేహంతో సంబంధం లేకుండా తానే అనుభవిస్తాడు. జీవుడు స్వప్నావస్థను దాటి దివ్యమైన తేజస్సులో కలిసిపోతాడు. అనుడు కలలు రావు.ఆస్థితిలో ఆత్మానందం కలుగుతుంది.కాశీలో ఎగిరే పక్షులన్నీ చివరికి తాముండే చెట్టుపైకి చేరుకున్నట్లు అన్నీ ఆత్మలో ఐక్యమైపోతాయి.భూమి,నీరు,అగ్ని,వాయువు,ఆకాశం అనే పంచభూతాలు,వాటి తత్వాలు కన్ను,చెవి,ముక్కు,నాలుక అనే జ్ఞానేంద్రియాలు వాటి తత్వాలు నోరు,చేతులు,కాళ్ళు,మలమూత్ర అవయవాలు అనే కర్మేంద్రియాలు మనస్సు,బుద్ధి,అహంకారం,చిత్తం,తేజస్సు వాటి విధులు ప్రాణశక్తితో ముడిపడి వున్నవన్నీ ఆత్మలో లీనమైపోతాయి.నాయానా! చూసేది,సృశించేది,వినేది,వాసన చూసేది,రుచి చూసేది,తలచుకునేది,చేసేది,విజ్ఞానవంతమై వుండేవి అంతా ఆత్మయే.చావు పుట్టుకలు లేని పరమాత్మలో ఈ ఆత్మ కలిసిపోతుంది. అదే సుషుక్తి.రంగు,రుచి,వాసన,రూపం,నీడ అనేది స్వశ్ఛము,శాశ్వతం. అయినా ఆత్మాను భూతిని,ఆత్మజ్ఞానాన్ని ఎవరు పొందుతారో వారే సర్వజ్ఞుడు అవుతాడు.సర్వమూ తానే అవుతాడు. ***'విజ్ఞానాత్మసహదేవైశ్చ సర్వైహి ప్రాణా దూతాని సంప్రతిష్టంతి యత్రతదక్షరం వే దయతే యస్తు సోమ్యస సర్వజ్ఞ సర్వమేవా వివేసతి"*** జ్ఞాన కర్మేంద్రియాలు మనోబుద్ధి అహంకారాలు చిత్తం తేజస్సు ప్రాణం అన్నింటికీ కేంద్రమై శాశ్వతమైన విశ్వాత్మను పరమాత్మను తెలుసుకున్నవాడు అన్నీ తానే అవుతాడు.ఇలా నిద్రగురించి అడిగిన ప్రశ్నకు ఆత్మజ్ఞానాన్ని పొందే క్రమాన్ని నిద్రతో అన్వయించి వివరించారు పిప్పలాధ మహర్షి.

**బ్రాహ్మణుడు సమాజానికి ఆదర్శవంతంగా వుండాలి.**
**అపుడే సమాజం మనల్ని గౌరవిస్తుంది.**
**- యజ్ఞోపవీతం**

**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

గుంటూరు | ఆదివారం 5 జూన్ 2016
ఆంధ్రజ్యోతి
4 | తమసోమా జ్యోతిర్గమయ




# మనదీ అనే మనోభావనేదీ?

బ్రాహ్మణ కార్పొరేషన్ విషయమే తీసుకుందాం. పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐ.వై.ఆర్.కృష్ణారావు చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలిసారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ఊహించని విధంగా తమకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు అయినందుకు ఆ రాష్ట్రంలోని బ్రాహ్మణులు పట్టుమని పదిమంది కూడా ముఖ్యమంత్రిని అభినందించలేక

పోయారు. అదే తెలంగాణ విషయానికి వస్తే ఏపీ ప్రభుత్వ నిర్ణయం తర్వాత కొద్ది మాసాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ వెంటనే బ్రాహ్మణ సంఘాలు ముందుకువచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాయి. ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించాయి. రెండు రాష్ట్రాల ప్రజల మనస్తత్వాలకు నిదర్శనం

**ఆర్కే** కొత్తపలుకు నిజంగా కొత్తపలుకే మరి. ఆయన అందరి లాగే మాట్లాడితే,అందరిలా ప్రవర్తిస్తే,అందరిలా వ్రాస్తే ఆయన్ను గురించి ఎవరు అనుకుంటారు. అందుకే ఈయన కొత్తపలుకును చెత్తపలుకుగా మన ఆంధ్రభూమి సంపాదకులు యం.వి.ఆర్.శాస్త్రి అన్నారు. గోదావరి పుష్కరాల సందర్భంగా ఆధ్యాత్మిక ప్రవచకులను ఆర్క్ దుమ్మెత్తి పోశారు.గోదావరి పుష్కరస్నానం ప్రాధాన్యాన్ని తెలిపి జన్మ ధన్యం చేసుకోండి అని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు,గరికపాటి లాంటి వారు ప్రబోధించినందున భక్తులు గోదావవరి పుష్కరాలకు తండోప తండాలుగా తరలివచ్చారని,అందుకే అక్కడ తొక్కిసలాట అయ్యి మరణాలు సంభవించాయని ఆర్క్ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకై కేటాయించిన వి.ఐ.పి.ఘాట్‌లో కాకుండా తన వ్యక్తిగత ఇమేజ్,షూటింగ్‌కోసం సామాన్యులకు కేటాయించిన ఘాట్‌లో స్నానాలు చేసి సుమారు 28మంది భక్తులను పొట్టనపెట్టుకుంటే ఆర్క్‌కు కనపడలేదు. లోకమంతా దుమ్మెత్తిపోసింది. కంటితుడుపు విచారణలు జరిపి ఆతర్వాత ఆనేరాన్ని గోదావరిలో కలిపేశారు.

ఆంధ్ర,తెలంగాణా బ్రాహ్మణులు సోదరులుగా మెలుగుతున్నవారిని ఆర్క్ చిచ్చు పెట్టదలచుకున్నారు కాబోలు. తెలంగాణా బ్రాహ్మణులు కృతజ్ఞత కలవారట. ఆంధ్రా బ్రాహ్మణులు కృతజ్ఞత లేనివారట. బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తానని,రూ.500 కోట్లరూపాయలు కేటాయిస్తానని ఆంధ్రలో చంద్రబాబు మాత్రమే ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆనక సంవత్సరం తర్వాత చీఫ్‌సెక్రెటరీ చొరవతో కార్పోరేషన్ ఏర్పాటు చేసి,రూ.25కోట్లరూపాలయలను మంజూరు చేశారు. ఆతర్వాత సంవత్సరం రూ.35కోట్లు, ఈ ఏడాది రూ.65కోట్లు మంజూరుచేశారు. కార్పోరేషన్ ఏర్పాటు జరిగిన తర్వాత ఆంధ్రరాష్ట్రంలోని పలు బ్రాహ్మణ ప్రతినిధులు పత్రికల్లో ఆయనను అభినందించారు. ప్రత్యక్షంగా కొందరు బ్రాహ్మణనేతలు వెళ్ళి బాబుగారిని కలిసి దుశ్శాలువతోసన్మానించారు.ఇదేం ఆర్క్‌కు కనపించనట్లుంది. కే.సి.ఆర్ బ్రాహ్మణుల కోసం కార్పొరేషన్ ఏర్పాటును ఎన్నికల వాగ్ధానంగా చేయకపోయినా 2016-17 బడ్జెట్‌లో రూ.100కోట్లు కేటాయించారు. చంద్రబాబు మూడేళ్ళగా ఆంధ్రా బ్రాహ్మణులకు విదిల్చింది రూ.25+35+65=మొత్తం 125కోట్లు.దాంతోనే సర్ధుకోని తృప్తిపడుతున్నాం కానీ ఆయన్ను ఆంధ్ర బ్రాహ్మణ ప్రజానీకం ఏనాడూ తూలనాడలేదు. ఆయనకు ఈ విషయంలో ఎపుడూ కృతజ్ఞతను వ్యక్తం చేస్తూనే వున్నారు.ఉమ్మడితెలుగు రాష్ట్రాలు చీలిపోయి రెండేళ్ళు దాటిన నవనిర్మాణ దీక్షలో చాలా ప్రాంతాల్లో బ్రాహ్మణులు కూడా పాల్గొన్నారు. ఈ విషయం ఆర్క్ గమనించాలి

ఐలయ్య తాను బ్రాహ్మణులను కించపరచలేదని,కేవలం ఆ పత్రికవారే అలా వక్రీకరించి వ్రాశారని వెల్లడించారు.ఇలా కులాల,మతాలపట్ల చిచ్చుపెట్టడం మీకే చెల్లింది.హిందూమతంపట్ల,ఆస్థికత్వంపై,సనాతనధర్మాలపై,ముఖ్యంగా బ్రాహ్మణ ద్వేషిగా పలుసార్లు మీ ఛానల్ ద్వారా,పత్రిక ద్వారా అవాకులూ,చెవాకులు చేస్తున్నారు. బ్రాహ్మణుని తూలనాడినవాడు చరిత్రలో ఎవరూ మిగలలేదు.మరి మీపరిస్థితీ అంతే! గమనించి మసలుకుంటే మీకే మేలు!






వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

**గతసంచిక తరువాయి. . .**



**జ**టాయువు చివరి పలుకులు విని, అటులనే అగుగాక అంటూ మందస్మిత వదనంతో జటాయువును స్పృశించగా-జటాయువు ప్రాణము వదిలెను. కాముడాతని అసువులు పవుట జూచి, దగ్గర బంధువు కొరకు విచారించినటుల విచారించి,లక్ష్మణునిచే జటాయువుకు చితిని పేర్పించి దహనక్రియలు చేసి, లక్ష్మణ సహితుడై స్నానము చేసి అంతిమ సంస్కారము జరిపెను. నిజంగా జటాయువు ఎంతటి పుణ్యము చేసుకొనివాడో కదా! జటాయూ,నీవు నా పరమపదము చేరుము. అందరు దర్శించుచుండగా నా సామీప్యము పొందుము. అనీ అనంగనే,జటాయువు సుందర దివ్య రూపము పొంది,సూర్య సమాన శ్రేష్ఠమగు దివ్యవిమానము నది రోహించెను.

అఖండానంద స్వరూపా! ఇంద్ర బ్రహ్మాది దేవతల దు:ఖము తొలగించువాడా!సకల జీవరాశుల మనోభీష్టము లీడేర్చేవాడా! మునిజన వందితా! దుష్టశిక్షణ,శిష్టరక్షణా ధ్యేయము గలవాడా! శ్రేష్ఠమగు బాణ చాపములు ధరించువాడా! శ్రీరామచంద్రా! సదా నీకు నా ప్రణతులు.

కోటి సూర్య ప్రభాసమానా! నవమన్మధాకారా! త్రిభువన కమనీయ రూపా! అభీష్టప్రదాయకా,శరణాగత రక్షకా,భక్తజన హృదయ వాసీయగు రఘువందనమనే స్తుతింతును. సంసారాటవిని దహించు అగ్ని వంటివాడా! శ్రీరామా- మహాదేవాది దేవతలకు ఆరాధ్యుడైన ప్రభూ! దయాళా! వేలాది రాక్షసులను వధించిన వాడా! సూర్యతనయ యమున వంటి మేని కల శ్రీరామా! నిరంతర సంసారటంపులకు దూరముగా నిలుచువాడా!సంసార విముఖులగు మునులకు సద్యోదర్శనమిచ్చు మంగళకర నామా, రామా! రఘునందనా! నిన్నే శరణు వేడెదనయ్యా శ్రీరామా!

శివ పార్వతుల హృదయ కమలములందు సదా నివసించు వాడా,కూర్మావతారమున మందర పర్వత శ్రేష్ఠమును ధరించిన లీలా విలాసుడా! రఘునాయకా!నిన్నే సదా సేవింతును'

మనోహర మందహాసముతో శోభించు ముఖకమలుడా! స్మరణ మాత్రముననే అనుగ్రహించు సులభ వల్లభుడా.తెల్ల తామర పూవులు వంటి కనులు గల పరంధామా! రఘుపతీ,నిన్నే శరణు వేడుదుమయ్యా.

దేవతా జనస్తుతి పాత్రా! జలము నిండిన కలశములో సూర్యునొవలె.నీవే గుణత్రయమగు విష్ణు.బ్రహ్మ శివ నామములతో భాసిల్లెడు వాడా-నిన్నే స్తుతించెదను.

శతకోటి యన్మధులకు మించిన సుందర శరీరుడా! పుత్ర, భాతృ,కళత్ర,బంధు గృహ క్షేత్రాది,అవిద్యా భావనా మార్గములనుసరించు వారికి అందనివాడా,శతపథ బ్రాహ్మణము నందలి**'యతోవాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ'** వంటి భావనలు కలవారికి అత్యంత **సన్నిహితుడా! యతీశ్వరుల హృదయాల్లో ప్రకాశిం చువాడా! ఆర్తి హరుడైన ప్రభువా! రఘురామా నిన్నే శరణు వేడుచున్నాను'** అంటూ స్తుతిస్తూ పలికేసరికి, రఘురాముడు ప్రసన్నుడై జటాయూ నీకు శుభమగు గాక,నా విష్ణుపదమునకు పొమ్ము అని ఆశీర్వదిం చెను.

ఈ స్తోత్రమును విన్నవాడు గానీ,వ్రాసినవాడు గానీ,చదివిన వాడు గానీ, నా సారూప్యమును పొందగలరు. మరణ కాలమున నా స్మృతి లభించును.

ఇతి రాఘవ భాషితం తదా
శృతవాన్ హర్ష సమాకులో ద్విజ:!
రఘునందన సామ్యమా స్థిత:
ప్రయిమో బ్రహ్మను సుపూజితమ్ పదమ్!

ఇవ్విదంబున రాఘవుడు పలుకగా విని,హర్షా సమాలుకుడై ద్విజోత్తముడైన జటాయువు రఘునందనునితో సారూప్యమొంది,బ్రహ్మ పూజితమగు పరమపదం పొందెను.

**మిగతా వచ్చే సంచికలో . . .**

## హిందూమతంలోకి 200మంది ముస్లీములు

ఆగ్రా: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఇటీవల 57 ముస్లీం కుటుంబాలు హిందూ మతం స్వీకరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో నిర్వహిం చిన**"పూర్వీకుల ఇంటిరి తిరిగి రావడం""ఘర్ పావసీ"**కార్యక్రమంలో 57 కుటుంబాలకు చెందిన 200మంది హిందూమతం స్వీకరించారు.

గతంలో వీరంతా ఇస్లాం మతం స్వీకరిం చినవారే కావడం గమనార్హం.మతమార్పిడి తరు వాత వారికి హిందూ పేర్లు పెట్టారు. ఈ సంద ర్భంగా ఆర్.ఎస్.ఎస్ ప్రాంతీయ ప్రచారక్ రాజే శ్వర్ సింగ్‌మీడియాతో మాటాడుతూ ఇస్లాం, క్రైస్తవ మతం స్వీకరించిన 5వేల మందిని క్రిస్మస్ రోజున హిందూమతంలోకి మార్చినట్లు ఆయన చెప్పారు. ఆలీగడ్‌లోని మహేశ్వరి కళాశాలలో నిర్వహించి నట్లు తెలిపారు.



# రాజకీయమే అజెండా–ఐ.వై.ఆర్.

నెల్లూరు: రాజకీయాలను చేపట్టి అడుగు ముందుకు వేయందే బ్రాహ్మణులు నేటి సమాజంలో అభివృద్ధి చెందలేరని రాజకీయాన్ని అజెండాగా మార్చుకోవాలని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్ కృష్ణారావు పిలుపు నిచ్చారు. మే15వతేదీ నెల్లూరు టి.వి.యస్ సంస్థాపన దినోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారావు మాట్లాడుతూ తొలినాళ్ళ నుంచి రాజకీయాలు మురికి కూపాలని,పనికిమాలినవని మనకు పడవని అనుకొని దూరంగా వుండిపోవడం వల్లనే బ్రాహ్మణులకు గ్రహణం పట్టిందని అన్నారు. ఇప్పుడైనా మేలుకొని రాజకీయాలను చేపట్టి మన సంఖ్యకు అణుగుణంగా క్రిందిస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సీట్లు సంపాదించుకోనిదే మనుగడలేదన్నారు. స్వాతంత్ర్య సమరంలో సుఖంలేదు. పదవులు లేవు. అయినప్పటికీ ఉద్యమాలలో పోటీపడి బ్రాహ్మణులు పోరాడారని చొక్కాలిప్పి గుండెలు ఎదురొడ్డి కాల్చుకోండి అని పిలుపునిచ్చింది బ్రాహ్మణులే అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి అధికాలు వచ్చిన తరువాత పరిణామాలు విపరీతమై బ్రాహ్మణులు వెనక్కిపోతున్నారని,ఇకనుంచి ఆ శూన్యాన్ని భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయస్థానం లేనిదే మనుగడలేదని,దీనికి అవసరమైతే భావసారూప్యము మిగిలినవారితో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4శాతం మాత్రమే బ్రాహ్మణులు వున్నారని,దానిని సక్రమంగా ఉపయోగించుకోకపోవడం కూడా మిగిలిన సమీప కులస్థులతో కలిసి 13శాతం వరకు పెంపొందించుకోవచ్చని ఆయన అన్నారు.ముఖ్యంగా తొలినాళ్ళ నుంచి రాజకీయంగా వెనుకబడిఇన బ్రాహ్మణ,వైశ్య,ముస్లీం కులస్థులు ఒకటి కావాల్సి న అవసరం ఉందన్నారు. ఈ విషయంపై తమిళనాడు గవర్నర్ రోశయ్యతో కూడా చర్చించామన్నారు.

## రూ.120కోట్లతో బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు



బ్రాహ్మణుల అభివృదిఢికి ప్రభుత్వ కార్పోరేషన్ ఏర్పాటు చేసిందని అటాగే రూ.120కోట్లతో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ కూడా ఏర్పాటు చేసుకున్నదని కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలో ప్రాథమికంగా ఈ సొసైటీ శ్రీకాకుళం జిల్లాలో మొదలైందని,త్వరలోనే రాష్ట్రమంతా విస్తరించి పేదబ్రాహ్మణులకు రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగాఆ ముందుకు నడిపిస్తామన్నారు. అప్పట్లో కరణాల వ్యవస్థ రద్దుచేయడం వల్ల బ్రాహ్మణులు చితికిపోయారని,బ్రాహ్మణులు పారిశ్రామిక పరంగా ఎదగడంకోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. బ్రాహ్మణ సంఘాలు ఎన్ని ఉన్నా ఇబ్బందిలేదని అందరూ కలిసి పనిచేయాలన్నారు. తిప్పరాజు వెంటక సుబ్బయ్య (టి.వి.యస్.సత్రం) 140ఏళ్ళగా సత్రం సేవలందించడం గొప్ప విషయమని ఆసంస్థను డా॥ ధ్రుపేల్లి అజయ్‌కుమార్ కాపాడుకుంటూవస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం ప్రశంసనీయమన్నారు. బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ చెంగవవల్లి వెంకట్ మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘాలు కలిసిమెలసి పనిచేయాలని ప్రపంచంలోనే జిల్లా బ్రాహ్మణ ఐక్యతకు మంచి పేరుందని,ఇలాగే కొనసాగించాలని అన్నారు. 140ఏళ్ళ టి.వి.యస్.కళ్యాణమండపంను కాపాడుకుంటూ రావడమే కాకుండా,ఏరాజకీయ నాయకుని కళ్ళలో పడకుండా చూడడం కూడా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు డా॥ 7సర్వేపల్లి అజయ్‌కుమార్,దేవాదాయశాఖ ఉప కమీషనర్ యం.పి.సురేష్‌బాబు,ఏ.సి.వేడూరు రవీంద్రరెడ్డి,చార్టెడ్ అకౌంటెంట్ యస్.వి.రావు,యనమండ్ర నాగదేవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ.వై.ఆర్.కృష్ణారావు కోరిక నెరవేరుతుందా?

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ ఛైర్మన్‌గా చార్జి తీసుకున్నప్పటినుండి ఐ.వై.ఆర్ ప్రతి సభలో బ్రాహ్మణులు రాజకీయరంగంలో ఎక్కువ మంది ప్రవేశించాలి తద్వారా చట్టసభల్లో అడుగుపెట్టి,బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరింప చేసుకోవాలని ఆయన కోరుతున్నారు. ఏది మనవారిలో రాజకీయ చైతన్యం.కనీసం 2019నాటి అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో బ్రాహ్మణులు పోటీ చేయాలని కోరుతున్నారు. ఆర్యవైశ్యుల,ముస్లీం సోదరుల మద్దతులో ఒక రాజకీయపార్టీని స్థాపించి తద్వారా మూడుసామాజిక వర్గాల వారు లబ్దిపొందాలని కోరుకుంటున్నారు.అయితే ఆర్యవైశ్యుల్లో ధనిక వర్గీయులు వున్నారు,వాసవీసేవా సంస్థ,అవో.పా వంటి సంస్థలు సమర్థవంతంగా పనిచేస్తున్నందువలన వారి సామాజిక వర్గంలోని బీదలు మధ్యతరగతి స్థాయికి ఎదిగిపోయారు. ఇక ముస్లీముల విషయంలో మైనార్టీ విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లు వున్నాయి. ఏదినైనా (ఒక వృత్తి అనేది కాక) వారు పనిచేసుకపోతూ జీవనంలో స్థాయిని పెంచుకుంటున్నారు.ఇక మిగిలింది బ్రాహ్మణులే! వీరిలో డబ్బున్నవాడికి ధైర్యముండదు.ధైర్యమున్నవాడికి డబ్బు వుండదు.పోనీ ఎవరైనా ముందుకు వస్తే వారిని వెనుకకు లాగడగానికి వారి బంధువర్గం,మిత్రబృందం వుండనే వున్నారు.ఒకమనవారు రాజకీయంగా ఎలా ఎదుగుతాం? ఇక మీరే చెప్పండి మహాశయా!

# దేవాలయాలలో చేయకూడని పనులు వరాహపురాణంలో వెల్లడించారు,



వరాహపురాణంలో ఆలయంలో **చేయకూడని 32 కార్యములు** తెలుపబడినవి–

**1.**ఏదైనా వాహనమును ఎక్కి పాదుకలను ధరించి ఆలయములకు వెళ్ళుట.
**2.**ఉత్సవం జరుగుచున్నచో సేవించక తిరిగి వచ్చుట.
**3.**భగవంతునికి నమస్కరించకుండుట.
**4.**ఒకచేతితో నమస్కరించుట.
**5.**భగవంతుని ఎదుట ఆత్మ ప్రదక్షిణను చేయుట.
**6.**ఎంగిలి చేతితో,అసౌచముతో నమస్కరించుట.
**7.**భగవంతునికి ఎదురుగా వీపుకు,మోకాళ్ళకు బట్టచుట్టుకుని ఊగుచూ కూర్చుండుట.
**8.**ఆలయంలో భగవంతుని ఎదుట పడుకొనుట.
**9.**భగవంతుని ఎదురు మండసంలో విస్తరి పరుచుకుని భుజించుట.
**10.**ఆలయమున లౌకిక విషయముల గురించి ఒకరితో నొకరు మాట్లాడుకొనుట.
**11.**గట్టిగా, అనవసరముగా మాట్లాడుట.
**12.**లౌకిక విషయాలపై ప్రసంగములు చేయుట.
**13.**గట్టిగా ఏడ్చుట.
**14.**ఒకరితో నొకరు పోట్లాడుట.
**15.**నిగ్రహం కోల్పోయి ప్రక్కవారిని బెదిరించటం వంటి దాష్టిక చేష్టలు చేయుట.
**16.**ఒకరికి మీకు ఉపకారం చేస్తానని ప్రతిజ్ఞ చేయుట.
17.స్త్రీలతో భావగర్భితంగా పరిహాసమాడుట.
**18.**ఆడరాని మాటలు మాట్లాడుట.
**19.**అపానవాయువు విడుచుట.
**20.**కంబలి,శాలువ మొదలగు వానితో శరీరము అంతా కప్పుకొనుట.
**21.**దైవ సన్నిధిలో ఇతరులను నిందించుట.
**22.**ఇతరులను పొగుడుట.
**23.**శక్తి వున్నా భగవంతునికి అల్పముగా సమర్పించుట.
**24.**భగవంతునికి నైవేధ్యం సమర్పించకుండా,ఆ పదార్ధములు సన్నిధిలో కూర్చుని భుజించుట.
**25.**ఆయా సమయాలలో ఇంటిలో గానీ,తోటలో గానీ పండిన పండ్లను,కూరలను,పూసిన పూలలను భగవంతునికి సమర్పించ కుండా తాను ఉపయోగించుకొనుట.
**26.తాము ఉపయోగించగా, మిగిలిన** పుష్పాలను,ఫలాలను పెరుమాళ్ళకు ఉపయోగించుట.
**27**.భగవంతుని వైపు వీపు పెట్టి కూర్చునుట.
**28.**దైవసన్నిధిలో ఎదుట ఇతరులకు నమస్కరించుట.
**29.**తన ఆచార్యుల ప్రసంగం వచ్చినపుడు వారిని ప్రశంసించకుండుట.
**30.**ఎట్టి సందర్భములలో అయిననూ తనని తాను పొగడు కుండుట.
**31.**భగవంతుని నిందించుట.
**32.**కాళ్ళు జాపుకుని కూర్చుండుట.

**ఈ తప్పులను దేవాలయాల్లో చేసినచో సంపాదించుకున్న పుణ్యం హరించుకుని పోతుందని వరాహపురాణంలో చెప్పబడి వున్నది.**

## వ్యక్తిత్వ వికాసం

# ఆత్మవిశ్వాసం

నమ్మకం అత్యంత ప్రభావశీలమైన మానసిక శక్తి. నమ్మకం అనేది లేకుండా మనిషి జీవితం నుంచి ఏదైన నేర్చుకోగలడా అంటే లేదనే చెప్పవచ్చు. మనిషికి ఉండే నమ్మకాల మూలాలన్నీ అతడి మెదడులోనే వుంటాయి. ఒక వ్యవస్థలో అక్కడ నిర్మితమై వుండేవన్నీ,అతడి అన్ని ప్రాపంచిక,వ్యక్తిగత వ్యవహారాల్లో,ఆధ్యాత్మికసాధనలో నిర్ణయాత్మకమైన పాత్ర పోషిస్తాయి. అతడి కాళ్ళకు బలమిచ్చి ఆశించిన లక్ష్యాల దిశగా నడిపించగల శక్తి ఆ నమ్మకాల నాణ్యతనుంచే అతడికి లభిస్తుంది. భూమి చదునుగా వుంటుందని,సూర్యుడు భూమిచుట్టూ తిరుగుతాడన్న ఒకప్పటి తన నమ్మకం నిజం కాదని మనిషి తెలుసుకున్నాక,నమ్మకాలకు శాస్త్రీయ దృక్పథం యిచ్చే కొత్తశకం ప్రారంభమయ్యింది. పాచిపట్టి నిల్వవున్న నీరు తాగేందుకు పనికిరాదు. కాలం చెల్లిన నమ్మకాలన్నీ అటువంటివే. కొత్తనమ్మకాలు బహిర్గతమైనప్పుడల్లా ప్రపంచం అనూహ్యమైన మార్పులు చూసింది.ఋషుల ప్రవర్తనకు దర్పణం పట్టేవి వారి నమ్మకాలే. ప్రతికూల పరిస్థితులలో మనుషులు చూపగల మొక్కవోని మనోధైర్యం,ప్రలోభాల వలల్లో చిక్కకుండా కనపరచగల స్వయం నియంత్రణ,అవమాన గాయాల్ని ఆనందంగా భరించడం విభేదిస్తున్నవారితోను విజ్ఞతతో వ్యవహరించడం . . .సమున్నతంగా నిలబెడతాయి.మనిషికి తనమీద తనకో నమ్మకం బలపడితేనే ఇవన్నీ సాధ్యం.**అటువంటి బలమే ఆత్మవిశ్వాసం.** అది మనిషిలో పట్టుదల పెంచుతుంది. అమెరికాకు అధ్యక్షుడు కాకముందు అబ్రహం లింకన్ తన రాజకీయ జీవితంలో పోటీచేసిన ముఖ్యమైన ఎన్నికలన్నింటిలోనూ పరాజయాలే చవిచూసాడు. అయినా అతడవేవి పట్టించుకోలేదు.తల దించుకుని క్రుంగిపోలేదు. ఎప్పటికైనా గెలిచితీరుతానన్న నమ్మకాన్ని విడిచిపెట్టలేదు. చివరికి అదే అతడికి అధ్యక్షపదవిని కట్టబెట్టింది. గాంధీ మహాత్ముడికి అహింస పట్ల నమ్మకం జగద్విదితం. రవి అస్తమించని మహాసామ్రాజ్యపు పునాదులనే అది కుదిపి ఈ దేశానికి స్వరాజ్యం తెచ్చిపెట్టింది. నెపోలియన్ చక్రవర్తి “అసాధ్యం” అనే మాటలను అన్ని శబ్దార్ధకోశాల నుంచి తొలగించమన్నాడు.అది అతడికి తనమీద తనకున్న అంచంచల విశ్వాసంతో వచ్చిన మాట.

దీనులు,బాధార్తులపై ఎపుడూ సేవాభావం వుండాలన్న నమ్మకంతోనే మథర్థెరిసా జీవితాంతం మానవాళికి అవిరళ సేవలు అందించింది. దక్షిణాఫ్రికా దేశానికి శ్వేత జాతీయులు వేసిన జాతి విచక్షణ బంధాలు ఎప్పటికైనా తెలగిపోతాయన్న ధృఢ నమ్మకం 30ఏళ్ళగా జైళ్ళలో మగ్గుతున్నాన్న విషయాన్ని నెల్సెన్ మండేలాకు ఎపుడూ స్ఫురణకు రానీయలేదు. మనుషులే కాదు. . . సృష్టిలోని అన్ని జీవులు ఏదో ఒక నమ్మకంతోనే జీవిస్తూంటాయి.వేకువ కావడానికి సమయం ఇంకావున్నా, చుట్టూ చిమ్మ చీకట్లు అలాగే వుంటున్నా,పక్షుల కిల కిలారావాలు మొదలు పెడతాయి. వెలుగు వస్తుందన్న నమ్మకమే అందుకు కారణం.

ఆత్మవిశ్వాసం ఉన్నవారు తమ వ్యక్తిత్వానికి వారే పునాదులు వేసుకోగలరు.జయాపజయాలు రెండింటినీ ఒకటిగానే స్వాకరించగల మానసిక స్థితికి చేరుకోగలరు.ఆత్మవిశ్వాసం ఆయుధమైతే శత్రువు ఎంతబలవంతుడైనా అతన్ని ఎదురించవచ్చు.అరిషడ్వర్గాలపై పోరుకు మనిషి పట్టవలసిన ఆయుధం అదే అని వేదాంతులు చెబుతారు.ఆత్మవిశ్వాసం అంతరాత్మకు మేలు కొలుపులాంటిది.అది ఇవ్వగల బలంతో వచ్చే ఆత్మనిష్టతో అతడు నామ,గుణ,రూపాలు లేని అనంత దివ్యత్వాన్ని అవలీలగా చేరుకోగలడు.

---



***<u>త్రిపురాంతక మహాశివరాత్రి విరాళాలు</u>***

| | |
|---|---|
| శ్రీపి.ఆర్.శివప్రసాద్,హైదరాబాద్ | రు.1460/- |
| శ్రీఅయిలావఝ్ఝల రామకృష్ణశాస్త్రి,బద్వేలు | రు.500/- |
| శ్రీకె.వి.యస్.వి.ఆర్.ప్రసాద్‌రావు | రు.700/- |

***గమనిక:*** త్రిపురాంతకం మహాశివరాత్రి సందర్భంగా విరాళాలు రు.500/-లు పైన పంపిన మా పాఠకులకందరికీ డి.టి.డి.సి కొరియర్ / రిజిస్టర్ పోస్టల ద్వారా స్వామి,అమ్మవారు ఫోటోతో ప్రసాదం,విబూది,కుంకుమను పంపాము.కొన్ని కొరియర్‌లో పంపిన అడ్రసు సరిగాలేవని రిటర్ వచ్చాయి. ఇంకా ఎవరికైనా అందకపోతే వెంటనే సెల్:9966250595కు మెసేజ్ (వీచిరునామా) పంపండి. మా రికార్డులను పరిశీలించి పంపగలము.

***పాఠకులకు మరో గమనిక:*** ఇప్పటి వరకు మా కార్యాలయానికి “త్రిపురాంతకం మహాశివరాత్రి అన్నదానానికోసం పంపిన విరాళాల పుస్తకాలు ఇంకా పంపనివారు దయవుంచి వెంటనే పంపగలరు.ఆడిట్‌కోసం ఈ రశీదు పుస్తకాలు కావాలి.

# గోదావరి పుష్కరముల అంత్యము- కృష్ణాపుష్కరాల ప్రారంభకాలము:-

ఈ సంవత్సర కృష్ణాపుష్కరముల ప్రారంభానికి ముందుగా గోదావరి నదికి అంత్య పుష్కరాలు వచ్చును.


శ్రీదుర్ముఖి నామ సంవత్సర ఆషాఢ బహుళ ఆదివారము 31-7-2016 నుండి శ్రీదుర్ముఖి నామ సంవత్సర శ్రావణ శుద్ధ అష్టమి గురువారం 11-8-2016వరకు గోదావరి నదికి అంత్య పుష్కరములు.

శ్రీదుర్ముఖి నామ సంవత్సర శ్రావణం శుద్ధ నవమి శుక్రవారం 12-8-2016 నుండి శ్రీదుర్ముఖి నామ సంవత్సరం బహుళ షష్ఠి మంగళవారం 23-8-2016 వరకు కృష్ణాపుష్కరములు .

## ఇంద్రకీలాద్రిపై 50అడుగుల శ్రీఆదిశంకరాచార్యుల విగ్రహం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విజయవాడ ఇంద్రకీలాద్రిపై 50అడుగుల శ్రీఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.హిందూమతం ఉద్ధరణకోసం భారతదేశం నలుమూలలా నాలుగు పీఠాలు ఏర్పాటు చేసిన శ్రీఆదిశంకరుల విగ్రహాన్ని ఏర్పాటును ఆస్తికులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాజ్యాంగ నిర్మాతల్లో ఒకరైన డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగుల ఎత్తులో నిర్మిస్తామని, నందమూరి తారకరామారావు విగ్రహాన్ని అమరావతిలో 115.5అడుగుల ఎత్తునిర్మిస్తామని చంద్రబాబు ప్రకటించారు. అంటే శ్రీఆదిశంకరులు వారికంటే తక్కువ వాడనా? తక్కువ అడుగులలో నిర్మాస్తామన్నారు. ప్రభుత్వ పాలకులే ఈ విషయం నిర్ణయించు కోవాలి.ఆదే ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక గ్రంథ భాండాగారం ఏర్పాటు చేస్తామని కూడా ప్రభుత్వం ప్రకటించింది ఇది ఎంతవరకు చేయగలరో చూడాలి.



సాయిబాబా విషయంలో జ్యోతిపీఠ,ద్వారకాపీఠ, శృంగేరి జగద్గురువులు సందేశముతోనే నిర్భయంగా ప్రచారము చేయమని పంపా ఆశ్రమ నిర్వాహకులు శ్రీగోవిందానంద సరస్వతిని ఆశీర్వదించారు.


# ఆత్మీయ హితకారణి సమాజము

**14-1-204,చిత్రపురికాలనీ, కాజాగూడా,హైదరాబాద్-5000104.సెల్: 9849643420.**

*త్వరలో రాబోవు గోదావరి అంత్య పుష్కరములలోను,కృష్ణా పుష్కరాలలోను*

*పిండ ప్రదానములు,అన్నశ్రాద్ధములు నిర్వహించువారికి సవినయ విన్నపము !*

**ఆత్మీయ ఆస్తిక మహాశయులందరికి నమస్కారం! ఈ2016వ సంవత్సరంలో జులై 31వతేదీ నుండి ఆగష్టు 11వ తేదీ వరకు గోదావరి నదికి అంత్యపుష్కరములు.ఆగష్టు 12వ తేదీ నుండి 23వతేదీవరకు కృష్ణానదికి పుష్కరములు వచ్చుచున్నవి.** ఈ సందర్భములను పురస్కరించుకుని దేశభక్తి,దైవభక్తి,పితృభక్తి,సమాజసేవ ప్రధాన లక్ష్యములుగా గల **ఆత్మీయ హితకారిణి సమాజం** గోదావరి అంత్య పుష్కరములకు కొవ్వూరు లోను, కృష్ణాపుష్కర ములకు విజయవాడ, వేదాద్రి పుణ్యక్షేత్రములలోను పిండప్రదానములు,తీర్థవిధులు, అన్నశ్రాద్ధములు నిర్వహించు కొనువారి సౌకర్యార్థం బ్రాహ్మణుల ఏర్పాటు,పూజాసామాగ్రి సరఫరా,వసతి, భోజన సౌకర్యములు ఏర్పాటు చేయ సంకల్పించినది. **ముందుగా సంప్రదించినవారికి మాత్రమే ఈ ఏర్పాట్లు చేయగలము.** కాబట్టి అవసరమైన వారు ప్రతిరోజూ సాయంకాలం గం॥6-8గం॥లమధ్య సంప్రదించి, మాసేవలు వినియోగించుకోవలసిందిగా సవిన యంగా కోరుతున్నాము.

**ముఖ్యగమనికలు:-1.పితృకార్యక్రమము నిర్వహించుటకు పిల్లలు,జ్ఞాతులు అందుబాటులో లేనివారికి మేమే కర్తను ఏర్పాటు చేయగలము.2.ఆత్మీయ హితకారిణి సమాజము అపర కర్మలు మరియు ఇతర పితృకార్యక్రమములు నిర్వహించుకొనువారి సౌకర్యార్థం కొవ్వూరులో గోదావరి తీరంలో ఏర్పాటు చేసిన ధార్మిక భవన సేవలు దేశంలోని ఏ ప్రాంతం వారైనా ఉపయోగించుకో వచ్చును. ఇతర వివరముల కొరకు -**

**యస్.యస్.వాజ్‌పాయ్,**యం.ఏ., వ్యవస్థాపకులు, ఆత్మీయ హితకారిణి సమాజం,సెల్:

# విప్రోత్సవంలో విప్రులేరి?

విజయవాడలో మేనెల 22వతేదీన అఖిల భారత బ్రాహ్మణ్ ఫెడరేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య సంయుక్తంగా "విప్రోత్సవం"ను శ్రీఘంటసాల వెంకటేశ్వర సంగీత కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సభలో విప్రులు పదుల సంఖ్యలోనే హాజరయ్యారు. బహుశా నిర్వాహకులు బ్రాహ్మణులందరూ కూడా విప్రులే కదా! అని భావించివుండవచ్చు. అందుకే వృత్తిరీత్యా విప్రులైన వారు ఎక్కువ సంఖ్యలో హాజరుకాలేదు. వారి అధ్యక్షుడిని కూడా సభ ముగింపుకు ముందు ప్రసంగించవున్నారు. ఆయన విప్రుల సమస్యలను సభలో ఏకరువు పెట్టారు. మీవెంట మేమున్నాం అన్న భరోసా సమావేశం ఇవ్వలేకపోయింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన విశాఖ స్వరూపానందేంద్రస్వామి వారు విప్రులస్థితి గతులమీద,దేవాలయ స్థితి గతులపై మాట్లాడారు. "విప్రోత్సవం" నిజంగా జరుపదలిస్తే 23జిల్లాల్లోని విప్రులను మాత్రమే సమన్వయపరచి వారి కష్టనష్టాలను,స్థితిగతులపై అధ్యయనం చేసి ఒక నివేదికను తయారుచేసి ఆ నివేదికను రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు,ప్రస్తుత దేవాదాయశాఖామాత్యులు మాణిక్యాలరావుకు అందజేసి అర్చకులకు కార్మికులకు,కర్షకులకు ఇచ్చే (లేబర్ చట్టం ప్రకారమైనా) నెలసరి జీతం అందించేందుకు  కృషి చేయవలసి  వుంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ నోట్లో నాలుగు మెతుకులు వెళ్ళని అనేకమంది అర్చకులు వున్నారు. అర్చకులకు,పురోహితులకు పెళ్ళిళ్ళు కావడం చాలా కష్టంగా వుంది. ఇది ప్రధాన సమస్యగా వుంది దీన్ని గురించి సభలో ఒక్కరూ ప్రస్తావించకపోవడం శోచనీయం. వంశపారంపర్యంగా శిధిలావస్థలో వున్న దేవాలయాలను అంటిపెట్టుకొని చాలామంది అర్చకులు ఇప్పటికీ తమ పూర్వీకుల ఇచ్చిన ఆచారం,సాంప్రదాయంగా భావిస్తూ,దూపదీప నైవేద్యాలకు కూడా నోచుకోని దేవాలయాలు వున్నాయి. దేవాదాయశాఖ ఆధీనంలో వున్న దేవాలయంలో పనిచేసే అటెండరు,స్వీపరుకు అభించే వేతనం అర్చకులకు లభించడంలేదు. దీన్ని సినిమాలలో చూపితే కంట తడిపెడ్తాం. అదే మనముందు మన గ్రామంలో జరుగుతుంటే పట్టించుకోని పరిస్థితి. ఇదే మన దౌర్భాగ్యం.


చంద్రబాబుకు నివేదిక ఇచ్చినా స్పంధిస్తే బ్రాహ్మణులందరూ రోడ్డెక్కి ఐక్యంగా పోరాడాలి. సభలు,సమావేశాలు పెట్టి ఉపన్యాసాలు దంచికొట్టి ఆనక తమకు పట్టనట్లు వ్యవహరించబట్టే ఈ వ్యవస్థలో బ్రాహ్మణుని స్థితి గతులు మారలేదు. నాయకునిగా ఎదుగుదామని ప్రతివారికి కోరికే. ఎలాంటి వాడు నాయకుడవుతాడో వాటికై కనీసం బ్రాహ్మణ కార్పోరేషన్ శిక్షణ ఇవ్వాలి. ప్రతి పార్టీ తమ కార్యకర్తలకు శిక్షణ ఇస్తుంది. అలాగే చాలామంది కులసంఘాలవారు ముఖ్యంగా ఆర్యవైశ్యులు సైతం పలుచోట్ల నాయకత్వ లక్షనాలపై శిక్షణ ఇస్తుంది. ఆ లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారే నాయకుడవుతాడు. ఆ శిక్షణలో అతని సత్తాతెలుస్తుంది. వందమందిలో 10శాతంమంది లోపే నాయకులుగా ఎదుగుతారు. అలాకాదు ఒక సంఘం పెట్టి నేను అధ్యక్షుడిని,నీవు కార్యదర్శివి,ఇలా పదవులు పంచుకుని,లెటర్‌ప్యాడ్‌లకు,విజిటింగ్ కార్డులకు మాత్రమే అంకితమైన సంఘాలు మన బ్రాహ్మణులవి. వారిపెట్టిన సంఘంలో పదవులు రాకపోతే మరోసంఘంపెట్టడం తాను నాయకుడ్నని చెప్పుకోవడమేగానీ,మనజాతికి మనం ఏమి చేస్తున్నామని ఎవరూ ఆలోచించడంలేదు. ఇకనైనా ఆ దిశన మార్గం ఏర్పరుచుకోవాలి. అపుడే మన సమస్యలను మనమే పరిష్కరించుకోగలుగుతాం.

మాతృదేవోభవ.
పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయరు స్వామి వారు తమ తల్లి గారికి పాదాభివందనం చేయుచున్న దృశ్యం.






**బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే "యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!**




# రామాయణంలో రకాలు

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

ఆకాశంలో ఎన్నితారలు ఉన్నాయో,రామాయణ రచనలు అన్నికలవు. వాల్మీకిచే విరచింపబడిన శ్రీమద్‌రామాయణం నేటికి అద్భుత సాహిత్యం. నాలుగు వేదాల సారాన్ని లోకరసవత్తర గ్రంథముగా పలురకాల ప్రాంతాల సమాహారంగా ఏ పాత్రలు ఎంత అవసరమో,అంతవరకే పాత్ర ప్రాధాన్యతను బట్టి ప్రాత రచనలు అనుసంధానం చేసుకుంటూ రచింపబడిన మహత్తర పౌరాణికాంశము 'రామాయణం'.,, ఇది వివిధ ప్రాంత భాషావర్ణాలతో సంబంధం లేకుండా సార్వజనీనస విషయమై వర్థిల్లుచున్నది. భారతదేశ భాషలలోనే గాక యావత్ ప్రపంచంలోని దేశాలతో కూడా ప్రదర్శిమగు సాహిత్యం. పండిత పామరుల రంజితము. భక్తి,జ్ఞాన,యోగ విషయాలు లౌకిక విషయాలకు ఆధరువు అయినది.

రామాయణం ఋగ్వేద కాలంలోనే ఉన్నట్లుగాను, అంతకు పూర్వం సీతాచరితం,పౌలస్య(రావణ వధ)అనే నామాలతో చతుర్విద పురుషార్ధముల సంహితముగా పలు ప్రాంతాల సన్నిధానముగా సంస్కృతభాషలో శ్లోక రూపములో కలదు. ఆ తర్వాత వివవిధ భాషలల్లోని పండితుల ప్రకర్షబట్టి రక రకాలుగా రచింపబడడెను.తెలుగు భాషలో రంగనాథ రామాయణం(1240),గోన బుద్దారెడ్డి ద్విపద కావ్యంగా 17,2090 ద్విపదులు కలిగి ఉత్తర రామాయణం 5,640 ద్విపదలతో ఆతని కుమారులు కాసవిభుడు,విఠలనాధుడు రచించిరి. భాస్కర రామాయణం దీనిని ఉళక్కి భాస్కరుడు రచించెను.ఈతడు రామాయణం ఆరుకాండలలో రచించెను.

మొల్లరామాయణంతో ద్విపద్య రచనలు రచయిత్రి ఆతుకూరి మొల్ల ఆరు కాండలు 900గద్యపద్యాలతో రచించెను. రఘునాథ రామాయణం తంజాపూరు రఘునాథ్ నాయుడు రచించెను. అచ్చ తెనుగు రామాయణం మహాకవి కూచిమంచి తిమ్మన వ్రాసెను.ఇతనికి **"కవి సార్వభౌమ"** అను బిరుదు కలదు.గోపీనాథ రామాయణం వేంకటగిరి సంస్ధాన కవి గోపీనాధుడనే 19వ శతాబ్దపు కవిచే రచింపబడెను. ఆంధ్రశ్రీ రామాయణం అభినాంధ్రవాల్మీకి జనమంచి శేషాద్రి శర్మగారు రచించెను.ధర్మసార రామాయణం తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రిగారు రచించిరి. శ్రీకృష్ణ రామాయణం శ్రీపాద కృష్ణమూర్తిగారు,సుభద్ర రామాయణం నేరం సుభద్రాయాంబ 2000పద్యాలు,ఆరు కాండలతో రచించెను. సరస్వతీ రామాయణం చేతవోలు సరస్వతీ దేవి గారు,దాసరధి విలాసము కొత్తపల్లి అచ్చయ్య,రామోదయము రంగయ్య కవి, శ్రీమద్రాయణ కల్పవృక్షము కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ,ఉత్తర రామాయణం కంకటి పానరాజు,నిర్వచనోత్తర రామాయణం తిక్కన,ఉపాఖ్య రామాయణం చంపు రామయణ,ఆనంద రామాయణం, ఆథ్యాత్మిక రామాయణంను పలురీతుల్లో గలదు. కన్నడ, తమిళ,హిందీ భాషలలో కూడా రచించబడెను. ఆయా భాషలలో గొప్ప కీర్తిని పొందాయి. ఆచార్య వింజాల పద్మనాభస్వామి శ్రీనివాస శిరోమణి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు,గోరఖ్‌పూర్ రామాయణాలు,కేతబ్రోలు రామబ్రహ్మం,ఉషశ్రీ వంటి ప్రముఖులు ఎందరో రామాయణ సాహిత్యం రచించి,ఎంతో సాహిత్యాన్ని మరింత సుసంపన్నం కావించిరి.

మిగతా వచ్చే సంచికలో. . .

## అభినందన మందారాలు!

"కంటిని నేడు నేను ఓరుగంటిని
మనమంతా వింటిమి వారి సేవా నిఘంటిని,
జనమంతా అంటిరి వారు తెలుగింటి వెలుగని
జగమంతా చాటించిరి తనకి హద్దు మింటియని

వార్త సుమసేవాసన జనవనమంతా వీచింది
పాఠక మనసంతా నవ పరిమళాలు చిందినది
వెన్నకన్నా మిన్నయైన మన్ననగల మనసుమీది
పెన్నిధి వలె వున్నావనే అన్న తలుపు నీ
అభిమానులం.

శుభాభివందనలతో..



పాకాల కొండయ్య,
డిప్యూటి కలెక్టర్ వెలుగొండ ప్రాజెక్టు
మార్కాపురం.

(నెలనెలా వెన్నెల ఆధ్వర్యంలో ఓరుగంటి మల్లిక్‌కు జరిగిన అభినందన సభలో పాకాల కొండయ్య రచించి,సభలో చదివి వినిపించిన కవిత ఇది.)

# వెంకగిరిలో శ్రీజగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు

వార్తలు



సన్మాన గ్రహీతలు
శెట్టిపల్లి రాంమోహన్ గారు,
సుంకర రవి కుమార్ గారు



గాత్ర కచ్చేరి చేస్తున్న
వి.వి.యస్.వినోద్ కుమార్ గారు

వెంకటగిరి శంకరమఠంకు 1913 సం॥లో వ్యవస్థాపితమై నేటికి 104వ జయంతి జరుపుకున్నది. మేనెల 7వతేదీ నుండి 11వతేదీ వరకు ఐదు రోజులపాటు జయప్రదంంగా జరిగింది. ప్రతిరోజూ ఉదయం జే.వి.యస్‌శాస్త్రి ఆధ్వర్యంలో వేదపండితుల సహకారంతో మహన్యాసపూర్వక ఉపనిషత్ సహిత రుద్రాభిషేకాలు జరిగాయి. సాయంత్రం వీనుల విందుగా రామసంకీర్తన తదుపరి శ్రీఆదిశంకరుల ప్రచురిత వాంగ్మయము, షంన్మత స్థాపన,సనాతధర్మ పునరధరణ,అద్వైతస్థాపన,తదుపరి ఆధునిక కార్పరేట్ విద్యవలన మనం కోల్పోతున్న విధానము, సదాచారాలు,శాస్త్రపరిశోధన వంటి విషయాలను వివరిస్తూ డా॥శ్రీహరి ఆచార్య రావినూతల శివనారాయణ,డా॥ అన్నలూరి బాలాజీ రవికుమార్ వరుసగా 7నుండి 9వరకు ప్రవచనం చేశారు. 9వతేదీ శెట్టిపల్లి రామ్మోహన్ గత 25సంవత్సరాల్గాసత్యసేవాసమితి,ఇతర అధ్యాత్మిక కేంద్రాలలో,భక్తుల గృహాలలో వీనులవిందుగా నామసంకీర్తన నిర్వహిస్తున్నవీరు, అంతేగాక యస్.వి.టి.టి.డి ఛానల్‌లో భజగోవిందం కార్యక్రమంలో సంకీర్తనం చేస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్న వీరికి శంకరమఠం నిర్వాహకులు **"నామసంకీర్తనాచార్య"** విశిష్టనామంతో మిత్రులు,హితులు,ఆత్మీయుల మధ్యఘనంగా సత్కరించారు. ప్రణతి స్వచ్ఛంధసేవాసమితి వ్యవస్థాపకులు సుంకర రవిని శంకరమఠంవారు ఘనంగా సత్కరించారు. 11వతేదీన వెంకటగిరి శంకరమఠం ఆలయ విద్యాంసులు,టి.టి.డి.ఆస్థాన విద్యాంసులు,గరిమెళ్ళబాలక్రిష్ణప్రసాద్ శిష్యులు విద్వావన్ వి.వి.యస్.వినోద్‌కుమార్ రసవత్తరంగా,ఆహుతలను వీనులవిందుగా గాత్రకచేరి చేశారు.

# ఒంగోలులో44వ వార్షిక ప్రకాశంజిల్లా వేదస్మార్త ప్రవర్తక విద్వత్ పరీక్షాపరిషత్,

ఈ పరిషత్‌వారు మార్టూరు మండలం రాజుగారి పాలెంలో ఉప్పలపాటి తిరుపతిరాజు అరుణకుమారి దంపతులు గ్రామస్తుల సహకారంతో శంకరజయంతిరోజు మొదలిడి అనగా8,9,10మే 2016లలో గ్రామ శివాలయంలో జరిగినది. బ్రహ్మశ్రీ వంగల రామమూర్తి ఘనాపాఠి వేదవిద్యార్ధులకు పరీక్షలు నిర్వహించారు.నిత్యము శ్రీస్వామివారికి అభిషేకము,అమ్మవారికి కుంకుమ పూజలు గ్రామస్తులు నిర్వహించారు. శ్రీగుళ్ళాపల్లి వేంకట కృష్ణయ్య గోదావరి జిల్లాలోని న్యాయాధీశులు వేదపండితులను సత్కరించిరి. అధ్యక్షులు నేలభోట్ల సత్యనారాయణశాస్త్రి ,కార్యదర్శి నేటబొట్ల సదాశివశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



మేనెల 20వతేదీ నుండి 22వతేదీ వరకు శ్రీకంచి కామకోటి పీఠం,( శ్రీమఠం) కాంచీపురంలో జగద్గురు శ్రీచంద్రశేఖర మహాస్వామి 125వ జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మూడురోజులపాటు జరిగిన కర్ణాటక సంగీత కార్యక్రమాలు శ్రోతలను విశేషంగా అలరించాయి.

## ఆగష్టులో శతాధిక కవిసమ్మేళనం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలోని దూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఆగష్టులో రాష్ట్రస్థాయి శతాధిక కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు వేదిక ఆధ్యక్షులు లగడపాటి భాస్కర్ తెలిపారు. ఔత్సాహికులైన కవులు,రచయితలు స్వీయపద్య, వచన కవితలతో కవి సమ్మేళనలో పాల్గొన వచ్చునని తెలిపారు.ముందస్తుగా పేర్లు నమోదు చేసుకున్నవారికి అవకాశం వుంటుందని, జులై 10లోపుపేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఇతర వివరాలకు: 9491312555,9441776537 లను సంప్రదించవచ్చు.

## చాగంటి చార్జితీసుకున్నారా?



ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని ఉగాది పర్వదిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అయితే చాగంటివారు చార్జి తీసుకున్నట్లు ఎక్కడా సమాచారం లేదు.

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావందన పుస్తకమును ఉచితంగా పంపబడును.**

# వేద పరిరక్షణ - మనకర్తవ్యం !



ఒకసారి చెన్నపూరిలో కంచి స్వామివారికి కనకాభిషేకం జరిగింది.భక్తుల కోరికమేరకు ఆయన కంచి నుండి చెన్నైయ్‌కు ఒక దేవస్థాన కుంబాభిషేకానికి వచ్చేశాడు. అపుడు ఆయన వచ్చిన కార్యం గురించి ఇచ్చిన అనుగ్రహభాషణం సంగ్రహంగా –

"నేను ఒక పల్లెటూరిలో హాయిగా నా పూజలు,జపాలు,ధ్యానాలు చేసుకుంటూ మఠం నడుపుకుంటూ వున్నాను. నేను ఇక్కడకు మీరిచ్చే కానుకల కోసమో,కనకంతో అభిషేకం మీద మక్కువతోనో రాలేదు. చిన్న మఠం నడుపుకోవడానికి నాకు పల్లెటూరిలో వచ్చే విరాళాలు చాలును. మీ అందరి సంతోషంకోసం నన్ను పిలిచారు. కానీ,దీనితోపాటు నా వ్యాపారం కూడా కొంత వుంది. అందుకు రాక తప్పలేదు.


వేదం,దాని అనుష్ఠానం అడుగంటుతుంది. దాని ప్రాముఖ్యత తెలియజేయడానికి అటువైపు బ్రాహ్మణులను ఉద్యుక్తులను చేయాలని నా కర్తవ్యం. ఆరిపోతున్న ఈ దీపాన్ని పునరుద్ధరించాలని నా తాపత్రయం. ఇటువంటి మహానగరాల్లో నామాటలు వినడానికి వేలల్లో,లక్షల్లో వచ్చారు. ఏ ఒక్కడూ, ఏ పది మందో నామాట విని ఆచరించినా నా కార్యం సఫలీకృతమవుతుంది. నాలుగు తీపి మాటలు చెప్పడానికి కాదు నేను వచ్చింది. ఏదైనా సరైనమార్గ తెలియజేసి పాటించగలిగేలా చేయాలని వచ్చాను. దీనివలన మీలో చాలామందికి మనస్తాపం కలిగించిన వాడనవ్వవచ్చు. మీలో ఎందరో బ్రాహ్మణులు మీ వైదిక విధులను వదిలివేసి,ఆధునిక జీవన సరళికి అలవాటు పడ్డారు. కానీ మీరు ఈ విజ్ఞానాన్ని చూస్తూ వదులుకోవడాన్ని నేను హర్షించను.మీ పిల్లలకు 8వ ఏట నుండి 18 ఏళ్ళు వచ్చేంత వరకు రోజుకో గంట వేదం నేర్పించండి. వాటి ప్రయోగం నేర్పించండి. అదే నాకు నిజమైన కనకాభిషేకం.ఎక్కడో విదేశాలలో ఒక యూనివర్సిటీలో మంచి కోర్సు ఉందంటే మీరు వెనకాడక శ్రమకోర్చి వెళ్ళి నేర్చుకుంటున్నారు.వేదాభ్యాసం శ్రమతో వ్యవహారం అని వదలవద్దు. అది శ్రమ అయినా దాని వలన మీకు కలిగే శ్రేయస్సు అపారం. ఎందరో విదేశీయులు మన వేదాంతాన్ని,వేదసారాన్ని తెలుసుకోవడం కోసం మనదేశాన్ని ఆశ్రయిస్తున్నారు. మనమే మన వేదాన్ని అపహాస్యం చేసుకోవడం ఎంతవరకు సబబో ఆలోచించండి. వేదం ప్రపంచశాంతికి ఉద్దేశించబడింది. మనది వేద భూమి. కలిలో కల్కి అవతరించబోయేది దక్షిణ దేశంలో ఒక సనాతన బ్రాహ్మణుని ఇంటిలోనే .ఎవరైతే వేద మత దూషణ,ఖండన చేస్తారో వారిని అంతమొందిస్తాడు.నేడు సంఘంలో కట్టుబాట్లు లేకుండా పోయాయి. విచ్చలవిడితనం ఎక్కువైపోయింది. ఈ కట్టుబాట్లు మనిషిని దిద్దడానికే కానీ అతడిని ఇబ్బంది పెట్టడానికి కాదు.

ఆదిశంకరులు ఆయన దేహత్యాగం చేసే ముందు అందరినీ ఉద్దేశించి ఆయన బోధనా సారాంశంగా ఐదు శ్లోకాలను చెప్పారు.అందులో మొదటిది –**"వేదం నిత్యం అధియతం"** ఇపుడు నాకర్తవ్యం కూడా అదే.అన్ని చోట్లకు వెళ్ళి వాళ్ళకు ఇదే ఉపదేశిస్తున్నాను.ఇన్ని వేలమందిలో కనీసం ఒక పదుగురైనా నామీద గౌరవంతో నేను చెప్పినట్లు చేయకపోతారా అని,పట్టణీకరణ వలన ఎన్నో సదుపాయాలు వచ్చినా,వాటితో వాటితో ఎన్నో అనర్థాలు కూడా వచ్చాయి. స్వధర్మాన్ని నిరసిస్తున్నారు. మీరు కొద్దిగానైనా పూర్వపు పద్ధతులను అనుసరిస్తారంటేనే నేను మరలా వస్తాను.ఒక ఉద్యోగం చేస్తున్న ఒక లాయరు ఒకవిధమైన వస్త్రధారణతో ఉండట్లేదా? అలాగే ఒక ప్యూను.అలాగే బ్రాహ్మణుడు కూడా పంచెకచ్చ,శిఖ వుంచుకోవాలి. ఇప్పటికే ఎన్నో ఇబ్బందుల్లో వున్నారు. నేను వచ్చి మళ్ళీ మీ లోపాలను గుర్తుచేయాలా? మీ మనోల్లాసానికి కచేరీలు చేసేవారు ఎందరో ఉన్నారు. నేను ఇక్కడకు కచేరి చేయడానికి రాలేదు. ధర్మం ప్రబోధించడానికి వచ్చాను.నేను ఎవరిమీదా అజమాయిషీ చేయగోరట్లేదు. మీ చెవులు కొంత సమయం నాకు కేటాయించమని కోరుతున్నాను.ఇప్పటికే ఎంతో నష్టపోయాం. ఇంకా పోయినదానిని గురించి శోకించడం కన్నా,మిగిలి వున్న కొద్దిపాటి సంస్కారాన్ని ఉద్ధరించాలి. పురాతనమైనది,అంతా గొప్ప అని చెప్పను. అలాగని నవ్యమైనది అంతా రోత అని చెప్పను. అన్నిటిలో మంచిని గ్రహించాలి. భక్తి,జ్ఞానం,సంస్కారం గురించి కొంత చెప్పాను.కానీ ఇవన్నీ ఒక విత్తునుండే వచ్చినవే.అదే వేదం,వేద సంస్కారం.సనాతన ధర్మం.దాన్ని వదిలి మిగతావాటిని పట్టుకున్నా లాభంలేదు.

ప్రతి బ్రాహ్మణుడు వేదం నేర్చుకోవాలి. తన కుమారుడికి వేదం నేర్పాలి. ఇది చేయలేకపోయినా,వేద ఘోష ఆగకుండా వేదాభ్యాసం చేసేవారిని ప్రోత్సహించాలి.అవి పోషణకోసం ఎదురు చూస్తున్నాయి. వేదం నేర్పేవారికి ,నేర్చుకొనేవారికి సరైన ఆర్థిక చేయూత నివ్వాలి. ఇంకా వేదపాఠశాలలు నెలకొల్పాలి.సరైన విధానంలో పరీక్షలు జరగాలి. చదువుకునే టప్పుడు ఉత్తీర్ణత అయ్యేక వారికి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాలి.కొన్ని ట్రస్టులు మొదాలయ్యాయి. మీరు నేరుగా చేయలేకపోతే వీరిద్వారా ప్రోత్సహించండి. ప్రతి ఒక్కరూ నా కోసం ప్రతినెలలో నీ జన్మ నక్షత్రంలో ఒక రూపాయి కిడ్డీ బ్యాంకులో వేయండి.(ఇపుడు మనం వందగా అన్వయించుకోవచ్చు) సంవత్సరానికి ఇది రూ. 12/–లు(మనం రూ. 1200/–లు అనుకుందాం) దాన్ని వేద పరిరక్షణ నిధికి జమ చేయండి. మీరు నాకు స్వయంగా ఇస్తున్నారనుకోండి. తప్పేమీ లేదు. నేను అడుగుతున్నాను కదా! మీకు మఠం నుండి ఆశీర్వచనాలు,ప్రసాదాలు అందుతాయి. నేను మీకు విధించిన టాక్స్ లేదా సుంకం అనుకోండి. వేదపరిరక్షణ మన అందరి కర్తవ్యం. భావితరాలకు మనం అందివ్వబోయే గొప్పవరం.ఈ పరిరక్షణకు ఈ కొద్దిమంది ఎలా సరిపోతారనుకోకండి ఊరు మొత్తానికి విద్యుత్ ఉత్పత్తిచేసే కేంద్రంలో నాలుగు గంటలు నుంచి ఐదుగంటలు పనిచేస్తే ఊర్లో లక్షలమందికి విద్యుత్ వస్తున్నట్లు ఈ బ్రాహ్మణులు జనాభాలో కొద్దిపాటివున్నా వారు వేదగానం చేస్తేచాలు. కోట్లానుకోట్ల జనాలు చల్లగా వుంటారు. వారిని ప్రశాంతంగా చూసుకోవలసిన బాధ్యత నీది,నాది,మనందరిది. **–శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరసరస్వతి వారి అనుగ్రహభాష్యం నుంచి.**

**దేనిగురించి అతిగా ఆశలు పెట్టుకోకండి,అది నీ ఆనందాన్ని పూర్తిగా హరించివేస్తుంది.**


# బ్రహ్మశ్రీ తెలకపల్లివారు ఇక లేరు



*యజ్ఞోపవీతం పత్రికకు శ్రేయోభిలాషులు,వ్యక్తిగతంగా అత్యంత ఆత్మీయులు,సమాజహితంకోరే వ్యక్తి,మంత్ర, జ్యోతిష,వాస్తు,తర్కశాస్త్రాలలో మంచి పట్టువున్న మహనీయుడు బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ ఇకలేరని తెలుపుటకు చాలా విచారిస్తున్నాము. వీరు మన "యజ్ఞోపవీతం" పత్రికకు సుమారు దశాబ్దకాలంగా "ధర్మసందేహాలకు సమాధానాలు"అన్న శీర్షికను నిర్వహించారు. అంతేకాదు యజ్ఞోపవీతం పాఠకులు అడిగిన ధర్మసందేహాలను అప్పటికప్పుడే సెల్‌ఫోన్‌ద్వారా వారికి సమాధానం ఇచ్చేవారు. "యజ్ఞోపవీతం" పత్రిక సేవలందిస్తూ,తనవంతుగా వారు ఐదువేల రూపాలయలు విరాళమిచ్చి మాకష్టనష్టాల్లో భాగస్వామ్యమైన ఆత్మీయుడు శర్మగారు. వారికి ఉత్తమగతులు లభించాలని మనసారా 'యజ్ఞోపవీతం 'కోరుకుంటుంది.*

హైదరాబాద్ మే,10,ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు,శిరోమణి తెలకపల్లి విశ్వనాథశర్మ (88)అస్తమించారు. ఆయనకు ఇద్దరు కుమారులు,ముగ్గురు కుమార్తెలు.**ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి 1963లో సంస్కృత విభాగంలో ఎం.ఏ., గోల్డుమెడల్ పొందిన తొలివ్యక్తిగా వినతికెక్కిన విశ్వనాథశర్మ హైదరాబాద్‌లోనే ఆంధ్రప్రాచ్యకళాశాలలో సంస్కృత ఉపన్యాసకులుగా పనిచేశారు.** తర్వాత **1965లో మహబూబ్‌నగర్ జిల్లా పాలెం ఓరియంటల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులై, 1983లో పదవీవిరమణ చేశారు.ప్రాకృతం, తెలుగు సంస్కృతం,గ్రీకు సహా ఇతర విదేశీ భాషలపై పట్టువున్న విశ్వనాథశర్మ సంస్కృతాంధ్ర కవితలు అముద్రితంగా వున్నాయి.దూరదర్శన్‌లో కొన్నేళ్ళపాటు విశ్వనాథశర్మ భాషలతోపాటు శివపురాణ కార్యక్రమం వివరించారు.** అవి బాగా ప్రాచుర్యం పొందాయి. సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించడంలో ఘణాపాఠిగా పేరున్న ఆయన ఆయన వ్రాసిన**"పరాశర మాధవీయం" "కాళీదాస జ్యోతిష్యగ్రంథం"**,బహుళ ప్రాచుర్యం పొందాయి. **మైసూరులోని దత్తపీఠాధిపతి శ్రీగణపతి సచ్చితానంద ఆశ్రమములో విశ్వనాథశర్మ దాదాపు ఐదు సంవత్సరాలు సంస్కృతం బోధించారు.** అనేక గ్రంథ శాస్త్రాలను **సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించాలన్న ఆయన తృష్ణ మాజీ డి.జి.పి.అరవిందరావు నెరవేర్చారు.** అరవిందరావు చేయూతతో అనేక సంస్కృత గ్రంథాలను విశ్వనాథశర్మ తెలుగులోకి అనువదించారు. కాశీకృష్ణాచార్యులు,జమ్మలమడక,ఖండవల్లి,దివాకర్ల రాఘవాచారి వంటి పండితులు విశ్వనాథశర్మ ప్రతిభాపాండిత్యాన్ని ప్రశంసించారు. తెలుగు సాహితీ లోకానికి మరుపురాని గ్రంథాలను అందించిన విశ్వనాథశర్మ అస్తమయం సంస్కృతాంధ్ర సాహిత్యానికి తీరనిలోటని ఆయన శిష్యులైన కసిరెడ్డి వెంకటరెడ్డి,గిరిజా మనోహర్‌బాబు,వెల్దండ నిత్యానందరావు,జి.యాదగిరి, మాజీ డి.జి.పి.కె. అరవిందరావు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

***అపర కాళిదాసు:*** **"రేఖామాత్రం సాహస హతి కిల్బిషం"**మానవునుల్లోని మాలిన్యాన్ని ఆయన రేఖామాత్రం కూడా సహించ జాలడు అన్నది బ్రహ్మశ్రీ తెలకపల్లి ధూర్వాస మహాముని గురించి చెప్పినమాట. మాలిన్యమంటని జీవితాన్ని స్వయంగా నిర్వహించినశాస్త్రవిధుడు విశ్వనాథశర్మ.ఆయన సంస్కృతనిధి. సంస్కృత భాషామాధుర్య మహానది. మామూలు అర్థమునకు మల్లినాథుడు తన విశేష అర్థములను విశ్వనాథుడు అనే ఆయన మిత్రులు,శిష్యులు చెప్పుకోవడం దశాబ్దాల సాహితీ వాస్తవం.మహాకవి కాళీదాసు సంస్కృత సాహిత్య కులగురువైన ఆయన వంటి మహాకవి ఇంతవరకు మరొకరు లేరు.విశ్వనాథశర్మ కాళిదాసు కావ్యాలకు వ్యాఖ్యానం చెప్పిన తీరు,వివరిం చిన శైలి అనితర సాధ్యం.మల్లినాథసూరి,కాళీదాస కావ్యాలకు శతాబ్దుల క్రితం వ్యాఖ్యానం వ్రాసారు. కానీ మల్లినాథుడు వదిపెట్టిన విశేషాలను ఈనాటి రసజ్ఞులకు విందుచేయగలిగిన మరో మల్లినాథుడు ఈ విశ్వనాథశర్మ.మహాకవి కాళీదాసు మళ్ళీ విశ్వనాథుని రూపంలో జన్మించాడా?అన్న సందేహాలకు ఆ మహాకవి గురించి ఆయన వివరించిన విషయాలు,సమాధా నాలు "కృతే రివార్పం స్మృతిహి అన్వగచ్ఛత్" వేదమార్గాన్ని స్మృతులు,శాస్త్రాలు అనుసరించాయని రఘువంశం మహాకావ్యంలో కాళీదాసు చెప్పిన మాటలకు ఆధునిక భాష్యం విశ్వనాథశర్మ జీవన ప్రస్థానం. మహాకవి కాళిదాసు జ్యోతిర్ విధాభరణమ్ అన్న జ్యోతిష విజ్ఞాన గ్రంథాన్ని తెలుగులోకి అనువదించిన మరో కాళిదాసు విశ్వనాథశర్మ.కలౌ పారాశరే శృతహ: అన్నది ధర్మశాస్త్ర నిర్దేశం.కృతయుగంలో మను ధర్మశాస్త్ర ప్రమాణం కాగా,కలియుగ పరాశర మహర్షి రచించిన ధర్మశాస్త్ర ప్రమాణం పరాశరుడు కలియుగ ఆరంభంలో రచించిన ఈ స్మృతికి 700ఏళ్ళకు పూర్వం మాధవ విద్యారణ్యుడు భాష్యం వ్రాశాడు. ఈ పరాశరామధీయం సంస్కృత గ్రంథాన్ని ఆంధ్రీకరించి తెలుగువారికి అందించిన అభినవ విద్యారణ్యకు విశ్వనాథుడు కర్నూలు జిల్లాలో గడివేముల పెసరవాయి గ్రామంలో జన్మించిన విశ్వనాథశర్మ, తిరుపతిలో విద్యనభ్యసిం చారు.పాలమూరు జిల్లాలో తమ జీవితంలో అధికభాగం గడిపారు.ఆయన ఆచార్యుడు,కళాశాల అధ్యక్షులు,వేదసంస్కృత పండితుడు,వేల శిష్యులకు మార్గదర్శకుడు. వేంకటనరసమ్మ,వేంకట కృష్ణయ్యగారి తల్లితండ్రులు కల్హాపూర్ సంస్థాన విద్యాంసుడు వనం సీతారామశాస్త్రి తెలకపల్లి వారికి ధార్మిక గురువు క్రీ.శ॥ 1882 ఆయన జన్మించాడుప్రాత:స్మరణీయుడు.స్మృతి రాహిత్యమే మృతి అని విశ్వనాథశర్మపదే పదే చెప్పేవారు. అందువల్ల ధార్మిక స్మృతి కోల్పోరాదని ఆయన వివరించారు.వారి స్మృతులు,వారి సాహితీ సాంస్కృతిక కృతులు మరుపురానివి.అందువల్ల ఆయన స్మృతికి మరణం లేదు.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . . .

***ప్రశ్న: ధనము,నగలు,ఆహార ధాన్యములు వంటివి విసిరివేయకూడదు అంటారు. అలా చేయుట తప్పా?***

**జవాబు:** ధనము,నగలు,ఆహార ధాన్యములు ఇవి అన్నీ ఐశ్వర్యం అని అంటారు. ఐశ్వర్యం అంటే లక్ష్మీప్రదం. భారతీయ సంస్కృతిలో అమ్మవారి అనుగ్రహం వుంటే కానీ ఇటువంటి ఐశ్వర్యాలు లభించవు అని పెద్దల వాదన. లక్ష్మీ అనుగ్రహంతో లభించిన ఈ ఐశ్వర్యాలను విసిరి వేయడం అంటే లక్ష్మీదేవిని వద్దనుకోవడమే. అలా లక్ష్మీదేవి ప్రసాదం వద్దనుకునేవారికి దరిద్రం లభిస్తుంది. సౌభాగ్యం నశిస్తుంది. రామాయణంలో కైకేయి ఒకసారి రాముణ్ణి అరణ్యము నకు పంపుట,భరతుని రాజ్యపట్టాభిషేకం చేయుట,అనే కోరికను కోరుకునే నిమిత్తంగా ఆవిడ తన ఆగ్రహావేశాలతో ఒంటిమీదనున్న నగలు విసిరివేసినట్లుగా రామాయణంలో వున్నది. మరి అమ్మవారికి ఆగ్రహం వచ్చిందేమో? కైకేయి ప్రవర్తన ప్రభావంగా దశరధుని మరణం,తద్వారా కైకేయి సౌభాగ్యలక్ష్మి దూరమైనది. ఇంతేకాదు ఇతర వంటసామాగ్రి,యిలా ఏ వస్తువు యినా అమ్మవారి అనుగ్రహం ఉంటేనే వాటిని వాడుకోగలుగుతాం. అందువలన అనుభవిస్తున్న ప్రతి వస్తువును ఆగ్రహంతో చూడకూడదు. విసురుట, కాళ్ళతో తన్నుట,వంటి ద్వారా వాటిని అనుభవించలేని దరిద్రం మరొకరి రూపంలో ప్రారంభమవుతుంది.

***ప్రశ్న: సర్వేజనాసుఖినోభవన్తు....లోకాసమస్తా స్సుఖినోభవంతు. ..అని ఎందుకు కోరుకోవాలి?***

**జవాబు:** లోకంలో మనం బాగుండాలి,బాగున్నాం, అనుకోంఇ.మన చుట్టూ ఉన్న సంఘం కరువు దరిద్రములతో బాధపడుతున్నారు. అనుకుందాం.వారి దృష్టి ఎలా వుంటుంది. దరిద్రంలో వున్న ప్రజలు వారి కనీసావసరాలు తీర్చుకోవడం కోసం దోపిడీలు,దొంగతనాలకు అలవాటు పడే అవకాశం వున్నది. వారు అలా ప్రవర్తించడం వలన వారు మన బీదకు దోపిడీకి వచ్చే అవకాశం వున్నది. అదే భయంతో మనం జీవించాల్సి వుంటుంది. అందువలన మనం చుట్టూ వున్న సంఘం బాగుంటే మనకు ఎటువంటి ప్రమాదాలు,భయాలు ఉండవు. సత్సంగం **"సంఘున్సత్తు విధీయతాం" సత్సంగత్వే నిస్సంగత్వం"** ఇలా ఎన్నో వాక్యాల గూఢార్థాలు కూడా యిదే. అందు కోసమే **"సర్వేజనా సుఖినోభవంతు"**అని కోరుకోవాలి.

***ప్రశ్న:ఆడవారు అందరూ ధరింపదగిన రత్నాలు ఏవి ఉన్నాయి?***

**జవాబు:** పూర్వం ఆడవారు ముత్యం,నగలు,నల్లపూసలు, రవ్వలు (వజ్రాలు) సౌభాగ్య ప్రదమ అని తప్పనిసరిగా ధరించాలి అని పెద్దలు చెబుతారు. ఉన్నతమైన వస్తుధారణ ప్రభావంగా ఐశ్వర్య ప్రాప్తికలుగుతుంది. వజ్రపు ముక్కుపుడక,వజ్రపు కర్ణాభరణములు అలంకరణ విషయములో ప్రత్యేకతను పొంది వుండేవి. అలాగే పగడాలు,ముత్యాలు,సౌభాగ్య హేతువులు.అందువలన వీటి ధారణ విషయంగా జాతకం చూసేవారు కారు. నేటికీ ప్రాచీన సాంప్రదాయం నడిపే కుటుంబాలలో ఆడవారి మంగళసూత్రాలలో నల్లపూస,పగడం,ముత్యం,వేసి తాడుకట్టుకునే అలవాటు మనం చూడవచ్చు. నేటి సమాజంలో నవరత్నాల పిచ్చి ఎక్కువ అయి సమాజంలో ఆడవారికి పగడం,ముత్యం,వజ్రం,ద్వారా వచ్చే సౌభాగ్యవృద్ధి గూర్చి తెలిపేవారు కరువయ్యారు.

***ప్రశ్న:కార్యసిద్దికోసం ఏ పూజలు చేయాలి?***

**జవాబు:** సర్వదా గణపతి ఆరాధన అన్నిరకములయిన అవాంతరాలకు తొలగించి కార్యసిద్ధి కలుగచేయును. ఎటువంటి కార్యములనైనను సంకల్పం చేసిననాటినుండి కార్యం పూర్తి అయ్యే వరకు రోజూ గరికతో గణపతిని అర్చిస్తే సర్వదా కార్యరూపం చేకూరుతుంది. శతృవులు బాగా అడ్డం వస్తున్నారు అనే సందర్భంలో ఆంజనేయ,చండీ,నృశింహ,దుర్గా ఆరాధనలు చేయవలసి వుంటుంది. శక్తిని మించిన కార్యం తలపెట్టినప్పుడు దుర్గా ఆరాధన చేయడం అత్యావశ్యము.

***ప్రశ్న: లక్షపర్తి వ్రతం నియమాలు ఏమిటి?***

**జవాబు:** **"నారీణాంగోప్య పాపానాం రజస్సంవర్క జానీచ తాసాం ముక్తిప్రదం గుహ్యం వ్రతంబ్రూహి మహామతే"**అని ఋషులు అడిగినప్రశ్నకు సూతమహాముని చెప్పిన వ్రతం ఈ లక్షపర్తి వ్రతం. స్త్రీలకు పరగృహవాహనము,భర్తృతిర స్కారము, భ్రూణ హత్య, గర్భభేధము,పరపురుషులవాంఛ, అసత్యభాషణ, పరవంచన, క్రూరత్వము,లోభితనము మొదలగు దోషములు నశించుటకు ఈ లక్ష పపర్తి వ్రతము ఆచరించాలి. యిది పరమేశ్వరుడు పార్వతికి ఉపదేశించిన వ్రతము.స్కంధ పురాణ ఉమా మహేశ్వర సంవాదము లోనిది. ఈ ఘట్టము అషాఢ శుక్ల ఏకాదశి,కార్తీక శుక్ల ఏకాదశి,వైశాఖ శుక్ల ఏకాదశి,చైత్ర,మాఘ శుద్ధ ఏకాదశులు దీనికి విశేషములు. లక్ష్మీ నారాయణ పూజ,నారాయణాష్టాక్షరీ మంత్ర జప తర్పణలు ఈ వ్రతము నందలి విశేషము. లక్ష వర్తులు ఈ వ్రతము చేయుటకు అవసరము.ఋతుక్రమము అయిపోయిన స్త్రీలు మాత్రమే ఈ వ్రతమును ఆచరించవలెను. కాంస్యపాత్ర,బంగారు కొమ్ములు,వెండి గిట్టలతో కూడిన ఆవు దూడను దానమిచ్చుటే గాక శక్తానుసారం దశ దానములు చేయుట, మంచిది.అంతేకాక ఈ వ్రత ఆచరణ ఒకటే కాకుండా **"లక్షపర్తి వ్రతస్యాస్య నారీవా పురుషోపివా సహాయం యది వాకుర్యాత్స్వర్గం గచ్ఛతి నిశ్చితమ్"** లక్షపర్తి వ్రతం చేసుకునేవారికి సహాయ సహకారము చేసిన వారికి కూడా స్వర్గ ప్రాప్తి,విష్ణులోక సాయుజ్యము కలుగును.

మిగతా వచ్చేసంచికలో . . .

జీవితంలో నీ స్థాయిని నిర్ణయించేది నీ తెలివికాదు.నీ వైఖరే!

# భీష్ముడు చెప్పిన బ్రాహ్మణ మహిమ

భీష్ముడు ఉపదేశించిన విష్ణు సహస్రనామ మహిమ విన్న తర్వాత ధర్మరాజు మహదానందం పొందాడు.అయినా ధర్మరాజుకు సందేహాలు ఇంకా మిగిలి ఉన్నాయి. అందుకే ధర్మరాజు భీష్మునితో **" పితామహా! పూజించడానికి,నమస్కరించడానికి అర్హులు ఎవరు? ఎవరికి ఆనందం కలిగిస్తే మానవులకు శుభములు కలుగుతాయి? ఎవరికి హాని కలిగిస్తే మానవులకు హాని,అశుభములు కలుగుతాయి.?"** అని అడిగాడు. భీష్ముడు**"ధర్మనందనా! ఈ లోకంలో పూజించడానికి అర్హులు బ్రాహ్మణులే! బ్రాహ్మణులకు హాని కలిగించినట్లయితే సాక్షాత్ దేవేంద్రునికి కూడా తిప్పలు తప్పవు. బ్రాహ్మణులు సంతోషించిన సకల శుభములు కలుగుట తథ్యం.బ్రాహ్మణులు ఈ లోకముకు ఆధారము. బ్రాహ్మణులు ధర్మముకు వారధిలాంటివారు. సకల శాస్త్రములు వేదవేదాంగములు ప్రవచించడానికి అర్హులు బ్రాహ్మణులు మాత్రమే. విప్రులకు తపస్సు,సత్యవాక్కు ధనముతో సమానము. బ్రాహ్మణులకు ఒక్కపూట భోజనం పెట్టినా వారి పాపములు పటాపంచలు అవుతాయి.దేవతలకు కూడా దేవతలు బ్రాహ్మణులే.బ్రాహ్మణుడు బాలుడైనా పూజ్యనీయుడే. ఇక వృద్ధబ్రాహ్మణుడి విషయం చెప్పనలవి కాదు.,,"** అని భీష్ముడు చెప్పాడు.

ధర్మరాజు **"పితామహా! బ్రాహ్మణుల గురించి ఇంత గొప్పగా చెప్పావు కదా! బ్రాహ్మణులను పూజించిన కలుగు శుభములు ఏవి? వారిని ఇంతగా పూజించడానికి బ్రాహ్మణులలో వున్న విశిష్ట గుణములు ఏవి?"** అని అడిగాడు.

ధర్మనందనా! నీ సందేహానికి సమాధానంగా పవనార్జున సంవాదం వినిపిస్తాను.కార్తవీర్యార్జునుడు వేయి చేతులు కలిగిన మహా వీరుడు. అతడు తనకు కలిగిన బలగర్వం వలన **" ఈముల్లోకములలో నాకు సాటి బలవంతుడు లేడు"** అని బిగ్గరగా పలికాడు. అదివిన్న ఒక భూతం బదులుగా **"ఓ రాజా! నీవిలా పలుక తగదు. లోకములకన్నా భూసురులైన బ్రాహ్మణులు అధికులని నీకు తెలియదా!"** అని పలికింది. అందుకు కార్తవీర్యార్జునుడు **"బ్రాహ్మణులు రాజులను ఆశ్రయించుకుని జీవిస్తారు కదా! అలాంటి బ్రాహ్మణులు రాజులకంటే అధికులు ఎలా అవుతారు? నాకు అనుగ్రహం వస్తే బ్రాహ్మణులను ఆదరిస్తాను. కోపం వస్తే అందరినీ దండిస్తాను."** అని చెప్పాడు. ఈ మాటలకు ఆభూతం మారు పలుకక వెళ్ళిపోయింది. ఆ సమయంలో వాయు దేవుడు తనను తాను ఎదురుగా వచ్చి **" ఓరాజా! నీవు బ్రాహ్మణులను రక్షిస్తున్నాని అనుకుంటున్నావు. కానీ ఆ బ్రాహ్మణుల రక్షణలోనే నీవు ప్రజలను రక్షిస్తున్నావని తెలుసుకో. ముల్లాకాలలో పూజనీయులు బ్రాహ్మణులే.అహల్యను కోరిన ఇంద్రుడు గౌతముని శాపం పొందలేదా.అగస్త్యుడు సముద్రమును ఔపోసన పట్టలేదా. భృగమహర్షి అగ్నిదేవుడిని శపించలేదా."** ఆ మాటలకు కార్తవీర్యుడు బదులు పలకలేదు.

వాయుదేవుడు తిరిగి కార్తవీర్యార్జునితో **" ఓ మహారాజా! నీకు ఒక కథ చెబుతాను విను. పూర్వం అంగీరస వంశంలో జన్మించిన ఉచద్యుడు చంద్రుడి కుమారైను కోరగా,చంద్రుడు తన కుమారైను ఉచద్యుడికి ఇచ్చి వివాహం చేసాడు.వారిరువురూ ఆనందంగా జీవిస్తున్న తరుణంలో వరుణుడు చంద్రుని కుమారైమీద కోరిక పెంచుకుని ఉచద్యుడు స్నానానికి నదీ తీరానికి వెళ్ళిన తరుణంలో ఉచద్యుని భార్యను అపహరించి తీసుకుని వెళ్ళి తన అంత:పురంలె వుంచాడు.ఈ విషయం నారదునికి తెలిపి,ఉచద్యునికి విషయం తెలిపారు.ఉచద్యుడు" దిక్కులకు అధిపతి అయిన వరుణునికి పరుల భార్యమీద మక్కువ పెంచుకొనుట తగదు.నీవు అతని వద్దకు వెళ్ళి నేను ఇలా చెప్పానని చెప్పు"** అని నారదునితో చెప్పాడు. నారదుడు ఈ విషయం వరుణునికి చెప్పాడు. కానీ కామంతో కళ్ళుమూసుకునిపోయిన వరుణుడు**" నారదా! నీవు చెప్పినా సరే.నేను ఉచద్యుని భార్యను వదలను"** అని చెప్పాడు.నారదుడు ఉచద్యుని వద్దకు వెళ్ళి **"ఉచద్యా వరుణుడు నామాటను కూడా గౌరవించక,నీ భార్యను వదలడానికి నిరాకరించడమే గాక,నన్ను తనవారితో బయటకు గెంటించాడు."** ఆ మాటలు వినిన ***ఉచద్యుడు ఆగ్రహించి సముద్ర జలాలను ఒక్క గుక్కలో పీల్చివేసి లోకాలను గడగడలాడించాడు.వరుణుడు గడద గడలాడుతూ ఉచద్యుని భార్యను తీసు సమర్పించి తనను మన్నించమని వేడుకున్నాడు.*** కనుక ***రాజుల కంటే బ్రాహ్మణులే గొప్పవాడు*** అని వాయుదేవుడు కార్తవీర్యార్జునకు చెప్పాడు.

## దేవతలను రక్షించిన బ్రాహ్మణులు

వాయుదేవుడు తిరిగి **"పూర్వం దేవతలు రాక్షసుల చేతిలో ఓడిపోయి ఇక్కట్లపాలైన తరుణంలో అగస్త్యుడు రాక్షసులను జయించి దేవతలను రక్షించాడు. మరోసారి రాక్షసులు దేవతలను ఓడించి,వారిని హింసలపాలు చేసిన తరుణంలో దేవతలు వశిష్టునికి మొర పెట్టుకున్నారు.వశిష్టుడు ఆగ్రహించి,ఒక హుంకారం చేసి,రాక్షసులను భస్మం చేశాడదు. కనుక దేవతలకంటే కూడా బ్రాహ్మణులు గొప్పవారు"** అని వాయుదేవుడు చెప్పాడు.

మిగతా ప్రక్కపేజీలో . . .

23వ పేజీ తరువాయి. . .

కార్తవీర్యార్జునుడు బదులు పలుకలేదు. వాయుదేవుడు తిరిగి **" ఒకసారి రాక్షసులకు,దేవతలకు జరిగిన యుద్ధంలో రాహువు సూర్యచంద్రులను తన అస్త్ర ప్రయోగంతో మూర్చిల్లచేశాడు. లోకాలన్నీ చీకట్ల లో మునిగిపోయాయి. రాక్షసులు దేవతలను తరిమి కొట్టారు. వారు అత్రి మహాయమునికి మొర పెట్టుకొనగా అత్రిమహాముని తన తపోమహిమతో సూర్యచంద్రుల మూర్చపోగొట్టి లోకాలను కాంతివంతం చేసి,రాక్షసులను నాశనం చేసి,దేవతలను రక్షించాడు.కనుక బ్రాహ్మణులు ముల్లోకాలకు గొప్పవారు."**అని చెప్పారు.

వాయుదేవుడు ఇంకా ఇలా చెప్పాడు **" కార్త వీర్యార్జునా! ఒకసారి ఇంద్రుడు అశ్వనీ దేవతలకు సోమపానంకు అర్హత లేదని శాసించాడు. అపుడు అశ్వనీ దేవతలు చ్యవనుడుని ఆశ్రయించారు. చ్యవనుడు అశ్వినీ దేవతలకు మేలు చేయడము కొరకు ఇంద్రుడు చ్యవనుడి మీదకు ఒక కొండను వజ్రాయుశాన్ని విసిరాడు. చ్యవనుడు వాటిని తిప్పి కొట్టే మదుడు అను రాక్షసుడిని వారి మీదకు పంపాడు.మదుడు దేవతలను దేవేంద్రుడితో సహా మింగి వేశాడు.అప్పుడు వారంతా చ్యవనుడిని ప్రార్థించి తమ స్వస్వరూపాలను తిరిగి పొందారు . ఇంద్రుడు దేవతలతో సహా చ్యవనుడికి ప్రమాణం చేసే తమను మన్నించమని కోరాడు. చ్యవనుడు ఇంద్రుడిని అశ్వీనీదేవతలకు సోమపానార్హత కలిగించమరా కోరాడు. ఇంద్రుడు దేవతలకు సోమపానార్హత కలిగించాడు. చ్యవనుడు బ్రాహ్మణుడైన దేవేంద్రుడి కంటే గొప్పవాడని అనిపించుకున్నాడు కదా!"**అన్నారు.

ఇంతచెప్పినా కార్తవీర్యార్జునుడు అంగీకరించక మౌనం వహించాడు. అనుడు వాయు దేవుడు తిరిగి **"మహారాజా! నీ గురువు బ్రాహ్మణుడైన దత్తాత్రేయుడి మహిమవలెనే కదా నీవింత గొప్పవాడివి అయి ఇంతటి మహాబల పరాక్రమాలు సంపాదించి రాజులలో మాణిక్య ముగా మెలుగు చున్నావు. నీవే కాదు మానవులు, దేవతులు కూడా బ్రాహ్మణుల మహిమవలెనే మనుగడ సాగిస్తున్నారు. కనుక నీవు కూడా బ్రాహ్మణుల మహిమ ను గుర్తించి వారిని పూజించి సౌఖ్యములను పొందు"** అన్నాడు. కార్తవీర్యార్జునుడి గర్వము అంతటితో అణగి పోయి బ్రాహ్మణుల గొప్పతనము అంగీకరించి బ్రాహ్మణులను పూజించి సుఖములను పొందాడు. కనుక **"ధర్మరాజా! నీవు కూడా బ్రాహ్మణులను పూజించి సౌఖ్యములను పొందుము."**అన్నాడు భీష్ముడు.

## బ్రాహ్మణ పూజ

ధర్మరాజు**" పితామహా! ఎంత విన్ననూ నాకు శ్రీకృష్ణ తత్వం వినవలెనని కోరికగా వున్నది. నాకు ఇంకా బ్రాహ్మణ మహిమలు వివరించండి అని అడిగాడు."** ధర్మనందనా! నాకు ఇంద్రియములు, వాక్కు, మనస్సు దుర్భలమయ్యాయి.నేనిక అలసిపో యాను.దక్షిణాయం అయిపోవస్తుంది.ఉత్తరాయణం సమీపిస్తుంది. నేనిక నిష్క్రమించవలసిన కాలం సమీపిస్తుంది. శ్రీకృష్ణునికి బ్రాహ్మణత్వం బాగా తెలుసు. అతడు సర్వజ్ఞుడు. అతడు నీకు బ్రాహ్మణ మహిమలు వివరిస్తాడు.నాకు కృష్ణతత్వం బాగా తెలుసు. అతడు వరాహరూపం యెత్తి భూమిని అవలీలగా తన కోరల మీద ఎత్తాడు. ఈ భూమి మీద జీవజాలం ఆవిర్భావం శ్రీకృష్ణలీల కాక మరేమి?అతడు తన నాభిక మలము నుండి బ్రహ్మను సృష్టించి,ఈ సృష్టికార్యం జరిపించాడు. బ్రహ్మ కారకుడే కానీ మూలం శ్రీకృష్ణుడే.ఎపుడైతే ధను జులు ధర్మమును నశింప చేస్తారో, అపుడు శ్రీకృష్ణుడు అవతరించి ధర్మమును కాపాడి ధర్మాత్ములను రక్షిస్తాడు. దేవతలు,విశ్వపతి,దిక్పాలకులు,పరమేశ్వరుడు అన్నీ శ్రీకృష్ణుడే.కాలము,జగత్,దిక్కులూ అన్నీ తానేయై ఉ న్నాడు. యజ్ఞస్వరూపుడైన శ్రీకృష్ణుని ఋత్విక్కులు వేదమంత్రములతో స్తుతిస్తారు.ఋగ్వేదములో శ్రీకృష్ణ స్తుతి వింతకాదు. యజ్ఞం,ఋత్విక్కులు,యజ్ఞసామాగ్రి, మంత్ర ములు,యజమాని అన్నీ ఆయన స్వరూపమే.సూర్య చంద్రులకు వెలుగు నిచ్చే పరంజ్యోతి స్వరూపుడూ అతడే.అతడే సత్యం.నిత్యం.అజరామరమైన పరమ పదమని భీష్ముడు ధర్మరాజుకు చెప్పాడు.

వార్తలు

## నెల్లూరు ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ ఏ.పి.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ కో ఆర్డినేటర్‌గా నియామకం

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ నెల్లూరుజిల్లా కో. ఆర్డినేటర్ గా నెల్లూరు నగర పాలకసంస్థ కార్పోరేటర్‌గాను, సింహపురి ధార్మిక సంస్థ వ్యవస్థాపకులు ఉచ్చి భువనేశ్వర ప్రసాద్‌ను నియమించారు. ఈసందర్భంగా వీరిని మేనెల 22వతేదీన ఘనంగా సన్మానించారు.బాలాజీనగర్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శనగవరపు సత్యనారాయణ,కార్యదర్శి మామిళ్లపల్లి కాంతారావు, రాష్ట్ర సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు స్వయంపాకుల శ్రీనివాసులు, జిల్లా బ్రాహ్మణసంఘ అధ్యక్ష,కార్యదర్శులు జి.వాసుదేవరావు, ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

## వైభవంగా ఆదిశంకర జయంత్యుత్సవాలు

పినాకినీ విద్యాపీఠం ఆధ్వర్యంలో జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.టి.వి.యస్.కళ్యాణ సదన్‌లో గణపతి పూజతో వేడుకలు ప్రారంభమయ్యాయి. విద్యారణ్యభారతి స్వామివారి అనుగ్రహభాష్యం చేశారు. అనంతరం జరిగిన **వీణాకచేరిలో** శ్రీకంఠంనాగలక్ష్మి, పాలేటినాగలక్ష్మి, కంఠంరాజు పద్మాచక్రవర్తిలు వీణాగానం చేశారు.ఈ కార్యక్రమంలో పీఠం అధ్యక్షులు స్వయంపాకుల శ్రీనివాసులు, మానుగుంట ప్రభాకర్‌రావు,చక్రాల వెంకట లక్ష్మీనరసింహం,డాక్టర్ సర్వేపల్లి అజయ్ కుమార్,కార్పోరేటర్ ఉచ్చిభువనేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిషమార్గదర్శిని నిర్వాహకునికి డాక్టరేట్ ప్రదానం



"యజ్ఞోపవీతం"పత్రికలో **జ్యోతిష మార్గదర్శినిలో** పాఠకులకు అడిగిన ప్రశ్నలకు తగు సమాధానాలు ఇస్తున్న అమరా సురేష్‌కుమార్‌కు మధ్యప్రదేశ్‌లోని జ్యోతిష విశ్వవిద్యాపీఠ్‌వారు జ్యోతిషంలో పి.హెచ్.డి పట్టాను ప్రదానం చేశారు.ఈ విద్యాపీఠంలో 2015 లో పూర్తిచేసిన పి.హెచ్.డిలో అమరా ప్రథముడిగా గోల్డ్ మెడల్‌ను అందుకున్నారు. యజ్ఞోపవీతం ఈ సందర్భంగా సురేష్‌ను అభినందించింది.వీరిని మార్కాపురంకు చెందిన వాసవీక్లబ్,అ.వో.పా సంస్థలు ఘనంగా సత్కరించాయి.

## శ్రీఅన్నమాచార్య 608వ జయంతి ఉత్సవాలు

కడప: పదకవితా పితామహుడు శ్రీతాళ్ళపాక అన్నమాచార్యుల వారి 608వ జయంతి స్థానిక యర్రముక్కపల్లిలో 'దత్తనిలయం' సింహానందు సంగీత సాగర సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గాయని శ్రీమతి వసంతలక్ష్మి, శ్రీమతి ఉమ,శ్రీమతి పి.పూర్ణిమ, వారి బృదంచే అన్నమయ్య కీర్తనలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో సంగీత సాగర సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి సరోజాదేవి,శ్రీమతి విజయలక్ష్మీరావు,శ్రీమతి వై.శివరావు,శ్రీమతి అరుణ,శ్రీమతి ప్రత్యూష,శ్రీమతి వై.శారదరావు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రకాశంజిల్లా అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని మేనెల 8వతేదీన అద్దంకి పట్టణంలోని మారంవారి కళాసదన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. అధ్యక్షునిగా పుట్టంరాజు కన్నయ్య,కార్యదర్శిగా మిన్నేకంటి శ్రీరామమూర్తి, కోశాధికారిగాచిలకపాటి వెంకట సుబ్బారావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు సి.వి.యల్ .సుబ్రహ్మణ్యం,కార్యదర్శి చీమలమర్రి వేంకట సుబ్బారావు, కోశాధికారి భండారం సాయికృష్ణశర్మ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

## 11వటువులకు సామూహిక ఉపనయనాలు

ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శంకరజయంతి పర్వదినమున బ్రాహ్మణ వటువులు 11మందికి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనము నందు సామూహిక ఉపనయనములు వేద పండితులు మఠంపల్లి దక్షిణామూర్తి పర్యవేక్షణలో జరిగాయి. వటువులకు రాగి పంచపాత్రలు,ఉద్ధరిణలు ఆలూరి వేంకట రమణారావు అందజేశారు. సమితి అధ్యక్షులు సి.వి.యల్. సుబ్రహ్మణ్యం,కార్యదర్శి దేనువకొండ వెంకట సుబ్బారావు,కోశాధికారి యం.వి.యస్.శర్మ,కార్యవర్గసభ్యులు మద్దులూరివారి ప్రేమనాథ్, పవని శ్రీనివాసరావు,సముద్రాల భీమశంకరశాస్త్రిలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లాపల్లి వెంకట సుబ్బారావు చీమలమర్రి వెంకట సుబ్బారావులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.

**హోమియోపతి అడ్మిషన్ల కొరకు**
**సంప్రదించండి! (బి.హె.యం.యస్)**
**సెల్: 08197887188./**
**9966250595.**

పెళ్ళికాని వారు చదువుకోవాల్సిన శ్లోకం:-

**కామేశ్వరాయ కామాయ కామపాలాయ కామినే!**
**నమః కామ విహారాయ రామరూప ధరాయ చ!!**

**ఈ శ్లోకాన్ని రోజుకు 28సార్లు,40రోజులు చదవాలి.ఇలా చదివితే వివాహం కాని వారలకు వివాహం కుదురుతుంది.భార్యాభర్తలు అన్యోన్యంగా కలిసి ఉంటారు.**

# టి.వి.యస్ కళ్యాణ సదన్ 140ఏళ్ళ ఉత్సవాలు

1876లో తిప్పరాజు వేంకట సుబ్బయ్య ఈ టి.వి.యస్ భవనం నిర్మించారు. బ్రాహ్మణులకోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఓ బ్రాహ్మణునిగా ఆయన సంకల్పించుకున్నారు. నెల్లూరులో టౌన్‌హాలు,యస్.సి కలెక్టర్ కార్యాలయాల భవనాల కన్నా ముందు ఏర్పడిన భవనం ఇదే కావడం విశేషం. నాటకాలు,సినిమాలు ఇక్కడ ప్రదర్శించేవారు. ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం గోడ పత్రికను నిర్వహించింది ఈ సత్రం గోడకే. రాత్రిళ్ళు స్వాతంత్ర్య సమరయోధుల సమాలోచనలు జరిపింది ఇక్కడే. అందుకే దీని పేరు **లాఠీచౌక్** అని రికార్డులలో నమోదు కాగా,నెల్లూరువాసులు ఆప్యాయంగా "తిప్పరాజు సత్రం"గా పిలుచుకుంటారు.. ఈ నిర్మాణం పూర్తిఅయిన కొద్దికాలానికే వెంకటసుబ్బయ్య కాలధర్మం చెందడంతో కుటుంబీకులు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. వెంకటసుబ్బయ్య చిన్న మనవరాలి భర్త న్యాయవాది అయిన ముంగమూరు వెంకట సుబ్బారావు 1960లో సత్రం కొత్త నిర్మాణ పనులు చేపట్టారు. అలాగే వెంకట సుబ్బయ్య మునిమనుమడు న్యాయవాది సర్వేపల్లి మల్లికార్జునశర్మ సత్రాన్ని ఆధునీకరించి ప్రజలకు మరింత చేరువ చేశారు. ఈసత్రాన్ని నడిపేందుకు రాబడికోసం ముందువైపు దుకాణములు నిర్మించి బాడుగలకు ఇచ్చారు. ఆయనే 1970లో కళ్యాణ సత్రం కూడా కట్టించారు,1999లో మల్లికార్జునశర్మ కన్నుమూయడంతో వారిఇ ధర్మపత్ని రాజరాజేశ్వరి 2003వరకు సత్రం బాధ్యత నిర్వహించారు. ఆ తదనంతరం వారి కుమారుడు ప్రముఖ వైద్యులు సర్వేపల్లి అజేయ్‌కుమార్ బాధ్యతలు చేపట్టి ఆధునిక వసతులతో సత్రాన్ని కళ్యాణ సదన్‌గా తీర్చిదిద్దారు. అంతేగాక బ్రాహ్మణ వృద్ధ దంపతులకు, విద్యార్ధులకు చేయూతనిస్తూ ఎన్నో ప్రజాహిత ఆధ్యాత్మిక కార్యక్రమాల వేదికగా కళ్యాణసదన్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇంతటి విశిష్టత కలిగిన సత్రం మే 15నాటికి 140సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తిప్పరాజు వేంకట సుబ్బయ్యను స్మరించుకోవడం ముదావహం.ప్రత్యేకంగా టౌన్‌హాలులో వేడుకలు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి.

# దానం ఇవ్వదగిన వస్తువులు

**పార్వతీదేవి "నాధా! దానము ఇవ్వదగిన వస్తువుల గురించి తెలపండి"**అని అడిగింది.పరమశివుడు"పార్వతీ అన్నము,నీరు అన్ని జీవులకు ప్రాణాధారము.కనుక **దానము చేయదగిన వస్తువులలో నీరు ముఖ్యమైనది.అతిధులకు అన్నం,నీరు ఇచ్చి తృప్తి పరిస్తే వారికి స్వర్గలోక సుఖములు ప్రాప్తిస్తాయి.బంగారం అగ్నితో సమానం కనుక. బంగారం దానం చేయడం అగ్నిని దానం చేయడంతో సమానం,తర్వాత స్థానం గోదానం చేయడం. గోవును బ్రాహ్మణునకు దానం చేసిన ఆ గోవు శరీరం మీద ఎన్ని రోమములు ఉంటాయో అన్ని సంవత్సరాలు స్వర్గలోక సుఖాలను అనుభవిస్తారు.కపిల గోవు దానము ఇంకా పవిత్రమైనది.కపిల గోవును దానం ఇచ్చిన 21 తరాల పితరులు స్వర్గానికి వెళతారు. తరువాతది భూదానం.భూదానం చేసినవారు ఆభూమి ఉన్నంతకాలం స్వర్గసుఖములు అనుభవిస్తారు. భూమిలో సకల సంపదలు ఉంటాయి.కనుక భూమిని దానం చేసిన సకల సంపదలను దానం చేసినట్లే.తరువాత దానం.కన్యాదానం.**

**కన్యాదానం చేస్తే యమధర్మరాజు ప్రీతిచెందుతాడు.దేవతలు హర్షిస్తారు.కన్యాదానం చేసిన వారికి తేజస్సు,యశస్సు కలుగుతాయి.తర్వాత దానం విద్యాదానం.ఇది అర్హులకు మాత్రమే చేయాలి.అపాత్రదానం చేయరాదు.విద్యాదానం చేసిన వారికి శాశ్వతంగా స్వర్గలోకం ప్రాప్తిస్తుంది.కొంతమందికి విద్యరాదు.అటువంటివారు విద్యాదానం చేయలేరు.అలాంటివారు బాగా వచ్చిన గురువులకు దక్షిణ ఇచ్చి వారిచేత విద్య చెప్పించిన యెడల వారే స్వయముగా విద్య చెప్పించిన ఫలితము కలుగుతుంది.పార్వతీ నువ్వులు దానం చేస్తే అగ్నిష్ఠోమ ఫలము.వస్తువులను దానంగా ఇచ్చిన అన్ని పీడల నుండి విముక్తి. దాసదాసీ జనములను దానంగా ఇస్తే ఆత్మసంతృప్తి,నదులు,జలప్రవాహాలను దాటిస్తే దుఖ:ములన్నీ తొలగిపోతాయి. ప్రయాణము చేయు బాటసారులకు రహదారుల ప్రక్కన సత్రము కట్టి ఆశ్రయం కల్పించిన సకల శుభములు కలుగుతాయి. ఇవి దానముకు కలుగు ఫలములు అని మహేశ్వరుడు చెప్పాడు.**

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా**
**గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని**
**తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**







**చందాదారులకు గమనిక:-**
మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ చందా నెంబరు...మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలుపుతూ మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి 30వతేదీలోగా పత్రిక మరోకాపీ పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. ***పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ పంపండి.*** ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

స్ఫూర్తి

# చదివింది పదోతరగతి - కృషి,పట్టుదలతో నెలకు రూ.2లక్షల సంపాదన!

ఒకొప్పుడు బ్రతకడం కోసం డబ్బు సంపాదించేవారు.కానీ ఇప్పుడు డబ్బు సంపాదించడం కోసమే బ్రతుకుతున్నాం.ఒకమాటలో చెప్పాలంటే డబ్బు లేకపోతే మనిషి లేనట్లు ప్రస్తుత లోకం తయారయ్యింది.డబ్బు లేకపోతే మనం పెంచే కుక్కపిల్లకూడా మన మాట వినదు అనేది ప్రస్తుత సామెత.డబ్బులేకపోతే ఇంట్లో నుండి కాలు బయట పెట్టలేము.అసలు ఏమి చేయాలన్నా డబ్బు కావాలి.అదుంటే కొండమైన కోతినైనా దింపవచ్చు.అయితే 33ఏళ్ళ నందినీని కూడా డబ్బే సమస్య అయ్యింది.



గత ఏడాది వరకు రెండు పూటలా భోజనం దొరికితే చాలనుకుంది. చిన్నప్పుడు పేదరికంలో మ్రగ్గిపోయాంది.డాక్టరు కావవాలని కలలు కనేది.అయితే డబ్బులు లేకపోవడంతో పదో తరగతితోనే చదువును ఆపేయాల్సి వచ్చింది. అలాంటి నందినీ జీవితాన్ని ఊబర్ కంపెనీ మార్చేసింది.

బెంగుళూరు సమీపంలోని ఒక చిన్న గ్రామంలో పెరిగింది నందిని. ఆమె తండ్రి చిన్న ఆలయంలో పూజారీగా పనిచేసేవారు. చాలీ చాలని ఆదాయం.అందుకే పదోతరగతి తరువాత స్కూలు మాన్పించి,పెళ్ళి చేసేశారు. కొన్నాళ్ళు గృహిణిగా ఉండిపోయింది. కానీ నందినీకి సగటు ఇల్లాలుగా మిగిలి పోవడం ఇష్టం లేదు.ఏదో సాధించాలన్న తపన భర్త శ్రీశాంత్ శాస్త్రి కూడా పూజారిగానే పనిచేసేవారు. వచ్చిన ఆదాయం తిండికి మాత్రమే సరిపోయేది. అందుకే చిన్నా చితక పనులు చేసి తన వంతుగా కుటుంబానికి ఎంతో కొంత ఇచ్చేది.

చిన్న చిన్న వ్యాపారాలు చేసి విజయం సాధించింది నందిని.ట్రావెల్ ఏజెన్సీని నడిపింది.పెయింటింగ్,హెూం ఇంటీరియర్ వర్కు చేసింది. అపుడే పాప పుట్టింది.కొన్నాళ్ళకు తండ్రి అకస్మికంగా చనిపోయారు.కష్టాలు ప్రారంభమయ్యాయి. తండ్రి మరణంతో తన చెల్లెలి బాధ్యత తనపైనే పడింది.ఆమె చదువు,పెళ్ళి.. . నందినీ అప్పుల్లోకి దిగబడింది.ఏమిచేయాలో తెలియని పరిస్థితి నెలకొని వుంది.

**ఉబర్‌దోస్త్ : -**

ఉబర్ దోస్త్ గురించి 2015లో నందినీకి తెలిసింది. అందులో చేరి డ్రైవర్లను రెఫర్‌చేస్తే డబ్బులొస్తాయని స్నేహితులు చెప్పారు.ఊబర్ రెఫరల్ ప్రోగ్రాంకు తెలిసిన డ్రైవర్‌ను జస్ట్ రెఫర్ చేస్తే చాలు. అతను ఉబర్ తరుపున కొన్ని ట్రిప్స్ వేస్తే మనకు



రూ.3వేలు వస్తాయి.ఈ స్కీం హైదరాబాద్‌లో కూడా ఉన్నది. స్వంతకారు ఉన్న వారు ఊబర్‌లో పార్ట్‌టైమ్ డ్రైవర్‌గా చేరవచ్చు. ఇదేదో బాగుందని అనిపించింది నందినికి. ఉబర్‌లో చేరాక కాలం కలిసి వచ్చింది.తెలిసిన డ్రైవర్లను ఊబర్‌లో చేర్పింది. డ్రైవర్ జాబ్ కావాలా?అంటూ ... సిటీలో పోస్టర్లు అంటించింది.తర్వాత ఫుల్ టైం డ్రైవర్స్ రెఫర్‌చేసే కార్యక్రమం చేపట్టింది. నందినీ పడ్డ కష్టం ఫలించింది. ఇప్పటివరకు 600మంది డ్రైవర్లను రెఫర్‌చేసింది. బెంగళూరులో ఒక చిన్న ఆఫీసును ఏర్పాటు చేసుకుంది.తనకు సహాయకులుగా నలుగురు ఉద్యోగులను నియమించుకుంది. అడ్మినిస్ట్రేషన్,ఫీల్డ్‌వర్క్‌లో వారు సాయం చేస్తూ వుంటారు.ఇపుడు నెలకు రూ. 2లక్షలు సంపాదిస్తుంది. అప్పులన్నీ తీర్చివేసి,బెంగుళూరులో స్వంతంగా ఇల్లు కట్టుకున్నది. తన కుమారైను ప్రఖ్యాత ఇంటర్నేషనల్ స్కూలులో చదివిస్తుంది.

**ఈమె కృషి,పట్టుదల మనవారికి స్ఫూర్తి కావాలి.**


\- యజ్ఞోపవీతం


## ఇది గమనించండి మహాశయా!

**ఎర్ర గీత వుండే మాత్రలు**
**డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా వాడకూడదు**



# సంధ్యావందనం ఎందుకు చేయాలి?




సంధ్యావందనమనే ఆచారాన్ని ఒక సంప్రదాయంగా,మొక్కుబడిగా చేయడం కంటే దానివల్ల ప్రయోజనం ఏమిటో తెలుసుకోవడం వల్ల మరింత శ్రద్ధా శక్తులతో చేసే అవకాశం వుంది. సూర్యభగవానుడు ఒక్కడే. కానీ ఆయనలో అద్వితీ యమైన మూడు శక్తులు,ఏడు రంగుల కిరణాలు వున్నాయి.

**"ధ్యేయ స్సదా సవిత్రు మండల మధ్యవర్తీ నారాయణః సరసిజాసన సన్నివిష్టః"** అనేది మంత్రమంటే సూర్యుడు స్పష్టంగా కనిపించే ప్రత్యక్ష దైవం అన్నమాట. ఇందుకు వేదాల్లో అనేక ప్రమాణాలు వున్నాయి.

సూర్యునిలో కనిపించే సప్తవర్ణాలే సప్త అశ్వాలు. బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులను వెలిగించే పరబ్రహ్మ తత్వం సూర్యుడు. త్రిమూర్తుల శక్తులను విడి విడిగా చూపించే దివ్య నారాయణమూర్తి సూర్యడు. సూర్యభగవానునిలో సావిత్రి,గాయత్రి,సరస్వతి అనే మహాశక్తులు కేంద్రీకృతమై వుంటాయి. అందుకే సూర్యునికి ఉదయం,మధ్యాహ్నం,సాయంత్రం వేళల్లో మూడుసార్లు సంధ్యావందనం చేయాలి. త్రిసంధ్యల్లో సంధ్యావందనం చేయడం వల్ల సూర్యునిలో దాగివున్న సావిత్రి,గాయత్రి,సరస్వతి శక్తులు మన స్వంతమవుతాయి. ఆయా శక్తులను –

*"గాయత్రీం ఆవాహయామి*
*సావిత్రీం ఆవాహయామి*
*సరస్వతీం ఆవాహయామి"*

అనే మంత్ర సాయంతో ఆకర్షించి గ్రహించే సాధన సంధ్యావందనం. ఈ మంత్రాన్ని మూడుసార్లు భక్తిగా స్మరించి,నమస్కరించుకోవాలి. త్రిసంధ్యల్లోనూ క్రమం తప్పకుండా సంధ్యా వందనం ఆచరించాలి. ఈ మూడు శక్తులు ఘనీభవించిన మూర్తియే గాయత్రి. కనుకనే గాయత్రీని భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు.

సంధ్యావందనంలో ఆచమనం,ప్రాణాయామం,అఘమర్షణం,అర్ఘ్యప్రదానం, గాయత్రీ మంత్ర జపం, ఉపస్థానం అనేవి అంగాలు. మూడు సంధ్యలె ఒకే మాదిరిగా సూర్యతాపము, ప్రభావం వేరు వేరుగా వుంటాయి. ఉదయ సూర్యుడిని బాలార్క అని సాయంత్రం సూర్యుడిని వృద్ధార్క అని అంటారు. ఉదయాన్నే ఏ మంత్ర ప్రభావం చూపదు. సాయంత్ర వేళలో సూర్యుడు గొప్ప ప్రభావాన్ని చూపుతాడు. ఇక మధ్యాహ్న తరుణంలో సూర్యుని వేడిని సహించలేనిదిగా వుంటుంది. అయితే మూడు దశల్లోనూ సూర్యుని కిరణాలను చూడటం చాలా అవసరం. కనుకనే సంధ్యావందనం పేరుతో ఒక ఆచారాన్ని ప్రతిపాదించారు. దాన్ని కొనసాగించడం వల్ల మనసుకు శాంతి అనుభూతమవుతుంది. శరీర ఆరోగ్యం బాగుంటుంది.

## వేద పాఠశాలలో ఉచిత అడ్మిషన్లు!

2013వ సవత్సరంలో శృంగేరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్ధ మహాస్వామివారి అమృతహస్తములతో జయం కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నైయ్ వారి దాతృత్వంతో ప్రారంభింపబడి శృంగేరి శారదాపీఠ ఆధ్వర్యంలో నెల్లూరుకు 10కిలోమీటర్ల దూరమున వెంకటాచలం మండలం ఇసుకపాలెం గ్రామంలో నెలకొల్పబడియున్న వేదసంస్కృత పాఠశాలలో 9సం॥ల కృష్ణయజుర్వేదం అనుభజ్ఞులైన వేద పండితులతో శిక్షణ పొందుటకు బ్రాహ్మణ వటువులకు అవకాశం కలదు. ఉచిత edÜ uÊEq kå¿§Á+ ¿£<Š¸þÍ+r j ã Xæ | Ÿ¡¼ Ÿ¸Šej Òu¸Š ýŠ **జూన్ 15వతేదీలోగా** అడ్మిషన్లు కలవు. వివరాలకు: **దేవరకొండ నాగరాజశర్మ, సెల్: 9908444430 సంప్రదించగలరు.**

# మీరు చదవదగిన పుస్తకాలు!

**శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-**

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా? రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

**సంధ్యోపాసవిధి** రూ. 25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**

డా॥పరకాల రమణారావు రూ.30/

**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

**యజ్ఞోపవీతం**
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966

## విద్యా,ఉద్యోగ సమాచారం

**తెలంగాణాలో...** వచ్చేందుకు అవకాశంగల నోటిఫికేషన్లు:- జే.యల్,డి.యల్,డైట్ లెక్చరర్,టి.యస్.పి.-యస్.పి,గ్రూప్-1,2,4,పంచాయితీ సెక్రటరి,టీచర్ పోస్టులు.రెవిన్యూశాఖలో 1082 పోస్టులు.-73-జూనియర్ అసిస్టెంట్ పోస్టులు,300 సర్వేయర్ పోస్టులు, 450గ్రామ రెవినూ-గ్రామఅధికారి పోస్టులు, అటవీశాఖలో 2007పోస్టులు-ఎఫ్.ఆర్.ఓ-51,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ -198,బీట్ ఆఫీసర్-574,అ.బీట్ ఆఫీసర్-1184.

**ఆంధ్రప్రదేశ్‌లో...** వచ్చేందుకు అవకాశంగల నోటిఫికేషన్లు:- పంచాయితీ సెక్రటరీలు, పోలీస్ కానిస్టేబుల్స్,యస్.ఐ,గ్రూప్స్.20వేల 244పోస్టులకు త్వరలో నోటిఫికేషన్లు రానున్నాయి.దాదాపు 9వేల పోస్టులకుపైగా హోంశాఖకు చెందినవి.గ్రూప్-94, గ్రూప్-2- 1300, గ్రూప్-4-1500 ,లెక్చరర్-550,హాస్టల్ వార్డన్-500,వెటర్నరీ అసిస్టెంట్ సర్జెన్-750,వ్యవసాయ విస్తరణాధికారులు-600, ఏ.యస్.ఓ-200,గిరిజన సంక్షేమశాఖ-మత్స్య,పశుసంవర్ధక తదితర రంగాల్లో-300పోస్టులు

### కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

సి.డబ్ల్యుసి.ఇంజనీర్ పోస్టులు-31
అవుట్ బోర్డ్ ఇంజనీరింగ్ డ్రయివర్,స్కాల్డ్ వర్క్ అసిస్టెంట్ పోస్టు 18-35సం॥ల లోపు,విద్యార్హత: మెట్రిక్యులేషన్,ఐ.టి.ఐ,ఉత్తీర్ణులై వుండాలి.**వివవరాలకు:** డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.
సిడబ్ల్యుసి.యన్ఐసి.ఇన్.
ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్‌లో జే.ఇ.ఐ.,అనలిస్ట్ పోస్టులు-32,జే.ఇ.ఐ-4,దరఖాస్తు చివరి తేది: 20-6-2016,
**వివరాలకు:** డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. ఐఓసియల్.కమ్

### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.
వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-
*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*

### స్మార్త పాఠశాలకు గురువు(అధ్యాపకుడు) కావలెను.



ప్రకాశంజిల్లా త్రిపురాంతక క్షేత్రంలో స్మార్తం బోధించుటకు గురువుగారు కావలెను. వారికి ఉచిత భోజనవసతి కల్పించబడును. ఆకర్షిణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు: 9966250595 ను సంప్రదించవచ్చు.

మహిళా పేజి

# పసుపును ప్రసాదంగా ఇంటికి తీసుకువస్తే ఏమిచేయాలి?

పసుపును సంస్కృతంలో **"హరిద్ర"**అని అంటారు.పసుపును అన్ని శుభకార్యాల్లో ఉపయోగిస్తారు.శాస్త్రాల్లో పేర్కొన్న కొన్ని ముఖ్య వస్తువులు ఎవరి నుంచి అయినా పొందవచ్చు.వాటికి మైల వుండదు. 1.పసుపు,2.కుంకుమ,3.పూలు,4.పళ్ళు,5.తమలపాకు,6.వక్క,7.పాలు,8.పెరుగు,9.నెయ్యి,10.తేనె, 11.కూరగాయలు,12.తులసి,13.గంథం అరగదీసే సానరాయి. 14.గంథం చెక్క.

వీటిలో పసుపుకు మొదటి స్థానం కల్పించబడింది. అలానే సుమంగళులకు తాంబూలం లేదా ఆకు,వక్క ఇచ్చే సమయంలో మొదట పసుపు ఇచ్చి తరువాత కుంకుమ ఇస్తారు. పసుపు సౌభాగ్యానికి చిహ్నం, ఈ కారణం చేతనే సుమంగుళులు తన భర్తకు శుభంకోరుతూ మాంగల్యానికి పసుపును ఉంచి నమస్కరిస్తారు.

దేవీ ఆలయాల్లో,నవరాత్రి పూజా సమయాల్లో దేవికి పసుపుతో చేసే అలంకారాలు ముఖ్యమైనవి. గోదాదేవి లేదా ఆండాళ్ అమ్మవారు దేవాలయాలకి మీరు వెళ్ళినపుడు మీకు పసుపు ప్రసాదంగా అందిస్తే మీరు ఏం చేస్తారు?

పసుపును ఇంటికి తీసుకు వచ్చి వంటల్లో లేదా స్నానం చేసేందుకు ఉపయోగిస్తారు. అయితే ఇక పై అలా చేయవద్దు.

ప్రసాదంగా పసుపును పొంది ఇంటికి తీసుకుని వచ్చినపుడు చేయవలసిన విధాన క్రమం:-

1.దేవుని ప్రసాదమైన పసుపును ప్రతి దినం పూజా స్థానంలో వుంచి పూజిస్తే ఇంటికి,ఇంట్లో ఉన్నవారికి అన్ని విధాలా ధన,కనక,వస్తు వాహనాలు వృద్ధి చెందుతాయి.

2.పసుపును నీటిలో వేసి స్నానం చేస్తే,దేహ కాంతి పెరుగు తుంది.సమస్త చర్మరోగాలు నయమవుతాయి. పసుపును నీటిలో వేసి చేసే స్నానాన్ని మంగళస్నానం అని పిలుస్తారు.

3.పసుపుతో గౌరీ దేవిని చేసి,పూజించడం ద్వారా ఇంట్లో వుండే వధువుకు ఉన్న వివాహ దోషాలు తొలగిపోతాయి.త్వరలో వివాహం నిశ్చయమవుతుంది.

4.దేవికి పసుపు రంగు చీరెను ఇస్తే,ఇంట్లో వుండే దోషం మరియు దైవ దోషాలు తొలగిపోతాయి.

5.దుకాణాల్లో చాలా రోజులుగా అమ్ముడు కాకుండా మిగిలి వుండే వస్తువులపై కొద్దిగా పసుపు పొడి చల్లితే,వెంటనే వ్యాపారమవుతుంది.

6.పసుపు నీటితో ఇంటిని కడిగితే ఆ ఇంటికి,ఆ ఇంటివారికి డబ్బు సమస్య రాదు.అప్పుల బాధ తొలగిపోతుంది.

7.కామెర్ల వున్న వారి ఇంటివారు పసుపును దానంగా ఇస్తే కామర్ల రోగం తొలగిపోతుంది.

8.ప్రతి సంవత్సరం కామర్లు వచ్చేవారు సుమంగళులకు పసుపు రంగు చీరె తాంబూలను దానంగా ఇస్తే కామర్ల సమస్య తలెత్తదు.

9.గృహదేవతను పసుపు నీటితో కడిగితే విగ్రహాలకు దైవ కళ పెరుగుతుంది.

10.వ్యాపారం జరుగని దుకాణాలలో శంఖాన్ని పసుపురంగు కాగితంలో చుట్టి దానిని గళ్ళా పెట్టెలో వుంచితే వ్యాపారం బాగా జరుగుతుంది.



**ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు,పలు ఆధ్యాత్మిక టి.వి.ఛానల్స్‌లో వివిధ కార్యక్రమములు నిర్వహించే బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రిగారు మన "యజ్ఞోపవీతం"లో పాఠకులు అడిగే ధర్మసందేహాలకు సమాధానాలు ఇచ్చేందుకు అంగీకరించారు.కావున పాఠకులు యధావిధిగా తమ ప్రశ్నలు పంపవచ్చు.**

**ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్**

పేరు:..........................................................

ఊరు:..........................................................

మీప్రశ్న:..........................................................

..........................................................

..........................................................

పంపినవారి సంతకము.

# బ్రాహ్మణులకు రూ.65కోట్ల రుణాలు మంజూరు



**బ్రాహ్మణ కార్పోరేషన్ వార్తలు**

విశాఖపట్టణం: బ్రాహ్మణ నిరుపేదలను ఆదుకునేందుకు కొత్తగా 9పథకాలు అమలు చేస్తున్నట్లు బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016-17ఆర్థిక సంవత్సరంలో అర్హులైన బ్రాహ్మణులకు రూ.65కోట్లరూపాయలమేర రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గత ఏడాది రూ.35కోట్లతో 11,000మందికి రుణాలు ఇచ్చామన్నారు. భారతీ పథకం ద్వారా మానసిక వికలాంగులైన 1-5 తరగతుల బ్రాహ్మణ పిల్లలకు రూ.5వేలు,6-10తరగతుల పిల్లలకు రూ.10వేలవరకు స్కాలర్‌షిప్‌లు ఇస్తామన్నారు.ఇంటర్‌పైబడిన విద్యార్థులకు సోలార్ ఎనర్జీ,రిటైల్ మార్కెటింగ్,ఐ.టి. ఇంజనీరింగ్ వాటిలో ద్రోణాచార్య స్కీం ద్వారా శిక్షణ ఇస్తామన్నారు. చాణిక్య స్కీం ద్వారా 50శాతం రాయితీతో రూ.2లక్షల వరకు రుణాలు ఇస్తామని,చిన్న,మధ్యతరహా యూనిట్లు ఏర్పాటుచేసే ఔత్సాహిక బ్రాహ్మణులకు 20శాతం రాయితీతో రూ.10లక్షల వరకు రుణాలు ఇస్తామన్నారు. చరక పథకం ద్వారా హెల్త్ సౌకర్యానికి నోచుకోని పేద బ్రాహ్మణులకు యన్.టి.ఆర్.వైద్యసేవా సౌకర్యం కల్పిస్తామన్నారు.ఏడాదికి రూ.75వేల కంటే తక్కువ ఆదాయం కలిగిన అనాథలకు,వికలాంగ బ్రాహ్మణులకు వెయ్యిరూపాయల చొప్పున,వృద్ధాశ్రమంలో వుండే పేద బ్రాహ్మణులకు నెలకు రూ.3వేల వరకు పించన్లను వారి ఖాతాల్లోనే జమచేయనున్నట్లు కృష్ణారావు వెల్లడించారు

## బీద బ్రాహ్మణ విద్యార్థులకు ఉచిత హాస్టల్ సౌకర్యం

ఒంగోలులోని రాజీవ్‌నగర్‌లోగల బొల్లాపల్లి వెంకట సుబ్బారావు,వరలక్ష్మమ్మ దంపతుల బ్రాహ్మణ వయోవృద్ధుల సేవాశ్రమము మరియు బీద బ్రాహ్మణ విద్యార్థుల వసతి నిలయం నందు ఇంటర్మీడియట్ మరియు పైస్థాయి చదువులు కొనసాగించు బాలురకు ఉచిత భోజన వసతి సౌకర్యం కలిగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గత పరీక్షల్లో వారికి 60శాతం మార్కులు వచ్చినవారే అర్హులని వారు చెప్పారు. **వివరములకు:** 9705456900,9848135643,9490331073.సంప్రదించగలరు.

## చిన్నలిలో ఘనంగా జరిగిన శ్రీ సత్యనారాయణ దేవస్థాన దశమ వార్షికోత్సవం

మదనపల్లె ,బెంగుళూరురోడ్డు,చిప్పిలి,గ్రామం,చిట్టిఅన్నవరంలో వేంచేసిన శ్రీసత్యనారాయణ స్వామివారి దేవస్థానం దశమ కళ్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది.మేనెల 17వ తేదీన ఉదయం నుండి పూజాకార్యక్రమలు జరిగాయి.ఉదయం 11గం॥ల నుండి 12గం॥ల వరకు కళ్యాణోత్సవం జరిగింది.ఈ కార్యక్రమాన్ని కె.అమరనాథ్,ని.రామకృష్ణ,యస్.వి. రమణారావు,జి.కృష్ణమూర్తి,వి.దివాకర్‌లు ఆధ్వర్యం వహించారు.

కాపిటల్ ఎటూ లేదు... పాటైనా పాడు బ్రదర్..
రాజధాని నగరంలో వీధి వీధి బినామీలదే బ్రదరూ..
అయ్యగారి పాలనలో రాజధాని సింగ"పూరే" బ్రదర్..
మన తల్లి తెలుగుతల్లి... మన అన్న రైతన్న..
మన భూమి మనది కాదురా..... తమ్ముడూ..
మన కీర్తి గుండ్రని రింగు రోడ్డురా బ్రదరూ..
పదవులు తెచ్చుకొని.. చిప్ప చేత పుచ్చుకొని..
ఢిల్లీకి చేరినారు.. దేహి దేహి అంటున్నారు..
దేశాన్ని పాలించే భావి ప్రధానంట బ్రదర్..
ఊరికో కాన్వాయంట.. పూటకో ఫ్లైట్ అంట..
ఎలుగెత్తి చాటుదాముర.. ఇంట్లో ఈగల్ని తోలుదాముర
ఈ పుణ్య భూమిలో పుట్టడం మన తప్పా....
మీడియాని నమ్మడం అంతకన్నా పెద్ద తప్పా...
అతిగా ఆశపడిన వోటరు దేవుళ్ళదే తప్పా.....
కృష్ణలో మునకేసి.. పచ్చ లుంగీ కట్టెయ్ బ్రదర్....
కాపిటల్ ఎటూ లేదు... పాటైనా పాడు బ్రదర్....!!

- అరుణ మజ్జి

సోషల్ మీడియాలో పాపులర్ అయిన పాట

### ఈ సమాచారం భద్రపర్చుకోండి!

| | |
|---|---|
| పోలీస్ | :100 |
| రైల్వే | :139 |
| శాంతిభద్రతలు | :1090 |
| ఈవ్ టీజింగ్ | :1091 |
| వేదింపులు(6నుంచి 14సం॥లోపు) | :1098 |
| ఆర్.టి.సి | :18002004599 |
| ఎన్.టి.ఆర్. వైద్య సేవలు | :108 |
| తపాలా భీమా | :18001805332 |
| అగ్నిమాపక సేవలు | :101 |
| చంద్రన్న వైద్యసేవలు | :104 |
| ప్రభుత్వకార్యాలయాల్లో ఇబ్బందులకు | :155361 |
| ఓటు నమోదుకు | :1950 |
| వ్యవసాయ సమాచారం | :18001801551 |
| మీసేవ | :1100 |
| టెలికాం సేవలు | :198 |
| విద్యుత్ సేవలు | :18004250028 |
| ఉపాధిహామీ పథకం | :18002004455. |

రెగ్యులర్

చిన్నారుల పేజి

# శ్రీకృష్ణలీలలు-ప్రలంబాసుర వధ

శ్రీగర్గభాగవతంలోని కథ



యమునా తీరంలో వున్న పొగడచెట్టుమీద కూర్చుని మధుర వేణుగానంతో శ్రీకృష్ణపరమాత్మ సామవేదసారాన్ని బోధించెడివారు. ఎంతో ప్రియముగా లేలేత పసిరకను మేస్తున్న గోమాతను ఆ మాధురవేణురవం వినగానే పసిరకను వదిలి నిశ్చేష్టులై బొమ్మలవలె నందబాలునివైపు చూస్తూ,వేణుగానమును ఆస్వాదించెడివి. హంసలు,బెగ్గురు పక్షులు సమాధినిష్టులవలె వేణుగానమును గ్రోలు చుండెడివి. పరమాత్మ గోపబాలురతో ఆడుచూ, పాడుచూ నృత్యములు చేసెడివారు. వారు గంతులు వేస్తూ పరుగులెడుతూ, పందెములు వేయుచూ క్రీడియ చుండెడి వారు.

ఒకసారివారు రెండు పక్షములుగా బారులు తీరి ఒక పక్షమునకు బలరాముని,రెండవ దానికి శ్రీకృష్ణుని నాయకులుగా ఎంచుకుని ఆడుచుండిరి. గెలిచిన పక్షమువారిని ఓడినవారు భాండీరకమును వటవృక్షము కడకు మోయవలయునని పందెము.ఆటలో శ్రీకృష్ణుని పక్షము ఓడిపోయెను. భక్తుల వద్ద ఓడిపోవుట భగవదుని పరిపాటికదా. పరమాత్మ ప్రియసఖుడైన శ్రీధాముని మోసెను. మారువేషములో వచ్చి శ్రీకృష్ణుని పక్షాన వున్నట్టు నటించి,కంస ప్రేరితుడైన ప్రళంబాసురుడు అవతల పక్షంలో వున్న బలరామ దేవుని మోసెను.

ప్రళంభుని మోసం గ్రహించి,బలరామస్వామి తన బరువు పెంచుకొనెను. మోయలేక దానవుడు నిజరూపము దాల్చెను. ప్రళంబుని బ్రహ్మరథము చిట్లునట్లు ఒక్క ముష్టి ఘాతమిచ్చెను బలరాముడు. తల రెండు ముక్కలై ప్రళంబాసరుడు ప్రాణములు విడచెను. వాని తేజము పరమా త్మునిలో లీనమయ్యెను.

**ప్రళంబాసురుని వృత్తాంతము:–** పరమశివుడు ప్రియసఖుడు దిక్పాలకుడు యక్షేశ్వరుడు త్రిలోక పూజ్యుడు అయిన కుబేరునికి చైత్ర రథము అను ఉద్యానవనము కలదు.పరమశివ భక్తుడైన కుబేరుడు చైత్రరథములోని పుష్పములన్నింటినీ మహాదేవుని పూజకోసమే వినియోగించెడివారు.కానీ కావలివాళ్ళు ఎంతో అప్రమత్తులై వున్నా,ఎవడో ఆ ఉద్యానవనములోని పుష్పములను అపహరించుచుండెడివారు. అది తెలిసి కుబేరుడు పుష్పచౌర్యము చేసెడివాడు రాక్షసుడై జన్మిస్తాడని శపించెను.

ఒకసారి హుహూ అను గంధర్వుని కుమారుడైన విజయుడు ఎన్నో తీర్థయాత్రలు చేసి కుబేరుని ఉద్యానవనమునకు వచ్చెను. కుబేరుని అనుమతి గ్రహింపకనే ఉద్యానవనములోనికి వెళ్ళి కొన్ని పువ్వులను గైకొనెను. యజమాని అనుమతి లేకనే పుష్పములు స్వీకరించిన కారణముగా, విజయునికి పుష్పచౌర్య దోషము వచ్చెను. కుబేరుని శాప ప్రభావముచే ప్రలంబాసురినిగా మారెను.పశ్చాత్తాపముతో కుబేరుని శరుణువేడెగా అభయమిచ్చి కుబేరుడు నాయనా! తెలిసి ముట్టినా, తెలియక ముట్టినా అగ్నిహోత్రం వలన చెయ్యి కాలక మానదుకదా! అట్లే పాపము కూడా,కానీ పరమభక్తుడవయిన నీకు కడకు మేలు జరుగును,పాపఫలితమును అనుభవించిన తరువాత బలరామస్వామిచే సంహరించబడి ముక్తుడవు అవుతావని ఆశీర్వదించెను. (హాహా,హుహూ అను గంధర్వులు శాపగ్రస్తులై గజేంద్ర మకరములుగా జన్మలెత్తి శ్రీహరి కృపచే కైవల్యము చెందినవారు)

***పిల్లలూ కాబట్టి మన మెప్పుడూ ఇతరుల వస్తువులను వారి అనుమతి లేనిదే గైకొనరాదు. అట్లుచేసిన అది చౌర్యమగును.***

# ఆరోగ్య యజ్ఞం



**"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత"** అని శాస్త్రవచనం.వేదాలలో సౌర,అరుణ మంత్రాలు శక్తివంతమైన ప్రభావం కలిగినవి.వాటిలోని భావాలను,శబ్దశక్తులను మిళితం చేసిన దివ్యస్తోత్రం ఇది.

శ్రీకృష్ణుని పుత్రుడైన సాంబుడు ఒకసారి మహావ్యాధిగ్రస్తుడై,కృష్ణోపదేశంలో సూర్యపాసన దీక్షను వహించాడు.సముద్ర తీరంలో దీక్షాబద్ధుడైన సాంబునకు ఆకాశమారంగం నుండి ఒక దివ్యపత్రం ఎగిరివచ్చిచేరింది.ఆ పత్రంలోనివే ఈ శ్లోకాలు.వీటిని నియమంగా రోజూ పారాయణ చేస్తే సంపూర్ణారోగ్యం చేకూరుతుంది.వ్యాధులన్నిటినీ నివారింపచేసే ఈ స్తోత్రంలో వైదికమంత్ర స్ఫురణ నిబద్ధమై ఉంది.సాక్షాత్తు భాస్కర భగవానుడు అనుగ్రహించిన **అక్షరౌషధమిది.**

**1.** ఉద్యన్న ద్య వివస్వా
నారోవాన్నుత్తరాం దివందేవ ।
హృద్రోగం మమ సూర్యో
హరిమాణం చాశు నాశయేదఖిలమ్॥

**2.** నిమషార్ధేనైకేన
ద్వేచ శతే ద్వే సహస్రే ద్వే।
క్రమమాణ యోజనాచాం।
నమోస్తుతే నళిన: ధాయ॥

**3.** కర్మజ్ఞాన ఖదశకం
మనశ్చ జీవ ఇతి విశ్వసర్గాయ।
ద్వాదశధా యో విచరతి
స ద్వాదశమూర్తి రస్తుమోదాయ॥

**4.** త్వం హి యజు ఋక్సామ
త్వమాగమస్త్వం వషట్కాం:।
త్వం విశ్వం త్వం హంస
త్వం భానో! పరమహంసశ్చ॥

**5.** శివరూపాద్ జ్ఞానమహం
త్వత్తో ముక్తిం జనార్ధన కారాత్।
శిఖి రూపా ద్వైశ్వర్యం
త్వత్త స్సంప్రాప్తు మిచ్ఛామి॥

**6.** త్వచి దోషాదృశి దోష
హృది దోష యేఖిలేంద్రియా జదోషా:।
తాన్పూషా హతదోష
కించిద్రోషాగ్ని నా దహత:॥

**7.** ధర్మార్థ కామ మోక్ష
ప్రతిరోధన ఉగ్రతా పవేగకరాన్।
బందీకృతేంద్రి యగణాన్
గదాన్విఖండయతు దండాంశు:॥

**8.** యేన వినేదం తమిరం
జగదేతద్ గ్రసతి చరమ చర మఖిలం।
తం నళినీభర్తారం
హర్తారం చాపదామీడే॥



**9.** యస్యసహస్రాభీశో
రభీ శులేశో హిమాం శుభిరం గత:।
భాసయతి నక్తమ ఖిలం
బేదయతు విపద్గణ మణ:॥

**10.** తిమిర మివ నేత్రతిమిరం
పటల మీవాశేష రోగ పజలం న:।
కాశ నివాది నికాయం
కాలపితా రోగశూన్యతాం కురుతాత్।

**11.** వాతాశ్మరీగదార్శన్
త్వగ్దోషమహోదరప్రమేహాన్
గ్రహణీభగందరాఖ్యా
మహారుజోప్యేష మే హన్తి।

**12.** త్వం మాతా త్వం శరణం
త్వం దాతా త్వం ధనం త్వమాచార్య
త్వం త్రాతా త్వం హర్తా
విపదామర్క ప్రసీద మమ భానో॥

**13.** ఇత్యార్యాద్వాదశికం
సాంబస్య పురో నభస్థలాత్ప తితం।
పఠతాం భాగ్యసమృద్ధి-
**స్సమస్త రోగ ప్రశాంతి శ్చస్యాత్॥**
**ఇతి ద్వాదశార్యా స్తుతి:**



# జూన్ నెల రాశి ఫలాలు

పంచాంగకర్త :
శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

## మేషం :



అన్నివిషయములలోను ఓర్పు అవసరము. స్థిరాస్థి వ్యవహారములలో కుదురుగా వుండండి. 16వతేదీ నుండి కొంత కార్యము సానుకూలమున్ననూ,కొత్త ప్రయోగాలు చేయుటకు అనుకూల మయిన సమయము కాదు. ఆరోగ్య పరిరక్షణమీద ప్రత్యేక దృష్టివుంచవలసిన కాలం. ప్రయాణములు విరమించండి. వృత్తిరీత్యా ఇబ్బం దులు వుంటాయి. వ్యాపారంలో కొత్త పెట్టుబడులకు సరిఅయిన కాలం కాదు.ఆర్థిక విషయాలలో లావాదేవీలు సరిగా సాగవు. ఋణ విషయంలో సమస్యలు తరచుగా రాగలవు. జాగ్రత్త పడండి.విద్యార్థులకు ఈనెల గురు బలం బాగుంది. ఈనెల గ్రహ శాంతికోసం శని,కుజ పూజలు చేయించండి.

## వృషభం:




ప్రతిపనిలోనూ కార్యవిజయం సాధించగలమనే ధీమా పెరుగుతుంది. కొన్ని సందర్భాలలో కార్య వైఫల్యాలు కూడా వుంటాయి. చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసిన కాలమే. అందరితోనూ స్నేహంగా వుండవలసిన కాలమే. నిత్యకృత్యం అకాలంలో పూర్తి అవుతాయి. సందర్భానుసారంగా ప్రవర్తింపలేని స్థితి ఏర్పడుతుంది. బంధువుల రాకపోకలు అధికం. వృత్తిరీత్యా అధికారులనుండి ఒత్తిడి వుంటుంది. 15వతేదీ తరువాత మార్పులకు అవకాశం కుదురుతుంది. వ్యాపారం మందగమనం. ఆర్థిక విషయాలయందు ఆదాయము నకు,ఖర్చుకు పొంతన వుండదు. ఋన విషయాలలో ఆశించిన ఫలితాలు వుండవు. విద్యార్థులకు గురు,బుధ, శుక్ర బలం అనుకూలం. ఈనెల గ్రహశాంతికోసం ప్రదోషకాల శివార్చన మంచిది.

## మిధునం:



కుటుంబ విషయాలలో కలహాలు రాకుండా జాగ్రత్తపడండి. అందరితోనూ సమస్యలు వుండవచ్చును. జాగ్రత్తగా వ్యవహరించవలసిన కాలము. వాహనాలు తరచు ఇబ్బంది సృష్టిస్తాయి. ఈనెల మొండివైఖరి విడనాడితే అంతా మంచిఫలితాలు అందుతాయి. ప్రశాంతత లేకుండా పనులు చేయవలసి వస్తుంటూంది. వస్తు నష్టమునకు అవకాశం వున్నది. వృత్తిరీత్యా స్థానచలన ప్రయత్నాలు,ప్రమోషన్ ప్రయత్నాల వంటివి ఈనెలలో సానుకూలం అవుతాయి. ఆర్థిక విషయాలయందు ఆదాయం మందగోడిగా అందుతుంది.అన్ని ఖర్చులూ పరిధి దాటుతుంటాయి. విద్యార్థులకు విద్యా వ్యాసంగం సరిగా సాగదు.ఈనెల గ్రహశాంతికోసం సుదర్శన కవచం పారాయణ చేయండి.

## కర్కాటకం:



ఉష్ణప్రభావం, అజీర్ణ ప్రభావం వలన వచ్చే ఆరోగ్యసమస్యలు మీయొక్క దైనందిన కార్యక్రమములను పాడు చేస్తాయి. ఆరోగ్యం మీద దృష్టి కేంద్రీకరిస్తే అంతా సానుకూలంగానే అవుతుంది. శుభకార్యాలు ,పుణ్య కార్యాలయందు మీ ప్రయత్నాలు సానుకూలం అవుతాయి. శత్రు భయం అధికమవుతుంది. వృత్తిరీత్యా విశేషమార్పులు, ఫలితాలు వుండవు. స్థానచలన ప్రయత్నాలు సానుకూలమవుతాయి. అధికార వత్తిడి అధిక మవుతుంది. ఆర్థిక విషయాలయందు ఆదాయం, వ్యయము, ఋణములు సానుకూలముగా వుంటాయి. విద్యార్థులకు,షేర్ వ్యాపారులకు కాలం అనుకూలం.ఈనెల గ్రహశాంతి కోసం కనకధారస్తోత్రం పారాయణ చేయండి.

## సింహం :



ప్రయాణాలు అధికంగా చేయవలసివుంది. శుభకార్యాలు అధికము. మంచి ప్రణాళికలు, ఆలోచనలు అధికంగా చేస్తారు. అందరితోనూ కలహం. అన్ని కార్యములు ఆలశ్యం,ధనవ్యయం చూపుతాయి. కుటుంబ సభ్యులు బాగా సహకరిస్తారు.భోజన అసౌకర్యం ఏర్పడుతుంది. తరచు సాంఘీక కార్యక్రమములో పాల్గొం టారు.వృత్తిరీత్యా ఒత్తిడి ఎక్కువగా వున్ననూ నష్టము లేకుండా సాగిపోతుంది. తోటివారు బాగా సహకారం చేస్తారు. ఆర్థిక విషయాలయందు మానసిక చికాకులు తప్పవు. ఋణములు కొత్తవి చేయకుండా వుంటే మంచిది.విద్యార్థులకు కాలము శ్రమయుక్తం.ఈనెల గ్రహశాంతికోసం దుర్గా సప్తశ్లోక పారాయణం చేయండి.

మిగతా ప్రక్క పేజీలో . . .

| | |
|---|---|
| కన్య :  | అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయి. తరచుగా అధైర్యమునకు లోనవుతారు. తెలియక చేసిన పొర పాట్లు మీకు ఇబ్బందులు సృష్టిస్తాయి. కుటుంబ వ్యవహారంలో చాలా చక్కగా సమయానుకూలంగా నడిచి పోతాయి. మంచివార్తలు వింటారు. మీ ప్రణాళికలు విజయవంతం అయ్యే కాలము వచ్చినది. వృత్తిరీత్యా ఏ విధమైన ఇబ్బందులు వుండవు.మీరు చేసే పొరపాట్లకు కూడా అధికారులు సరిచేస్తారు. ఆర్థిక విషయాలలో లావాదేవీలు అనుకూలము. ఋణములు,ఖర్చులు బాగా నియంత్రించగలరు.విద్యార్థులకు స్థిర బుద్ధి కలగదు. చికాకుగా వుంటుంది. ఈనెల గ్రహశాంతి కోసం గోపూజ చేయండి. |
| తుల :  | శారీరక మానసిక విషయాలలో ఒత్తిడి,చికాకులు వుంటాయి. కుటుంబ సభ్యులు బాగా సహకరించడం దైనందిన కార్యములు ఆలశ్యమవడం తరచుగా బంధుమిత్రులు రాకపోకలు, ఇంకా అకాలంలో భోజనం చేయడం వంటి ఫలితాలు వుంటాయి. శ్రమ ఎక్కువ. షేర్ వ్యాపారులు తొందరపాటు తగ్గించాలి. వృత్తిరీత్యా ఉద్యోగ, వ్యాపారం బాగుంటాయి. వ్యాపారస్తులకు మాత్రం టెక్షన్లు తప్పవు. ఆర్థిక విషయాలయందు ధనం రావడం,ఖర్చుఅవ్వడం రెండు అధికస్థాయిలోనే వుంటాయి. ఋణంకు అనుకూలం వున్నది. విద్యార్థులకు గురు బలం అనుకూలం. ఈనెల గ్రహశాంతికోసం నవగ్రహ స్తోత్ర పారాయణం చేయండి. |
| వృశ్చికం:  | రోజువారీ పనులకు అనుకోని అవరోధములు వస్తుంటాయి. ప్రతి పనిలోనూ మానసిక వత్తిడి,కలహం తప్పక వస్తాయి. దూరప్రాంతములు వెళ్ళవలెనడి కోరిక ఎక్కువగా వుంటుంది. బంధువులతో జాగ్రత్త. అనారోగ్యవంతులకు ఇబ్బంది వుంటుంది. పిల్లల అభివృద్ధి వార్తలు ఆనందాన్ని ఇస్తాయి.వృత్తిరీత్యా అధికారులు మిమ్మల్ని ఇబ్బంది పెడతారు. వ్యాపారంలో టార్గెట్లు సాధించలేరు. ఆర్థిక విషయాలయందు ధనవ్యయం నిరోధించడం మీ చేతిలో వుండదు. అనుకోని ఖర్చులు అధికము. విద్యార్థులకు చాలా శ్రమతో మంచి ఫలితాలు వుంటాయి. ఈనెల గ్రహశాంతికోసం విష్ణుపంచర స్తోత్ర పారాయణ చేయండి. |
| ధనుస్సు :  | అనుకోనివి,సంబంధంలేని కలహములు రాగలవు. అభివృద్ధి ఫలితములు చాలా దూరంలో వుంటాయి. అయినా మీరు అందరితోనూ కూడా చాలాఓర్పుగా వ్యవహరించాలి. కుటుంబ విషయములయందు,శుభ కార్య ప్రయత్నాలయందు,స్థిరాస్థి వ్యవహారములలో ఎవరి సహకారం తీసుకోవద్దు. వృత్తిరీత్యా ఉద్యోగ వ్యాపార విషయములయందు అధికారుల ద్వారా వర్కర్ల ద్వారా చికాకులు వుంటాయి. ఆర్థిక విషయాలయందు, ఋణ విషయాలయందు ఒత్తిడి నిస్తాయి.ఆదాయం,ఖర్చు అదుపులోనే వుంటాయి. విద్యార్థులకు షేర్ వ్యాపారులకు కాలం అనుకూలం. ఈనెల గ్రహశాంతి కోసం సంక్షిప్త సుందరకాండ చేయండి. |
| మకరం :  | తోటివారిమీద ఆధారపడి ఏకార్యక్రమము చేపట్టవద్దు. చేయుపనులలో అనుకున్న స్థాయిలో లాభాలు వుండవు ఒక్కోసారి అభివృద్ధికోసం చాలా పనులు చేస్తారు. ఒక్కోసారి భవిష్యత్తుమీద భయం బాగా ఏర్పడుతుంది. మంచి ఫలితాలు చివరి వారంలో వుంటాయి. పుణ్యకార్యశక్తి పెరుగుతుంది. వృత్తిరీత్యా అధికారులతో జాగ్రత్తగా వుండాలి. స్థానం మార్పుతీసుకురావాలి అనే కోరిక బాగా పెరుగుతుంది. ఆర్థిక విషయాలయందు వచ్చే ఆదాయమునకు,వెళ్ళే ఖర్చుకు, చేయు ఋణములకు సానుకూల స్థితి వుంటుంది. విద్యార్థులకు సానుకూల ఫలితాలు చాలా తక్కువ. ఈనెల గ్రహశాంతికోసం చండీకవచం పారాయణ చేయండి. |
| కుంభం :  | కార్యవిజయమే ప్రధానాంశముగా ముందుకు సాగిపోతుంటారు.దైనందిన కార్యములు సరిగా సాగవు. అందువలన ప్రతిచోటా ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తారు. కొన్ని అంశాలలో చాలా ఆనందం పొందుతారు. చాలా బాధ్యతగా వ్యవహరిస్తుంటారు. మతిమరుపు ఎక్కువవుతుంది. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తిరీత్యా నరదృష్టి తగిలి పనులు స్థంభించి పోయాయి అనే భావన ఎక్కువగా మిమ్మల్ని వెంటాడుతుంది.ఆర్థిక విషయాలయందదు ఆదాయం,వ్యయం సమస్థాయిగా వుంటాయి. ఋణ సౌకర్యానుకూలం. విద్యార్థులకు ఒత్తిడితో కూడిన మంచి ఫలితాలు.ఈనెల గ్రహశాంతికోసం ఇంద్రాక్షి స్తోత్రం పఠించండి. |
| మీనం :  | మీకు అభివృద్ధిని ఇచ్చే పనులు మాత్రమే చేయు లక్షణాలు బాగా పెరుగుతాయి. అలాగే చాలా ముఖ్యమైన పనులకు కూడా ఒక్కోసారి చాలా దూరంగా వుంటుంటారు. మీరు అభిమానించే వ్యక్తులు కూడా ఈనెల మీకు సరిగా సహకరించరు. ప్రాకృత ధర్మం నుంచి సంచరిస్తారు. వృత్తిరీత్యా అధికారుల ఆగ్రహావేశాలకు లోనయ్యే అవకాశం ఎక్కువ. కొత్త ప్రయోగాలు వద్దు.ఆర్థిక విషయాలయందు ఆదాయం,ఋణం,వ్యయం పూర్తిగా సానుకూలం కాదు. విద్యార్థులకు శ్రమ ఎక్కువ.ఫలితం తక్కువ. ఈనెల గ్రహశాంతికోసం "శ్రీమాత్రేయనమః"అంటూ జపం చేయండి. |

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :

**1.** నవులూరి శివకుమార్,నియోగులు,శ్రీవత్సస,శతభిషం- 2వ పాదం, యం,కామ్.,బి.ఇ.డి.,(సి.ఏ ఫైనల్),5.7", చామన చాయ, ప్రభుత్వ టీచర్, నెలకు.రూ.45వేలు **కా.వి.** ఎడ్యుకేషన్/ ఉద్యోగం, **కాంటాక్టు:**యన్.వెంకోబ రావు, ఇంనెం. 11-31- 70,యల్.ఐ.సి ఆఫీసు ఎదురుగా, కావలి, నెల్లూరు జిల్లా.సెల్: 9966441442, ఫోన్:08626- 242827.

**2.** యస్.ప్రాణేష్‌రావు,మధ్వ,,శ్రీవత్సస,3-10-1980,సాయంత్రం:6.30,పుష్యమి-4వ పాదం,గూడూరు, యం.ఏ., బి.ఇ.డి., 5.5",గూడూరు మునిసిఫల్ హైస్కూలులో స్కూలు అసిస్టెంట్, నెలకు: రు.42,000, **కా.వి:**డిగ్రి/బి.ఇ.డి, **వివరాలకు:** యస్.శ్రీనివాసులు,రిటైర్డ్ హిందీ పండిట్, ఇం.నెం.1-3-1, బ్రాహ్మణ వీధి,నాయుడుపేట- 524126, నెల్లూరుజిల్లా,సెల్: 99495 27128,9849705443.(3-3)

**3.** ఈవనిసాయిశివరామ్,వైదీకి,వెలనాడు,15-11-1973,గం॥.1.21ఏ.యం.,విజయవాడ,హరితస, పునర్వసు-2వ పాదం,5.7",బి.కామ్.,యం.బి.ఏ.,బ్రాంచిమేనేజరు,యస్.బి.ఐ.క్యాప్ సెక్యూరిటీస్, బెంగళూరు, వార్షికంగా.రూ.6లక్షలు,**కా.వి:**సాంప్రదాయమైన కుటుంబం,వైదీకి,వెలనాడు శాఖ,**వివరాలకు:** ఈ.వెంకటప్పయ్య, ఇం.నెం.16-3-26, కౌతావారి వీధి,పూర్ణానందం పేట, విజయవాడ-520003, సెల్:9393868693, ఫోన్:0866-2573566,(5-2)

---

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుని హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**


**జ్యోతిష పుస్తకములు లభించును !**
విజయవాడలో జ్యోతిష మరియు ఇతర పుస్తకములు సగము ధరకు లభించును.
వివరాలకు:సెల్:**9849994324**,సంప్రదించగలరు.



**కొద్ది కాపీలే ఉన్నాయి!**
**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**
**500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా**
**వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.**
**వివరాలకు:**
**యజ్ఞోపవీతం,శివాలయం వీధి, మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!**




సమాలోచనలో శృంగేరి,ద్వారకాపీఠం పీఠాధిపతులు ఇటీవల ద్వారకలో కలుసుకున్నప్పటి చిత్రం.


చదవండి! సాయిసన్నిధి


**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



శ్రీ.ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.

## వధువులు:

**1.**శ్రీవత్సస**మధ్వ**యు.స్వాతి,7-6-1992,,హైదరాబాద్, రాత్రి.గం॥ 7.40,పుబ్బా,5.11",బి.టెక్(ఐ.టి), సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు,వార్షికంగా రూ.6.30లక్షలు, **కా.వి:** శాఖాభేదం లేదు,25 నుండి 28సం॥ల లోపుగా, వార్షిక రూ.10లక్షలు,5.9",పైన,**కాంటాక్టు:** వి.వి. కృష్ణ,హైదరాబాద్,సెల్:800870033, 90141 200091.

**2.**జమదగ్ని, **మధ్వ,** ప్రతినిధిఅనూష, 19-2-1986, మృగశిర-3,ఉదయం,గం॥ 6.37,హైదరాబాద్, 5.4",బి.టెక్., యం.బి.ఏ., హెచ్.ఆర్.డిపార్టుమెంటు, హైదరాబాద్, **కా.వి:**శాఖాభేదం లేదు,5.6" పైన, వారిషకంగా రూ.10లక్షల ఆదామం,**కాంటాక్టు:** జి. యస్.ప్రతినిధి, సెల్:9985190286, 040-27731679.

**3.**శ్రీవత్సస,**ఆరువేల నియోగి,**మల్లాప్రగడ దీపిక, 6-1-1991,రాత్రి.గం॥ 11.45,ఉత్తర-4, 5.4", తెలుపు,యం.టెక్.,యం.బి.ఏ., హైదరాబాద్, సాఫ్ట్ వేర్, **కావి:** గవర్నమెంటు మంచి ఉద్యోగి,పి.జి.,ఇదే శాఖ,, **కాంటాక్టు:** యశోభ,ఉయ్యూరు,సెల్: 897623 5017, 9703946 662,9502889221.

**4.**గౌతమస,**ములకనాడు,**భైరావఝ్జుల కౌముది, యమ్.డి,**డాక్టరు,** 5.3", **కా.వి:** శాఖ,ఉపశాఖలు, ప్రేవేట్ ప్రాక్టీసు డాక్టరు,పి.జి**కాంటాక్టు:** తండ్రి రాఘవ శర్మ,కర్నూలు,సెల్:9490552488,8008959269.

**5**.కాశ్యపస,**నందవైదికి,** సుంకుకేసుల అనూష, 30-10-1989, యం. టెక్,5.0",స్వాతి-4, సాఫ్ట్‌వేర్, హైదరాబాద్,కా.వి: శాఖ,ఉపశాఖలు,మంచి ఉద్యోగం, పి.జి,**కాంటాక్టు:** తండ్రి-రాము,మహబూబ్ నగర్, ఫోన్:08542-47577, 9491307175, 944063 6965.

## వరులు:

**1.**శ్రీవత్స,**ఆరువేల నియోగి,**మారెళ్ళ ఫణికుమార్, 1-5-1975, పూర్వాషాడ-4,ఉద॥ 10గం॥,కాకినాడ, యమర్జన్సీ మెడిసన్(చే.కె), తల్లితండ్రులు వెస్టెండీస్‌లో నివాసం ఉంటున్నారు,**కా.వి:**శాఖాభేదం లేని, పి.జి చేసినవారు,**కాంటాక్టు:** జొన్నలగడ్డ భారతి, హైదరాబాద్,సెల్: 94411031725.

**2.**కాశ్యపస,**ఆరువేల నియోగి,**అటాంటరి అశివన్,3-5-1981, అందం, యం.యస్.,ఎలక్ట్రానిక్స్,సొంతవ్యాపారం,నెలకు రూ.25 వేలు, సొంతిల్లు, **కా.వి:** డిగ్రి,గృహిణి,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:** తండ్రి-ఏ.వి.యస్. రావు,హైదరాబాద్,సెల్: 8184874568.

**3.**కాశ్యపస,**వైదికి,వెలనాడు**,కోటిపల్లి ప్రదీప్‌కుమార్,6-12-1983, రాత్రి.9.15,మిర్యాలగూడ,5.3",యం.యస్సీ,హౌసింగ్ కార్పోరేషన్‌లో టెక్నికల్ అసిస్టెంట్,**కాంటాక్టు:** తండ్రి అనంతరామశాస్త్రి,సెల్: 879007 2481.

**4.**కాశ్యపస,బ్రాహ్మణ మిరిదొడ్డి సీతారావు,5.1", 27- 2-1992,మధ్యాహ్నం: 02.02లకు,సిరిపురం,కాగజ్‌నగర్, బి.టెక్., యం.టెక్., అసిస్టెంట్ ప్రొఫెసర్,నెలకు. రూ.40 వేలు,హైదరాబాద్**కాంటాక్టు:** తండ్రి.శ్రీనివాసరావు, సిరిపురం కాగజ్‌నగర్,సెల్: 7904165001, 9440263381.

**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,**3**నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,**3**నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం ***రూ.1050/-*** మాత్రమే.


***వివరాలకు:*** సెల్:9966250595



**విఘ్నేశ్వర పూజా స్టోర్స్,**

**అన్నిరకాల పూజా సామాగ్రి హోల్‌సేల్ గాను మరియు రిటైల్‌గాను లభించును.**

**చిరునామా:** 7-1-379/3 మారుతి వీధి,మొండ మార్కెట్,
**సికింద్రాబాద్-3**.సెల్:9949504133,
ఫోన్:040-66104133.



శ్రమకంటే ముందే విజయం వచ్చేది ఒక డిక్షనరీలో మాత్రమే,శ్రమ చేయనిదే విజయం రాదు.

# బ్రాహ్మణ వివాహ పరిచయవేదికలు

**1.జూన్ 12**వతేదీన ఆదివారం హైదరాబాద్‌లోని రామచంద్రాపురం బి.హెచ్.ఇ.యల్ టౌన్‌షిప్ లోని అఖిలబ్రాహ్మణ సమాజాభివృద్ధివారు వధూవరుల పరిచయవేదికను నిర్వహిస్తున్నారు. **వేదిక:** శ్రీవేంకటేశ్వర కళ్యాణమండపం,**వివరాలకు:** ఎం.వి.శాస్త్రి-9490167878, జి.పి.యస్. మూర్తి- 9440360089, డి.పార్ధసారధి-9490674859 లను సంప్రదించవచ్చు.

**2.హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్యవారు** 19-6-2016,ఆదివారం బ్రాహ్మణ వివాహ పరిచయవేదికను నిర్వహిస్తున్నారు.ప్రత్యేకంగా: 20వేల ఆదాయం కంటే తక్కువ కల అన్ని వయసులవారికి(1977కు ముందు పుట్టిన వరులు),1980కు ముందు పుట్టిన వధువులు మరియు వికలాంగులు,అన్ని వయసుల వారి ద్వితీయ వివాహము వారు ఈ పరిచయవేదికలో పాల్గొన వచ్చును.**వివరాలకు:**040-23151277,9866552247,9989229271, 916070 1266, 9704090108, 9948687 281లను సంప్రదించవచ్చు.

**3.**3-7-2016 ఆదివారం **కడపలోని శాస్త్రిమ్యాట్రిమోనియల్‌వారు** దేవుని గడపకు వెళ్ళే దారిలోగల ఉట్టి కళ్యాణమండపంలో జరుగును. **వివరాలకు:**7396743074,9247156847, 73960 31113.

**4.విశాఖపట్నంలోని** భద్రం సామాజిక భవనం,యం.వి.పి.కాలనీలో,(సెక్టార్-6)లో3-7-2016వతేదీన "కళ్యాణగాయత్రి"పేరుతో రాష్ట్రస్థాయి వివాహపరిచయవేదికను నిర్వహిస్తున్నారు. వివరాలకు: కే.వి.బి.యస్.శాస్త్రి.9397921012, యం.ఆర్. యల్. రావు,సెల్:9440431302,శ్రీజయంతి ప్రకాష్‌రావు,సెల్: 8500669868.

**5.హైదరాబాద్‌లోని వనస్థలిపురం,సచివాలయనగర్, గాయత్రిభవన్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ అసోసియేషన్** ఆధ్వర్యంలో 16-10-2016వతేదీన శ్రీపద్మావతీసమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి కళ్యాణమండపంలో బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక జరుగును.**వివరాలకు** : 040-24125860,సెల్: 9491217619లను సంప్రదించవచ్చు.

**గమనిక: వివాహ పరిచయవేదికలు నిర్వహించే నిర్వాహకులు మాకార్యలయానికి ముందుగా ప్రెస్‌నోట్ లేదా కరపత్రం(పాంప్లెట్) పంపితే ఉచితంగానే ప్రచురిస్తాము.**

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తిపేరు:.......................................................................................

పుట్టిన తేది:.......................... నెల:.............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:..............................నక్షత్రం:..................................

చదువు:........................................

ఎత్తు:...................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.......................................................................

..........................................................................................................................................

పూర్తి చిరునామా::-.........................................................................................................

..........................................................................................................................................

ఫోన్:.............................సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేది:..................

**<u>గమనిక:1.</u> ఈ కూపన్ కట్‌చేసి, <u>ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-</u>**

**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**

**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

## యజ్ఞోపవీతం వారి నెట్ సైట్‌లో, యజ్ఞోపవీతం వివాహ బంధంలో మీ అబ్బాయి / మీ అమ్మాయి వివరములు రిజిస్టర్ చేయించుకోండి.

### యజ్ఞోపవీతం వివాహ బంధంతో మాకు వివాహమైంది.



నా పేరు శ్వేత రఘురామన్. నేను యజ్ఞోపవీతం వివాహబంధం వారికి ధన్యవాదములు చెప్పుకుంటాను. నాకు నా జీవితభాగస్వామి ఎంపిక యజ్ఞోపవీతం ద్వారానే లభించింది. మంచి కుటుంబం మంచి సాంప్రదాయం కలిగిన కుటుంబం. నేను చాలా సంతోషంగా ఉన్నాను. యజ్ఞోపవీతం వారికి ఎంతో కృతజ్ఞురాలిని. మీరు బ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా యజ్ఞోపవీతం వివాహబంధం సైట్‌ను ఏర్పాటు చేయడం వల్ల దూర ప్రాంతాలలో ఉన్న వారికి ఈ సైట్ ద్వారా సులువుగా సంబంధం తెలుసుకోవడం బ్రాహ్మణులందరికీ ఉపయోగకరం అయినది. ఇది ఎంతో ఆనందదాయకమైన విషయంగా భావిస్తున్నాను. మీకు ధన్యవాదములు! - శ్వేత రఘురామన్.

వెను వెంటనే వివాహం జరుపుకోండి. యజ్ఞోపవీతం వివాహబంధంలో రిజిస్ట్రేషన్ వివరములు బయోడేటా + మంచి ఫోటో + మీకు కావలసిన అబ్బాయి/అమ్మాయికి వుండవలసిన లక్షణాలు తెలుపుతూ కేటగిరి-

1) క్లాసిక్-90 రోజులు రు.1050/- చెల్లించిన నెట్‌లో మీ వివరములు ఫోటో పెడుతు+ఉచితంగా 3 నెలలు యజ్ఞోపవీతం మాసపత్రికలో మీ అబ్బాయి/అమ్మాయి వివరములతో ఫోటోతో ప్రచురించబడును. మరియు 3 నెలలు పత్రిక ఉచితముగా పంపబడును.

2) క్లాసిక్ ప్లస్-120 రోజులు రు. 1550/- చెల్లించి మీ అబ్బాయి / అమ్మాయి వివరాలు ఫోటోతో నెట్‌లో పెడుతు+ఉచితంగా 4 నెలలపాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఉచితంగా ప్రచురించబడును. 4 నెలలపాటు పత్రిక ఉచితంగా పంపబడును.

3) క్లాసిక్ సూపర్ - 180 రోజులు రు. 2850/- లు చెల్లించిన మీ అబ్బాయి/అమ్మాయి వివరములతో ఫోటో నెట్‌లో పెడుతు + ఉచితంగా 6 నెలల పాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఫోటోతో ప్రచురించబడును. +6 నెలలు యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును.

ఈ పైకం SBI అకౌంట్ నెం. **30186257961** సిండికేట్ బ్యాంక్ అకౌంట్ నెం. **36673070001720** కు జమచేసి yagnopaveetham@gmail.com కు ఫోటో + వివరములు పంపగలరు. వివరాలు + ఫోటో కొరియర్ / పోస్ట్ పంపదలచిన వారు పైకం యజ్ఞోపవీతం పేరుతో డిడి ని **యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523316,** ప్రకాశంజిల్లా చిరునామాకు పంపవచ్చును.

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com

Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

శాశ్వత అన్నదానము ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.

## :: దాతలకు అద్భుత అవకాశం ::

మన సత్రములో ప్రస్తుతం 14 రూములు కలవు. మరో 4 రూముల నిర్మాణం చేపడుతున్నాము. రూ. 2 లక్షల రూపాయలు చెల్లించిన దాత పేరుతో శిలాఫలకము వేసి, వారిని శాశ్వత రూము నిర్మాణ దాతగా పరిగణించబడుదురు. వారికి ప్రతి సంవత్సరం 20 రోజులు ఉచితంగా రూమును వినియోగించుకొనే అవకాశం కలదు. దాతలు సెల్ : 9966250595 కి ఫోన్ చేసి నిర్ధారణ చేసుకోవలసిందిగా కోరుచున్నాము. ఇట్లు : మేనేజ్‌మెంట్



మన సత్రంలో గోశాల ఉన్నది. గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు.
గో పూజకు : రూ. 216/- లు. చెల్లించవలయును.

SBI Markapur Online SB A/c. No. 32192389779

SBI Online Tripuranthakam Current A/c. No. 34625605882, IFSC Code SBIN0003728

IFS Code SBI 0012918 Branch Code 12918

abnas.tripuranthakam@gmail.com కు email

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c. కలదు.

PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316, ప్రకాశం జిల్లా,
సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.


Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt.